అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 25-4-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 115 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

ఈసీని నియంత్రించలేం

వీవీప్యాట్లపై తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : వీవీప్యాట్ల వెరిఫికేషన్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం తన తీర్పును రిజర్వ్ చేసింది. మరో రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ పరిధిలోకి వచ్చే ఎన్నికల నిర్వహణలో తాను జోక్యం చేసుకోలేనని స్పష్టం చేసింది. ఈవీఎంలలో నమోదయ్యే ఓట్లను పూర్తి స్థాయిలో వీవీప్యాట్లతో సరిపోల్చాలంటూ ...3లో



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఆస్తుల్ని పిల్లలకు దక్కనివ్వరు

- పిట్రోడా 'వారసత్వ పన్ను' వ్యాఖ్యలపై మోడీ విమర్శలు



అంబికాపూర్ (ఛత్తీస్‌గఢ్) : కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ పిట్రోడా 'వారసత్వ పన్ను' వ్యాఖ్యల నేపథ్యంలో ఆ పార్టీపై ప్రధానమంత్రి మోడీ ...6లో



మాట్లాడుతున్న మాజీ సీఎం కేసీఆర్

రాజీనామా జేబులో పెట్టుకో..



హరీశ్ సవాల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం

కేసీఆర్ మాదిరి మాట తప్పొద్దని సూచన

- ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం..
- మతం పేరిట రెచ్చగొట్టేటోళ్లకు గుణపాఠం చెప్పాలి
- 'కడియం' నిజాయితీని చూసి పార్టీలో చేర్చుకున్నం.. : సికింద్రాబాద్‌లో దానం నామినేషన్, హన్మకొండ కాంగ్రెస్ జనజాతర సభల్లో సీఎం

కాళేశ్వరం అద్భుతమైతే చర్చకు రా.. కేసీఆర్‌కు రేవంత్ సవాల్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/ సిటీబ్యూరో/బేగంపేట్

"మామ, అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగిరిపడుతున్నారు.. రామప్పలోని శివుడి సాక్షిగా, వరంగల్ వేయిస్తంభాల గుడి సాక్షిగా, మేడారం సమ్మక్క సారలమ్మ సాక్షిగా పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం.. రాజీనామా చేయడానికి పత్రాన్ని జేబులో పెట్టుకోవాలి.. కేసీఆర్ మాదిరిగా మాట తప్పొద్దు.." అని మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆనాడు పెట్రోల్ పోసుకున్న తనకు అగ్గిపెట్టె దొరకలేదని చెప్పినట్టు కాదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అద్భుతమైతే చర్చకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. బీజేపీ నేతలకు మతపిచ్చి పట్టిందన్నారు. దేవుడు గుడిలో వుండాలె, భక్తి గుండెల్లో వుండాలె.. మతం పేరిట రెచ్చగొట్టేటోళ్లకు గుణపాఠం చెప్పాలన్నారు. బుధవారం సికింద్రాబాద్, హన్మకొండ జిల్లాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్,జనజాతర సభల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోడీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలిస్తానన్నారు.. నేను ...6లో

మా మ్యానిఫెస్టో చూస్తేనే మోడీకి దడ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ 'విప్లవాత్మక' మ్యానిఫెస్టో చూసి మోడీ భయపడుతున్నారని ఆ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సామాజిక న్యాయ సదస్సులో గాంధీ మాట్లాడారు. 'కాంగ్రెస్ మ్యానిఫెస్టో మీకు నచ్చిందా? ప్రధాని మోడీ భయాందోళనకు గురికావడం మీరు చూస్తున్నారు. ఇది ఒక విప్లవాత్మక మ్యానిఫెస్టో' అని రాహుల్ అన్నారు. ఎన్నికల సభల్లో అబద్ధాలు చెప్పడం ద్వారా ...6లో

కేసీఆర్ జైళ్లకు భయపడడు..

తెలంగాణ బతుకే నీళ్ల పోరాటం

- రెండు లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలి
- హామీలు అమలు చేయని కాంగ్రెస్ ఓట్లు ఎలా అడుగుతది..?
- బీఆర్ఎస్ 14 సీట్లు గెలిస్తేనే రాష్ట్ర ప్రజలకు న్యాయం
- జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులూ దద్దమ్మలు..
- చక్కగా ఉన్న రాష్ట్రంలో ఉడుముల్లా వచ్చి అవస్థలు : మిర్యాలగూడ బస్సు యాత్రలో మాజీ సీఎం కేసీఆర్
- దారి పొడవునా రైతులతో ముఖాముఖి



నవతెలంగాణ-మిర్యాలగూడ

జైళ్లకు, తాటిమట్టలకు కేసీఆర్ భయపడడని, అలా భయపడితే ఈనాడు తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన బస్సు యాత్ర (పోరుబాట) బుధవారం సాయంత్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ప్రారంభమైంది. పట్టణంలోని వై జంక్షన్ వద్ద కేసీఆర్ బస్సు యాత్రకు గులాబీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. రాజీవ్ చౌక్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. 15 ఏండ్లపాటు పోరాడి తెలంగాణ తెచ్చుకున్నామని, నీళ్లు.. నిధులు.. నియామకాలపైనే ప్రధానంగా పోరాటం చేశామని అన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు నీళ్ల కోసమే పోరాటం చేస్తున్నామని చెప్పారు. 1956 నుంచి ఇప్పటి వరకు తెలంగాణకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీనే అని విమర్శించారు. 58 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఏపీలో కలిపి గోస పెట్టిందన్నారు. దారి పొడవునా అక్కడక్కడా రైతులతో ముచ్చటించారు. రైతుల సమస్యలను ...6లో

సీపీఐ(ఎం) వెంటే మేమంతా..

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థికి ప్రజల ఘనస్వాగతం

- జనగామ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) శ్రేణుల విస్తృత ప్రచారం
- ప్రజల సాధకబాధకాలు విన్న జహంగీర్
- అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్

నవతెలంగాణ-జనగామ/బచ్చన్నపేట

దేశంలో మతోన్మాద బీజేపీకి బుద్ధి చెప్పాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం జనగామ నియోజకవర్గ పరిధిలో బచ్చన్నపేట మండలం పోచన్నపేట, బచ్చన్నపేట మండల కేంద్రం, గోపాల్ నగర్, కొడ్వటూర్, కేశిరెడ్డిపల్లి, నర్మేట్ట మండల కేంద్రం, జనగామ మండలంలోని ఎర్రగుల్లపాడు, మరిగడి, గానుగు పహాడ్ వడ్లకొండ తదితర గ్రామాల్లో ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పోచన్నపేటలో ...5లో



మాట్లాడుతున్న ఎండి. జహంగీర్

అమ్మాయిలదే హవా

ఇంటర్ ఫలితాల్లో వారిదే పైచేయి

- ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత
- మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ
- 2 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం
- నేటినుంచి రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తుల స్వీకరణ : విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

ప్రథమ సంవత్సరంలో రంగారెడ్డి, ద్వితీయ సంవత్సరంలో ములుగు అగ్రస్థానం



ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తున్న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక ఫలితాలను బుధవారం హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డులో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలే హవా కొనసాగించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోనూ వారే పైచేయి సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4,78,723 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 2,87,261 (60.01 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 2,41,682 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 1,65,190 (68.35 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 2,37,041 మంది అబ్బాయిలు పరీక్షలు రాస్తే, 1,22,071 (51.50 శాతం) మంది పాసయ్యారు. అంటే అబ్బాయిల కంటే అమ్మాయిలు 16.85 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 4,30,413 మంది పరీక్షలు రాస్తే, 2,62,829 (61.06 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 2,17,716 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 1,49,331 (68.59 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 2,12,697 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 1,13,498 (53.36 శాతం) మంది ...13లో

ప్రమాణం చేద్దాం రా..

- ఆగస్టు 15లోపు ఆరు హామీలు అమలైతే ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తా..
- హామీలు అమలు చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలి
- ఎల్లుండి అసెంబ్లీ వద్ద అమరుల స్థూపం వద్దకొస్తా
- సీఎం రేవంత్‌రెడ్డి కూడా వచ్చి ప్రమాణం చేయాలి
- ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు గడువు
- రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన మాజీ మంత్రి హరీశ్‌రావు

వివరాలు 6లో



కేంద్రం తీరుపై తమిళ రైతుల ఆగ్రహం

పంట ధరలపై ఢిల్లీలో ధర్నా

- చనిపోయిన అన్నదాతల పుర్రెలు, ఎముకలతో నిరసన
- డిమాండ్లు నెరవేర్చకపోతే వారణాసిలో మోడీపై పోటీ చేస్తామని హెచ్చరిక



న్యూఢిల్లీ : పంటల ధరలు, నదుల అనుసంధానంపై కేంద్రంలోని మోడీ సర్కారుకు వ్యతిరేకంగా తమిళనాడుకు రైతులు దేశరాజధాని న్యూఢిల్లీలో ఆందోళనకు ...6లో

కవిత బెయిల్‌పై తీర్పు రిజర్వ్

మే 7కు విచారణ వాయిదా

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం ప్రణాళికాబద్ధంగా జరిగిందని ఈడీ ఆరోపించింది. కవితకు వ్యతిరేకంగా బలమైన ఆధారాలు ఉన్నాయని, ఆ ఆధారాలను కోర్టుకు సమర్పించినట్టు తెలిపింది. ఈ కేసుకు సంబంధించి ఆమె ఆధారాలను ధ్వంసం చేయడమే కాకుండా, అప్రూవర్లను బెదిరించారని పేర్కొంది. అందువల్ల ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని రౌస్ అవెన్యూ కోర్టును కోరింది. ఈడీ కేసులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మూడో రోజు బుధవారం ఈడీ తరుపున జోహెబ్ హుస్సేన్ దాదాపు గంటన్నర పాటు సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో క్విడ్ ప్రోకో జరిగిందని ఈడీ ...5లో



ఎట్టకేలకు అభ్యర్థుల ఖరారు

ఖమ్మంకు రఘురామ్‌రెడ్డి, కరీంనగర్‌కు వెలిచాల రాజేందర్‌రావు, హైదరాబాద్‌కు వలీఉల్లా సమీర్

ప్రచారంలో వెనుకపట్టు.. కాంగ్రెస్‌కు నష్టమంటున్న విశ్లేషకులు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల వేడిరాజుకుని వారాలు గడిచిన తర్వాత...కాంగ్రెస్ తమ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించింది. కరీంనగర్ లోక్‌సభ స్థానానికి వెలిచాల రాజేందర్‌రావు, ఖమ్మానికి రామసాయం రాఘురామ్‌రెడ్డి, హైదరాబాద్‌కు మహమ్మద్ వలిఉల్లా సమీర్ అభ్యర్థిత్వాలను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ప్రకటించారు. వీటితోపాటు వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్స్ నియోజవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పేరును అధిష్టానం ఖరారు చేసింది. త్వరలో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగనుంది.



హస్తం పార్టీ ఆ మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించినా ఎందుకు ఆలస్యం జరిగిందనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతున్నది. దీంతో ఎన్నికల ప్రచారం చేయడంలోనూ వెనుకపట్టు పట్టామనే ఆందోళన నేతల్లో వ్యక్తమవుతున్నది. అభ్యర్థులను ప్రకటించకుండానే ఆ పార్టీ ఆయా స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయించడం గమనార్హం. దీంతో కాంగ్రెస్‌లో ఇంత గందరగోళ పరిస్థితులు ఎందుకు వచ్చాయనే చర్చ ఆసక్తి రేకెత్తిస్తోంది. 17 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సిన కాంగ్రెస్...ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ నియోజకవర్గాలకు చివరిదాకా అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆయా నియోజకవర్గాల నేతలు డీలాపడ్డారు. మిగతా నియోజకవర్గాల్లో ప్రచార హోరు ప్రారంభించిన కాంగ్రెస్ ఆ మూడు నియోజకవర్గాల ...6లో



నో బెయిల్

- రాధాకిషన్‌రావు పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు
- మరో ముగ్గురు అధికారుల విషయంలో 26న నిర్ణయం

వివరాలు 6లో



నగర సౌత్‌జోన్ డీసీపీపై ఈసీ బదిలీ వేటు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

హైదరాబాద్ నగర దక్షిణ మండలం డీసీపీ సాయిచైతన్యపై ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ వేటు వేసింది. ఈ మేరకు ఉత్తర్వులను బుధవారం జారీ చేసింది. సౌత్‌జోన్ డీసీపీ సాయిచైతన్య అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేస్తున్నారంటూ ...6లో

సకాలంలో వీసీల నియామకం

- ఈసీ అనుమతితో సెర్చ్ కమిటీలు వేస్తాం
- పోలింగ్ తర్వాత కసరత్తు వేగవంతం
- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పది విశ్వవిద్యాలయాలకు ఉపకులపతుల (వీసీ)లకు గడువు ముగిసేలోపు సకాలంలో కొత్త వీసీలను నియమిస్తామని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ తర్వాత కసరత్తును వేగవంతం చేస్తామన్నారు. ఈసీ అనుమతితో సెర్చ్ కమిటీలను వేస్తామని అన్నారు. రాష్ట్రంలో పది వర్సిటీల వీసీల పదవీ కాలం వచ్చేనెల 21తో ముగియనున్న విషయం తెలిసిందే. వర్సిటీల వారీగా వచ్చిన దరఖాస్తులను సెర్చ్ కమిటీ పరిశీలిస్తుంది. అర్హులైన వారి జాబితాను రూపొందిస్తుంది. అనంతరం ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. వాటిని గవర్నర్ ఆమోదానికి ప్రభుత్వం పంపిస్తుంది. ఆ తర్వాత వీసీలను ప్రకటిస్తుంది. ఒకవేళ ప్రస్తుత వీసీల పదవీకాలం ముగిసేలోగా ఆ ప్రక్రియ ఆలస్యమైతే ఐఏఎస్ అధికారులకు ఇన్‌చార్జీ వీసీలుగా బాధ్యతలు అప్పగించే అవకాశమున్నది. రాష్ట్రంలో పది వర్సిటీలకు 320 మంది ప్రొఫెసర్లు 1,382 దరఖాస్తులను సమర్పించారు. అత్యధికంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్‌ఏఓయూ)కు 208, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)కు 193, పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ)కు 159, శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ)కు 158, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ)కు 157, కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)కు 149, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ)కు 135, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) హైదరాబాద్ కు 106, పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ (పీఎస్‌టీయూ) 66 దరఖాస్తులొచ్చాయి. అత్యల్పంగా జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ)కు 51 దరఖాస్తులను సమర్పించారు.




పోల్ వార్-2024



మోడీ ప్రభుత్వ నయవంచక విశ్వరూపం

పదేండ్ల పాలనలో పది రంగాలలో వైఫల్యం బట్టబయలు చేసిన 'ఇద్దెలు కర్నాటక'

న్యూఢిల్లీ : పది సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో బీజేపీ నయ వంచక విశ్వరూపం బయటపడింది. కాషాయ ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజలకు వైఫల్యాలనే రుచిచూపింది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని వెన్నుపోటు పొడిచింది. దేశాన్ని అథోగతిలోకి నెట్టేసింది. మోడీ ప్రభుత్వ పది సంవత్సరాల నిరంకుశ పాలనలో జరిగిన పది నమ్మకద్రోహాలపై 'ఇద్దెలు కర్నాటక' అనే స్వతంత్ర పౌర సమాజ వేదిక ఓ నివేదికను రూపొందించింది. బీజేపీ ప్రభుత్వ పాలనలో సామాన్యుల జీవితాలు దుర్భరంగా మారిపోయాయి. నిత్యావసరాల ధరలు ఆకాశంతో పోటీ పడుతూ పైపైకి ఎగబాకుతున్నాయి. అదే సమయంలో ప్రజల ఆదాయాలు పడిపోతున్నాయి. రుణభారం పెరుగుతోంది. భవిష్యత్తు అగమ్యగోచరంగా కన్పిస్తోంది. మోడీ కార్పొరేట్ స్నేహితులు అదానీ, అంబానీల సంపద మాత్రం ఇరవై రెట్లకు పైగా పెరిగింది. వారిద్దరూ ఇప్పుడు ప్రపంచ సంపన్నుల జాబితాలో స్థానం సంపాదించారు. అక్రమ సంపాదన ద్వారా బీజేపీ కూడా ప్రపంచంలో అతి పెద్ద సంపన్న పార్టీగా ఆవిర్భవించింది. నిరంకుశంగా వ్యవహరిస్తున్న కాషాయ పార్టీ కులం, మతం పేరుతో దేశ ప్రజాస్వామిక విలువలన్నింటినీ ధ్వంసం చేస్తోంది. విద్వేషాలను వ్యాపింపజేస్తూ, హింసకు పాల్ప డుతూ, వేధింపులకు దిగుతూ సమాజంలో వాతావరణాన్ని కలు షితం చేస్తోంది. దేశాన్ని పాలించాల్సిన వారే ఇప్పుడు జాతిని నాశనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో పది అతి పెద్ద నమ్మకద్రోహాలను ప్రజల ముందు ఉంచేందుకు 'ఇద్దెలు కర్నాటక' ప్రయత్నించింది. ఆ నయవంచనలు 'నవ తెలంగాణ' పాఠకుల కోసం ప్రతి రోజూ ఒక్కొక్కటిగా అందజేస్తున్నాము.



బీజేపీ హామీలు

తాను అధికారంలోకి వస్తే నల్ల ధనాన్ని వెలికితీస్తానని, ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తానని బీజేపీ హామీలు కురిపించింది. నిత్యావసరాల ధరలను కిందికి దించుతామని, ఇంధన ధరలు తగ్గిస్తామని, దారిద్ర్యరేఖకు దిగువనున్న అన్ని కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని వాగ్దానం చేసింది. అయితే ఈ హామీలలో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదు.

1

ప్రతి రోజూ దోపిడీయే

మోడీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ప్రతి రోజూ దోపిడీకి గురవుతూనే ఉన్నారు. ఎన్నికలకు ముందు బీజేపీ చెప్పిందొకటి...అధికారంలోకి వచ్చిన తర్వాత చేసింది మరొకటి. ప్రజలపై హామీల జడివాన కురిపించిన కమలదళం, చివరికి వారిని నిలువునా ముంచేసింది.

జరిగిందేమిటి?

గత పదేండ్లలో నిత్యావసరాల ధరలు రెట్టింపయ్యాయి. కొన్నింటి ధరలు అంతకంటే ఎక్కువగానే పెరిగాయి. 2014లో రూ.410 ఉన్న వంటగ్యాస్ ధర ఇప్పుడు రూ.906కు చేరింది. లీటర్ డీజిల్ ధర రూ.62 నుండి రూ.93కు, పెట్రోల్ ధర రూ.72 నుండి రూ.106కు, పొద్దుతిరుగుడు నూనె ధర రూ.80 నుండి రూ.160కి, కిలో గోధుమ పిండి ధర రూ.35 నుండి రూ.60కి, కందిపప్పు ధర రూ.75 నుండి రూ.150కి పెరిగింది. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. అన్ని ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో సామాన్యులు దోపిడీకి, మోసానికి గురవుతున్నారు.

ప్రభుత్వం చెబుతున్న కారణాలు

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయని, అందుకే పెట్రోల్ ధరల పెంపు అనివార్యమైందని బీజేపీ చెబుతోంది. చమురు బాండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించాల్సి వస్తోందని, కోవిడ్ సమయంలో ఉచితంగా వ్యాక్సిన్ అందించామని, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ ఆహార్ పథకం కింద బియ్యం పంపిణీ చేస్తున్నామని, వీటన్నింటి కారణంగా ధరలు పెరిగాయని అంటోంది.

వాస్తవాలు ఇవే

వాస్తవానికి అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర తగ్గింది. పెట్రోల్, డీజిల్‌పై సెస్సును పెంచడం, సబ్సిడీలను తగ్గించడం, వినియోగ వస్తువులపై జీఎస్టీ విధించడం వల్లనే ధరలు పెరిగాయి. లీటరు పెట్రోలుపై పన్నును 9.48% నుండి 19.98%కి, డీజిల్‌పై 3.56% నుండి 15.58%కి పెంచారు. ప్రతి సిలిం డర్‌పై సబ్సిడీని రూ.500 తగ్గించారు. అన్ని వస్తువులపై 12% నుండి 18% జీఎస్టీ విధించారు. పెట్రోల్, డీజిల్ ధరలు, రవాణా ఛార్జీలు పెరగడంతో నిత్యావస రాల ధరలకు రెక్కలు వచ్చాయి. వస్తువు లను విక్రయించే కంపెనీలపై పన్ను విధించడానికి బదులు వినియోగదారులపై జీఎస్టీ విధించారు.

ఆదాయం... ఖర్చులు

అదనపు పన్నులు, జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.58 లక్షల కోట్లు. రెండు డోసుల ఉచిత వ్యాక్సిన్‌పై అయిన ఖర్చు కేవలం రూ.36,500 కోట్లు మాత్రమే. గరీబ్ కల్యాణ్ అన్న యోజనపై ఇప్పటి వరకూ పెట్టిన ఖర్చు రూ.4.6 లక్షల కోట్లు. పెట్రోలియం బాండ్ల రుణాలపై ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.1.03 కోట్లు.

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న లక్ష కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించడానికి ప్రభుత్వం ప్రజల నుండి రూ.58 లక్షల కోట్లు దోచుకోవాలా?. వివిధ పద్దుల కింద పెట్టిన రూ.6 లక్షల కోట్ల ఖర్చులు పోను మోడీ ప్రభుత్వం ప్రజల నుండి రూ.52 లక్షల కోట్లు లూటీ చేసింది.

ఇదేం ఖర్చు బాబోయ్...!

- 'సంపన్నుల క్లబ్'గా లోక్‌సభ
- చట్టసభలో పెరుగుతున్న కోటీశ్వరులు
- సామాన్యులకు ప్రవేశం కలలో మాటే
- ఎన్నికల్లో మితిమీరుతున్న ధన ప్రభావం

న్యూఢిల్లీ : లోక్‌సభ క్రమేపీ సంపన్నుల క్లబ్‌గా మారుతోందా?. దీనికి అవుననే సమాధానమే వస్తుంది. 2009 లోక్‌సభ ఎన్నికల్లో విజేతలైన వారు సగటున రూ.30 లక్షలు ఖర్చు చేశారు. 2014 నాటికి అది రూ.40 లక్షలకు, 2019 నాటికి రూ.50 లక్షలకు పెరిగింది. ఇది అభ్యర్థులు చూపిన అధికారిక ఖర్చు మాత్రమే సుమా!. అధిక ఓటర్లు ఉన్న పెద్ద నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షల వరకూ ఖర్చు చేయవచ్చు. చిన్న నియోజకవర్గాల్లో ఈ ఖర్చు రూ.75 లక్షలు దాటకూడదు. ఇదంతా కాగితాల పైనే. వాస్తవంగా అయ్యే ఖర్చు కోట్లలోనే ఉంటుంది.



ఖర్చుతో కూడిన వ్యవహారం

ప్రచార ఖర్చు సరేసరి. ఇక ఓటర్లకు పంచే తాయిలాల కోసం పెద్ద మొత్తంలో అభ్యర్థులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇదంతా లెక్కలోకి రాదు. ఎన్నికల కమిషన్ విధించిన పరిమితికి లోబడే అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలు సమర్పిస్తారు. నామినేషన్ వేసినప్పటి నుండి పోలింగ్ ముగిసే వరకూ అభ్యర్థులు మంచినీళ్ల ప్రాయంగా డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. సార్వత్రిక ఎన్నికల సమరంలో దర్యాప్తు సంస్థలు ఇప్పటికే అక్రమంగా తరలిస్తున్న రూ.4,650 కోట్లకు పైగా సొమ్మును స్వాధీనం చేసుకున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఇంత పెద్ద మొత్తంలో సొమ్ము పట్టుబడడం ఇదే మొదటిసారి. సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు రూ.1.2 ట్రిలియన్ల ఖర్చు చేస్తారని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ (సీఎంఎస్) అంచనా వేసింది. ఎన్నికల్లో పోటీ చేయడం అంటే ఖర్చుతో కూడిన వ్యవహారమని, సామాన్యులు భరించలేరని దీనిని బట్టి అర్థమవుతోంది.

పరిమితి లేని పార్టీల వ్యయం

ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే అభ్యర్థుల ఖర్చుపై పరిమితి ఉంటుంది కానీ పార్టీల వ్యయంపై ఉండదు. ఇదే ఎన్నికల ప్రక్రియలో అతి పెద్ద లోపం. ఉదాహరణకు ఓ పార్టీ అభ్యర్థి ప్రచారసభ వేదికపై కూర్చున్నాడని అనుకోండి. వేదికపై ఆయన ఫొటో కానీ, పేరు కానీ, నియోజకవర్గం ప్రస్తావన కానీ లేకపోతే ఆ కార్యక్రమం ఖర్చు యావత్తూ పార్టీ ఖాతాలోనే పడుతుంది. వాస్తవానికి ఆ ఖర్చంతా అభ్యర్థిదే. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న పార్టీలు ఈ లొసుగునే ఆసరాగా చేసుకొం టున్నాయి. 2019లో జరిగిన లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో రూ.55,000 కోట్ల నుండి రూ.60,000 కోట్ల వరకూ ఖర్చు చేశారని సీఎంఎస్ తెలిపింది. అంటే ప్రతి నియోజకవర్గంలోనూ సుమారు రూ.100 కోట్లు ఖర్చయ్యాయి.

సభలో సంపన్నులు

ఏదేమైనా ఎన్నికలు సంపన్నులకే ప్రయోజనకరంగా ఉంటున్నాయి. ఎందుకంటే ఎన్నికల్లో పోటీ చేయడానికి, ఖర్చు చేయడానికి అవసరమైన ఆర్థిక వనరులు వారి వద్ద పుష్కలంగా ఉంటాయి. గత ఎన్నికల ఫలితాలను గమనిస్తే...ఆస్తుల విలువ రూ.5 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉన్న అభ్యర్థుల్లో మూడో వంతు మంది 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. ఆస్తుల విలువ రూ.10 లక్షల కంటే తక్కువ ఉన్న అభ్యర్థుల సక్సెస్ రేటు కేవలం 0.3 శాతం మాత్రమేనని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక చెబుతోంది. లోక్‌సభలో కోటీశ్వరుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. 15వ లోక్‌సభలో (2009) 58 శాతం మంది ఎంపీలు కోటీశ్వరులు కాగా 16వ లోక్‌సభలో (2014) ఆ సంఖ్య 82 శాతానికి, 17వ లోక్‌సభలో (2019) 88 శాతానికి పెరిగింది. 2019 ఎన్నికల్లో విజేతలైన 539 మంది ఎంపీల ఆస్తులను ఏడీఆర్ విశ్లేషించింది. వీరిలో 475 మందికి కోటి రూపాయలు, ఆపై విలువ కలిగిన ఆస్తులు ఉన్నాయి. ఏదేమైనా ఎన్నికల్లో ధన ప్రభావం కాదనలేనిది. 17వ లోక్‌సభకు ఎన్నికైన 474 మంది ఎంపీల ఆస్తుల విలువ కోటి, అంతకంటే ఎక్కువే. అంటే సభలో వీరి సంఖ్య 88 శాతం. ఇక 18వ లోక్‌సభలో ఎంతమంది కోటీశ్వరులు అడుగు పెడతారో చూద్దాం !.

యువ ఓటర్లకు గాలం

- ప్రత్యేక వీడియో సాంగ్స్‌తో ఆకర్షించేందుకు యత్నం
- తన సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు
- టాప్ గేమర్లతో ప్రధాని సమావేశం కూడా ఇందులో భాగమే
- మీమ్స్‌తోనూ ప్రచారమే
- కాషాయ పార్టీ ప్రచారం పట్ల అప్రమత్తత అవసరం
- యువ ఓటర్లకు విశ్లేషకులు, నిపుణుల సూచన

న్యూఢిల్లీ : దేశంలో పలు వర్గాల ఓట్లతో పాటు యువత ఓట్లు కూడా చాలా ముఖ్యం. పార్టీలు, అభ్యర్థుల గెలుపోటముల్లో యువత ఓటు చాలా కీలకం. అటువంటి యువత ఓటును ఒడిసిపట్టేందుకు పార్టీలు తీవ్రంగా శ్రమిస్తాయి. అందులో భాగంగా బీజేపీ కూడా వారికి గాలం వేసేందుకు సిద్ధమైంది. మార్గమేదైనా వారిని ఆకర్షించేందుకే తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా ప్రత్యేక పాటలను సిద్ధమ చేసి, చిత్రీకరించి.. ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నది బీజేపీ. తన అధికారిక ఎక్స్ ఖాతాతో పాటు, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లలో మోడీని పొగుడుతూ, కేంద్ర కార్యక్రమాలను వివరిస్తూ ఉన్న పాటకు అనుగుణంగా కొందరు యువతీ, యువకులు హావభావాలు వ్యక్తం చేయటం, డ్యాన్స్‌లు వేయటం వంటివి అందులో ఉన్నాయి. 1997 నుంచి 2012 మధ్య జన్మించినవారిని ముఖ్యంగా జనరేషన్ జెడ్ (జెన్ జెడ్)గా పరిగణిస్తారు. ఇప్పుడు ఈ వర్గం వారినే ఆకర్షించేందుకు ఇలాంటి ప్రచారాలకు దిగుతున్నదని విశ్లేషకులు అంటున్నారు.

బీజేపీ మోడీని మాత్రమే నమ్ముకొని ఓట్లను అభ్యర్థించటానికి సిద్ధమైందని చెప్తున్నారు. అందులో భాగంగా ఆయన పేరు మీదనే పాటలు, వీడియోలు రూపొందిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయటం చూస్తున్నామని అంటున్నారు. ప్రతి పాటలో మోడీని, ఆయన ప్రభుత్వాన్ని ఒక గొప్ప వ్యక్తిగా, వ్యవస్థగా కీర్తిస్తూ, స్తుతిస్తూ పాటలతో కూడిన



వీడియోలుంటున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే, ఇందులో నిజానిజాలను పక్కనబెడితే, పాటలు, దానికి సరిపడే మ్యూజిక్‌తో మాత్రమే యువ ఓటర్లను ఆకర్షించాలనుకునేదే బీజేపీ ఆలోచనగా ఉన్నదని వివరిస్తున్నారు. ఎన్నికలు ప్రారంభమయ్యే కొన్ని రోజుల ముందు మోడీ 'భారత్‌లోని టాప్ గేమర్స్'తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలోనే ఆటగాళ్ళు అతనికి 'నమో ఓపీ' అని పేరు పెట్టారు. ఓపీ అంటే ఓవర్ పవర్డ్ (అధిక శక్తి) అని అర్థం. ఈ పదబంధాన్ని గేమర్‌లు, యూట్యూబర్‌లు తరచుగా ఉపయోగిస్తారు. మోడీతో సమావేశమైన ఈ గేమర్స్ అనిమేష్ అగర్వాల్, మిథిలేష్ పాటంకర్, పాయల్ ధరే, నమన్ మాథుర్, అన్షు బిష్త్, తీర్థ్ మెహతా, గణేష్ గంగాధర్.. వీరంతా ప్రధానితో తమ సమావేశం గురించి రీల్స్, పోస్టులను పోస్ట్ చేశారు. ఊహించినట్టు గానే అయోధ్యలో రామ మందిర నిర్మాణ అంశాన్నీ బీజేపీ తన ప్రచారాస్త్రంగా వాడు కుంటున్నది. ఇందులో భాగంగా ఇటీవల శ్రీరామనవమి రోజున బీజేపీ తన ఎక్స్ ఖాతాలో మోడీ రాముడి గుడికి పునాది వేశాడనీ, దశాబ్దాల కలను సాకారం చేశాడని ఒక వీడియోను పోస్ట్ చేసింది. అయితే, ఈ వీడియోలో ఉపయోగించిన 'పెపే ది ఫ్రాగ్' అనేది రాముడి పాదాలను తాకుతున్నట్టు కనిపిస్తుంది.

బీజేపీకి బిగ్ షాక్!

- ఆ పార్టీకి 219 సీట్లే
- మొత్తం ఎన్‌డీఏకి 259
- సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సరిపడ మెజార్టీ రాదు
- ఇండియా బ్లాక్‌కు 268 స్థానాలు
- కేంద్రంలో ఈ తడవ హంగ్
- పోటాపోటీగా ఎన్‌డీఏ, ఇండియా
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న యాక్సిస్ మై ఇండియా సర్వే

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కి 400 పైచిలుకు లోక్‌సభ స్థానాలొస్తాయని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ అధ్యక్షుడు జెపి నడ్డా ఇత్యాది బీజేపీ అగ్రనేతలు డబ్బా కొడుతుండగా, అంత సీన్ లేదని పలు సర్వేలు కుండబద్దలు కొడుతున్నాయి. 'యాక్సిస్ మై ఇండియా' అనే సర్వే సంస్థ దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో బీజేపీకి ఈమారు 208-219 సీట్లొస్తాయని అంచనా వేసింది. బీజేపీ మినహా ఎన్‌డీఏ పార్టీలకు 40 వరకు సీట్లొచ్చే అవకాశాలున్నాయని పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతోపాటు ప్రీపోల్, ఎగ్జిట్ పోల్ సర్వేలన్నింటినీ ఏడవ దశ పోలింగ్ ముగిసే వరకు నిషేధించడంతో 'యాక్సిస్ మై ఇండియా' సర్వే ఫలితాలు బయట పెట్టలేదు. కానీ ఆ సర్వేలోని వివరాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సర్వే ఫేక్ అని సదరు సర్వే సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ గుప్తా ప్రకటన చేసినట్లు కూడా సోషల్ మీడియాలో ప్రచారం అయింది. ఇప్పటికే యోగేంద్ర యాదవ్, వంటి స్వతంత్ర జర్నలిస్టులు, మేధావులు, నిపుణులు పలువురు ఈ తడవ బీజేపీకి 220 సీట్లు దాటబోవని బల్లగుద్ది చెబుతున్న తరుణంలో 'యాక్సిస్ మై ఇండియా' సర్వే కూడా అందుకు తగ్గట్టు రావడంతో అటువైపు ప్రజలకు ఆసక్తి పెరిగింది.

ఎన్‌డీఏకి మెజార్టీ రాదు

ఈ ఎన్నికల్లో బీజేపీకి 208-219 సీట్లొస్తాయని సర్వే అంచనా వేసింది. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి 303 సీట్లోచ్చాయి. బీజేపీ మినహా ఎన్‌డీఏ పార్టీలకు ఈ ఎన్నికల్లో గరిష్టంగా 40 సీట్ల వరకు రానున్నాయి. ఎన్‌డీఏకి గరిష్టంగా 259 సీట్లొస్తాయి. గత ఎన్నికల్లో ఎన్‌డీఏ మొత్తానికీ కలిపి 353 సీట్లొచ్చాయి. లోక్‌సభలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కనీస మెజార్టీ 273 సీట్లు ఉండాలి. ఈ సర్వే ప్రకారం ఎన్‌డీఏకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. బీజేపీ ఆశించినట్టు 400 సీట్లు రావడం



అసాధ్యమని కూడా సర్వే విశ్లేషించింది. గత ఎన్నికల్లో బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్నాటక, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, గోవా.. ఈ 13 రాష్ట్రాల్లో బీజేపీకి గరిష్టంగా 93 శాతం సీట్లొచ్చాయి. ఈ రాష్ట్రాల్లో మొత్తం 256 సీట్లు ఉండగా 238 వచ్చాయి. ఇక ఈ రాష్ట్రాల్లో బీజేపీకి సీట్లు పెరిగే అవకాశం లేదు. ఇక గత ఎన్నికల్లో సగటున 60 శాతం వరకు సీట్లొచ్చిన ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, తెలంగాణ, అసోం, మిగిలిన ఏడు ఈశాన్య రాష్ట్రాలు. వీటిల్లో బీజేపీకి సీట్లు పెరిగితేనే 400 టార్గెట్ సాధ్యమవుతుంది. కానీ ఇక్కడ గతం కంటే బీజేపీకి సీట్లు తగ్గే అవకాశాలే కనిపిస్తున్నాయని సర్వే వెల్లడించింది. గత ఎన్నికలతో పోల్చితే ఢిల్లీ 4, బీహార్ 10, హర్యానా 6, రాజస్థాన్ 9, కర్నాటక 14, జార్ఖండ్ 5, పశ్చిమబెంగాల్ 7, మహారాష్ట్ర 13, యూపీ 8, మధ్యప్రదేశ్ 5 సీట్ల చొప్పున బీజేపీ, ఎన్‌డీఏ కి తగ్గనున్నాయి.

ఇండియా, ఎన్‌డీఏ మధ్య నువ్వా నేనా

ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 115-120 సీట్లొస్తాయని 'యాక్సిస్ మై ఇండియా' సర్వే అంచనా వేసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 52 సీట్లే వచ్చాయి. ఈ తడవ ఆ పార్టీ సీట్లు రెట్టింపు కానున్నాయి. కాంగ్రెస్‌ను మినహాయించి ఇండియా బ్లాక్‌లోని పార్టీలకు 120-148 సీట్లొస్తాయని సర్వే తెలిపింది. ఎన్‌డీఏ కి గరిష్టంగా 259 సీట్లొస్తుండగా, ఇండియా బ్లాక్‌కు 268 సీట్లు రావొచ్చని తెలిపింది. కనిష్టంగా చూసుకుంటే ఎన్‌డీఏకు 243, ఇండియాకు 242 సీట్లు రావొచ్చని తెలిపింది. అలాగే బీజేపీకి 208, కాంగ్రెస్‌కు 123 వస్తాయి. మొత్తం సీట్లలో 44 శాతం ఎన్‌డీఏ కి, 43 శాతం ఇండియాకి, 13 శాతం ఇతరులకు రానున్నాయి. ఈ తడవ లోక్‌సభలో హంగ్ వచ్చే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా దక్షిణాదిలో బీజేపీకి కొత్తగా వచ్చేదేమీ లేదు. ఎన్నికలు ముగిసిన తమిళనాడులో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు. కర్నాటక, తెలంగాణాలో స్వల్పంగానే ఆ పార్టీకి సీట్లొస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేన కూటమిలో బీజేపీ ఉన్నప్పటికీ బీజేపీకి ఒక్క సీటు కూడా రాదని సర్వే అంచనా వేసింది. అయితే ఈ సర్వే వివరాలు వాస్తవం కాదని ఆ సంస్థ ఎండీ తెలిపారు.

కమలదళంలో కలవరం

తొలి దశలో పోలింగ్ తగ్గడంతో బెంబేలు

మళ్లీ తెర పైకి 'మతం' కార్డు మోడీ విద్వేష ప్రసంగానికి ప్రేరణ అదే

న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ముస్లిం మైనారిటీలపై విషం చిమ్మడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పరిశీలకులు ముక్తకంఠంతో చెబుతున్నారు. 2006 డిసెంబర్ 9న జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన ప్రకటనను సైతం మోడీ వక్రీకరించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 (3)ని కూడా ఆయన తన బన్స్వారా ర్యాలీలో ఉల్లంఘించారు. సార్వత్రిక ఎన్నికలలో 400 స్థానాలు గెలుచుకుంటామని బీజేపీ బీరాలు పలుకుతున్న విషయం తెలిసిందే. ప్రజల మద్దతు తమకు అంతగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీ ముస్లిం వ్యతిరేక వైఖరిని అనుసరించాల్సిన అగత్యం ఏమొచ్చింది? ప్రజల మధ్య మతపరమైన విభజనను తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చింది? విద్వేష ప్రసంగాలతో రాజకీయ వాతావరణాన్ని ఎందుకు కలుషితం చేస్తున్నారు? రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాలలో ఈ నెల 19న తొలి దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరిగింది. బీజేపీకి కంచుకోటలుగా భావిస్తున్న స్థానాలలో 2019 ఎన్నికలతో పోలిస్తే ఈసారి తక్కువ పోలింగ్ నమోదు కావడం కమలదళాన్ని కలవరపెడుతోంది. ఉదాహరణకు రాజస్థాన్‌లో ఈ నెల 19న 58 శాతం పోలింగ్ జరిగింది. 2019 ఎన్నికలలో ఈ రాష్ట్రంలోని మొత్తం 25 స్థానాలనూ బీజేపీయే



గెలుచుకుంది. ఆ ఏడాది 63.71 శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ తక్కువగా జరగడంతో కంగుతిన్న బీజేపీ, మరోసారి హిందూత్వ అజెండాను బయటికి తీసింది. ప్రధాని ప్రసంగంలో అది కన్పించింది కూడా.

బీజేపీ నేతలు హిందూత్వ కార్డును ప్రయోగిస్తున్నప్పటికీ 2019లో మాదిరిగా ఫలితాలు ఏకపక్షం కాబోవని పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. బన్స్వారాలో భారత్ ఆదివాసీ పార్టీ (బీఏపీ)కి కాంగ్రెస్ మద్దతు ఇస్తోంది. ఆ పార్టీ సభలు, ర్యాలీలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. బీఏపీ తరఫున ఛౌరాసీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ రోట్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుండి వలస వచ్చిన మహేంద్రజిత్ సింగ్ మాల్వియాను బీజేపీ అభ్యర్థిగా నిలిపింది. అయితే రోట్‌కే ప్రజాదరణ అధికంగా లభిస్తోంది.

బ్యాంక్ ఖాతాల స్తంభన, ఈడీ దాడులు, పార్టీ నుండి వలసలతో ఇబ్బంది పడుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తోంది. మోడీ పాలనపై ఆ పార్టీ నేతలు గణాంకాలతో సహా విరుచుకుపడుతున్నారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, కరోనా సమయంలో ముందస్తు ప్రణాళిక లేకుండా విధించిన లాక్‌డౌన్, నత్తనడకన సాగిన కోవిడ్ సహాయ కార్యక్రమాలు వంటి పరిణామాలు భారతీయ కుటుంబాలను అత్యధిక అప్పుల ఊబిలోకి (జీడీపీలో 40 శాతం) నెట్టాయని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ విమర్శించారు. నికర పొదుపు కనిష్ట స్థాయికి (జీడీపీలో 5 శాతం) పడిపోయిందని తెలిపారు.

అనేక మంది తమ వద్ద ఉన్న బంగారాన్ని బ్యాంకులలో తాకట్టు పెట్టి కుటుంబాలను గడుపుకోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వహణాలోపం కారణంగా ఒక్క కోవిడ్ సమయంలోనే భారతీయ మహిళలు రూ.60,000 కోట్ల విలువైన బంగారాన్ని బ్యాంకులలో కుదవ పెట్టారని ఆయన గుర్తు చేశారు. వారు ఆ అప్పులు తీర్చలేకపోవడంతో తాకట్టు బంగారాన్ని బ్యాంకులు, వడ్డీ వ్యాపారులు వేలం వేశారని, అందుకోసం పత్రికలలో పూర్తి పేజీ ప్రకటనలు ఇచ్చారని జైరాం రమేష్ చెప్పారు.

మోడీపై చర్య తీసుకోండి

ఈసీకి ప్రభుత్వ మాజీ ఉన్నతోద్యోగుల లేఖ

న్యూఢిల్లీ : ఈ నెల 21న రాజస్థాన్ లోని బన్స్వారాలో విద్వేషపూరిత ప్రసంగం చేసిన ప్రధాని నరేంద్ర మోడీపై చర్య తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 93 మంది మాజీ ఉన్నతోద్యోగులు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ముస్లిం మైనారిటీలపై విషం చిమ్ముతూ మోడీ చేసిన ప్రసంగంపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఇప్పటికే 2,200కు పైగా ఫిర్యాదులు అందాయి. అహ్మదాబాద్ ఐఐఎం మాజీ ప్రొఫెసర్ జగదీప్ ఛోకర్ కూడా ఈసీకి ఓ లేఖ రాశారు. ప్రధాని ప్రసంగం ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఐపీసీలను ఉల్లంఘిస్తోందని ఆయన ఆ లేఖలో తెలిపారు. ప్రభుత్వ మాజీ ఉన్నతోద్యోగులు తమ లేఖలో జగదీప్ అభిప్రాయంతో ఏకీభవించారు. 1951వ సంవత్సరపు ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 123 (3), 123 (3ఏ), 125 సెక్షన్లను ప్రధాని ప్రసంగం ఉల్లంఘించిందని జగదీప్ ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చారు. అంతేకాక ఆ ప్రసంగం ఐపీసీ సెక్షన్ 153 (ఏ)ను కూడా ఉల్లంఘిస్తోందని తెలిపారు.

ఈసీని నియంత్రించలేం

(మొదటి పేజీ తరువాయి)

దాఖలైన పలు పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ విచారించింది. ఈవీఎంలపై ఈసీ తన వెబ్‌సైటులో ఇచ్చిన సమాధానాలలో కొంత గందరగోళం నెలకొని ఉన్నదని, అందువల్ల కొన్ని అంశాలపై తనకు వివరణలు అందజేయాలని గతంలో ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఈవీఎంలలో నమోదైన ఓట్లకు, వీవీప్యాట్లను లెక్కించగా వచ్చిన ఓట్లకు మధ్య తేడా ఉన్న ఉదంతాలు ఇప్పటి వరకూ కన్పించలేదని విచారణ సందర్భంగా జస్టిస్ దత్తా పిటిషనర్ల న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌కు గుర్తు చేశారు. 'వీవీప్యాట్లలో ఐదు శాతం లెక్కించినప్పుడు అభ్యర్థి ఏదైనా తేడాను గుర్తిస్తే దానిని లేవనెత్తవచ్చు' అని ఆయన అన్నారు. అయితే ఈ రోజు వరకూ అలాంటి ఘటనలు జరగలేదని అంటూ మరో రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను తాము నియంత్రించలేమని చెప్పారు. వ్యవస్థలో ఏదైనా మెరుగుదలకు అవకాశం ఉంటే దానిని తాము తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని జస్టిస్ ఖన్నా తెలిపారు. వీవీప్యాట్ల విషయంలో ఇప్పటికే తాము రెండుసార్లు జోక్యం చేసుకున్నామని గుర్తు చేశారు.

ఓటింగ్ ప్రక్రియను పెంచేందుకు సూచనలు కోరిన ప్రతిసారీ మళ్లీ బ్యాలెట్ పత్రాలను ప్రవేశపెట్టాలని కోరుతున్నారని జస్టిస్ ఖన్నా



చెప్పారు. ఎన్నికల కమిషన్ తరఫున అధికారి వాదనలు వినిపిస్తూ ఎన్నికల ప్రక్రియలో వినియోగించే సీయూ, బీయూ, వీవీప్యాట్‌లకు వేర్వేరుగా మైక్రోకంట్రోలర్లు ఉంటాయని, వాటికి భద్రత ఉంటుందని, వాటిని ఎవరూ తెరవలేరని వివరించారు.

సీపీఐ(ఎం) స్టార్ క్యాంపెయినర్లుగా 31 మంది

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లోకసభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సీపీఐ(ఎం) స్టార్ క్యాంపెయి నర్లుగా 31 మందిని ఆ పార్టీ ప్రకటిం చింది. పార్టీ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ సీతారాం ఏచూరి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, సుభాషిణి అలీ, రాఘవులు, సెంట్రల్ కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, విజ్జూకృష్ణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య,చెరుపల్లి సీతా రాములు, జూలకంటి రంగారెడ్డితో పాటు మొత్తం 31 మంది పార్టీ నేతలు ప్రచారంలో పాల్గొంటారని తెలిపింది.

చెరువులను కాపాడుకుందాం

సంపాదకీయం

'నీరు సమస్త ప్రకృతికి చోదక శక్తి' అనే నానుడి అందరికి తెలిసే ఉంటుంది. అంత ప్రాధాన్యత కలది నీరు. రాష్ట్రంలో చెరువులు, జలశాయాల పరిరక్షణపై మరోసారి ఉన్నతన్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా భూఆక్రమణలను అడ్డుకోవడంతోపాటు తాగునీటి అవసరాలు తీరేలా వ్యవస్థీకృత మార్పులు అవసరమని వ్యాఖ్యానించింది. హైదరాబాద్ నగర శివార్లల్లోని జల్పల్లి, ఉమ్డాసాగర్‌తో పాటు ఇతర చెరువుల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలంటూ సర్కారుకు హైకోర్టు నోటీసులిచ్చింది. మెట్రో ప్రాజెక్టు రావడం, భూముల

కరువు గ్రామీణ పేదల జీవితాలను ఛిద్రం చేస్తున్నది. రైతుల ఆత్మహత్యలు వలసలు, విపరీతంగా జరుగుతున్నాయి. ఇటు దేశంలోనూ, అటు గల్ఫ్ దేశాలకు కార్మికులు, కూలీలు వలసెళ్తున్నారు. రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం 46,531 చెరువులున్నాయి. వీటిలో వేలాది చెరువుల ఎఫ్‌టీఎల్‌ను పాతరేసి భూబకాసురులు ఆక్రమించుకున్నారు. ఆయా చోట్ల ఇండ్లు వెలుస్తున్నాయి. ఇంకొన్ని చోట్ల రోడ్లు వేస్తున్నారు. ఎవరికివారే యమునాతీరే అన్నట్టుగా ఉంది పరిస్థితి.

ధరలు పెరగడంతో చెరువులపై దురాక్రమణ దారుల కన్నుపడిందనీ, వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాని దేనంటూ కర్తవ్యభోధ చేసింది. నీటి వనరుల ఆక్రమణ సామాజిక దురాచారమంటూ వ్యాఖ్యానించింది. చెరువుల పరిరక్షణను అలక్ష్యం చేస్తే పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని పేర్కొంది. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ చెరువులపై రాసిన లేఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)గా స్వీకరించిన హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. హైకోర్టు చేసిన కీలక కామెంట్లు చెరువుల ప్రాధాన్యాన్ని చెప్పకనే చెబుతున్నాయి.

నిజానికి చెరువుల చరిత్ర అంతా ఇంతా కాదు. వీటి నిర్మాణం శాతవాహనుల కాలం నుంచే ఉంది. కాకతీయులు దీన్ని మరింతగా ప్రోత్సహించారు. దీంతో రామప్ప, పాకాల, లక్నవరం, ఘనపురం, బయ్యారం తదితర ప్రాచీన చెరువులు నేటికి మనుగడలో ఉన్నాయంటే వారి పుణ్యమే. కాకతీయుల సంప్రదాయాన్ని కుతుబ్‌షాహీలు, ఆసఫ్‌జాహీలు సైతం కొనసాగించారు. కాగా ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఆధునికకాలం. అడుగడుగునా సాంకేతికత పెరుగుతున్న సమయం. అనేక అంశాల్లో తీవ్రమైన మార్పులే చోటుచేసుకుంటున్న సందర్భం. సాధారణంగా చెరువులు గ్రామీణ ఉపాధి,



పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు నందిస్తాయనడంలో సందేహమే లేదు. గత ప్రభుత్వాలు చెరువుల నిర్వహణపై నిర్లక్ష్యంగా ఉండటంతో ఇక్కట్లు తప్పడంలేదు. వాటి బాగోగులను పట్టించుకోక పోవడంతో ఆ ప్రభావం పలు రూపాల్లో ప్రజలపై పడుతున్నది. జీవన ప్రమాణాలు పడిపోవడానికి కారణమవుతున్నది. చెరువుల నిర్వహణా వ్యవస్థలు సరిగ్గా లేక చెత్తాచెదారం పేరుకుపోవడం, ఆక్రమణలకు గురికావడంతో అవి దీనస్థితికి చేరాయి. ఆక్రమణకు గురికావడమే గాక భూగర్భజలాలు తగ్గిపోవడంతో పాటు సాగు, తాగునీటి ఎద్దడి తలెత్తుతున్నది. ఇది ప్రధానంగా సాధారణ గ్రామీణ ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతరులపై అధికంగా ఉంటున్నది. ఇది ఇటు ప్రభుత్వాలు,అటు ప్రజలకు గుదిబండగా మారుతున్నది. సర్కార్లు చెరువులు, జలాశయాల్లో పూడికతీత పనులు చేయక పోవడమూ ఇబ్బందులకు మూలమే. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినా ఫలితాలు సున్నానే. దీంతో గ్రామాలు కరువు నిలయాలుగా అవతారమెత్తాయి.

కరువు గ్రామీణ పేదల జీవితాలను ఛిద్రం చేస్తున్నది. రైతుల ఆత్మహత్యలు వలసలు, విపరీతంగా జరుగుతున్నాయి. ఇటు దేశంలోనూ, అటు గల్ఫ్ దేశాలకు కార్మికులు, కూలీలు వలసెళ్తున్నారు. రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం 46,531 చెరువులున్నాయి. వీటిలో వేలాది చెరువుల ఎఫ్‌టీఎల్‌ను పాతరేసి భూబకాసురులు ఆక్రమించుకున్నారు. ఆయా చోట్ల ఇండ్లు వెలుస్తున్నాయి. ఇంకొన్ని చోట్ల రోడ్లు వేస్తున్నారు. ఎవరికివారే యమునా తీరే అన్నట్టుగా ఉంది పరిస్థితి.

మిషన్ కాకతీయ పేరుతో బీఆర్ఎస్ సర్కారు హడావిడి చేసి రూ.వేల కోట్లు కుమ్మరించి కొంత పూడిక తీసినా, ప్రయోజనం అంతంతే. కార్యకర్తలకు ప్రజాధనాన్ని ఫలహారంగా బిల్లుల రూపంలో పంచి రాజకీయ లబ్ధి పొందారే తప్ప, సాధారణ పేదలకు ఒరిగిందేమీ లేదు. దీంతో భూగర్భజలాలు అధ:పాతాళానికి పడిపోయాయి. అది వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువుకు మార్గం సుగమమం చేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల్లో పగుళ్లురావడం, సీపేజీలు ఏర్పడటంతో గత ఏడాది సెప్టెంబరులో చినుకుల పలకరింపు ఆశించినంతగా లేకపోవడం తెలిసిందే. చెరువులను చెర బట్టే అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించకపోతే తప్పిదం సర్కారుదే అవుతుంది. తాజా నిర్ణయాల మూలంగా జలాశయాల్లో పూడిక తీత వ్యవహారాన్ని చక్కబెట్టేందుకు వెళ్లారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ అధికారులు రాజస్థాన్‌లో అధ్యయనానికి వెళ్లారు. వచ్చిరాగానే తాగు, సాగునీటి వనరులను బాగుచేసి నీటిని ఒడిసిపట్టే ప్రాథమిక బాధ్యత వారితోపాటు సర్కారుది. ఈ గ్రహం మీద మాయాజాలం అంటూ ఉంటే, అది నీటిలోనే అనేది వేరేగా చెప్పాలా!


భగత్‌సింగ్ దార్శనికత


ఎస్ వినయ కుమార్
99897 18311

ఎన్నికల ప్రచారంలో అన్ని పరిధులను అతిక్రమించారు ప్రధాని నరేంద్ర మోడీ. ఇతర రాజ్యాంగబద్ధ సంస్థలతో పాటు ఎన్నికల సంఘాన్ని కూడా నిర్వీర్యం చేసిన మోడీ తాను ఏమి చేసినా, ఏమి మాట్లాడినా చెల్లుతుందని అబద్దాల మీద అబద్దాలు చెబుతున్నారు. గత ఆదివారం ఆయన రాజస్థాన్‌లో ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ అబద్దాలతో మతప్రాతిపదికపై ఓటర్లను రెచ్చగొట్టారు. 'కాంగ్రెస్ గనక ఎన్నికల్లో గెలిస్తే మన తల్లుల మెడల్లోని మంగళసూత్రాలను లాగి ముస్లింలకు ఇచ్చేస్తారు. దేశంలోని ప్రజల ఆస్తులన్నింటికి ముస్లింలే యజమానులని కాంగ్రెస్ చెప్తుంది. కనుక ప్రజల ఆస్తులన్నీ ముస్లింలకు ధారబోస్తారని' ఆరోపించారు. దేశంలోని ఆస్తులపై, వనరులపై కష్టజీవులకు, ముస్లింలతో సహా బలహీన వర్గాలకు హక్కు ఉందని 18 ఏండ్ల క్రితం ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలకు ఘోరమైన అబద్ధం జోడించి మన 'విశ్వగురువు' పైన చెప్పిన విధంగా వ్యాఖ్యనం చేశారు. 'ఎవరికి ఎక్కువ పిల్లలుంటారో వారికే సంపదను కట్టబెట్టారన్న మాట' అని అన్నారు. మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టి గెలవడం ఒక్కటే మోడీకి తెలుసు ఈ సందర్భంగా గుజరాత్ అల్లర్ల తర్వాత మోడీ చేసిన వ్యాఖ్యలను గుర్తు తెచ్చుకోవాలి. నిరాశ్రయులైన ముస్లింల కోసం ఆ సమయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో సౌకర్యాల గురించి అడిగితే ఇక్కడ పిల్లలు పుట్టించే యంత్రం ఏమైనా ఏర్పాటుచేయాలా? అని ముఖ్యమంత్రి మోడీ ఎదురు ప్రశ్న వేశారు. కుటుంబ సభ్యులను, ఆప్తులను, ఆస్తులను, సర్వస్వం కోల్పోయిన వారి విషయంలో కూడా ఆయన ఎంతటి నీచ రాజకీయం చేయగలరో ఆనాడే వెల్లడయింది. నిజానికి దేవంలో ఇతర జనాబాతో పోల్చినప్పుడు ముస్లింల జనాభా తగ్గుతోంది. ప్రధానిగా ఆ విషయం ఆయనకు స్పష్టంగా తెలుసు, అయినప్పటికీ రాజస్థాన్ సభలో ఆయన ముస్లింలు ఎక్కువమంది పిల్లల్ని పుట్టిస్తుంటారన్న అబద్ధంలా చెప్పేశారు. ప్రధాని వంటి అత్యున్నత స్థానంలోని వంటి వారు ఎవరూ ఇలాంటి దుర్మార్గానికి పూనుకొని ఉండరు. ఈ స్థాయికి దిగజారి ప్రచారం చేయడం చూస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకున్నట్లు అనిపిస్తున్నది. ఎన్నికల నియమాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆయన ఇంత బరితెగించే వారు కాదు. ఎన్నికల సంఘం సభ్యుల ఎంపిక ప్రక్రియను మార్చిన నాడే బీజేపీ ఎన్నికల ప్రచార సరళి ఎలా ఉండబోతుందో వెళ్లడయింది. సభ్యులను ఎంపిక చేసే కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి అత్యున్నత హోదాను మోడీ ఘోరంగా అవమానించారు. ఆ కారణంగా హోంమంత్రి అమిత్ షా ఎంపిక కమిటీలోకి వచ్చారు. తన ముందుకు వచ్చిన కేసుల్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించి నిలేసిన కొన్ని సందర్భాల్లో కేంద్రం నిర్ణయాలను రాజ్యాంగ వ్యతిరేకమంటూ కొట్టేసినందున మోడీ చీఫ్ జస్టిస్‌ను అవమానించడానికి పూనుకొన్నారన్నది స్పష్టం. ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్లుగా ఎన్నికల సంఘాన్ని తన చెప్పు చేతుల్లో ఉంచుకోవడానికి కూడా మోడీకి దాని వల్ల అవకాశం లభించింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానం పట్ల గతంలో ఏ ప్రభుత్వం ఇంత అవమానకరంగా ప్రవర్తించలేదు.

దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలర్పించిన అమరవీరుడు భగత్‌సింగ్ దాదాపు వందేళ్ల క్రితమే భారతదేశాన్ని మున్ముందు మతోన్మాదులు పాలించే అవకాశం ఉందని హెచ్చరించారు. 1928 ఆనాటి ప్రముఖ నాయకులైన సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూల ఆలోచనల మధ్య ఉన్న వైవిధ్యాన్ని వివరిస్తూ 'కీర్తి' పత్రికలో ఒక వ్యాసం రాశారు. ఆ రెండు ప్రముఖ స్రవంతులు కాక మరో ప్రమాదకర స్రవంతి కూడా దేశ రాజకీయాల్లో ఉందని హెచ్చరించారు. ఆ స్రవంతి ఆనాటికి ప్రముఖమైంది కాకపోయినా అది సృష్టించగల ప్రమాదాన్ని భగత్ సింగ్ ఆనాడే అంచనా వేసి చెప్పారు. మార్క్స్, లెనిన్‌లతో పాటు ఆనాటి ప్రపంచ ప్రఖ్యాత రచనలను, ఇటలీ, ఫ్రాన్స్, రష్యాల్లో వచ్చిన ఉద్యమాలను లోతుగా చదివిన భగత్‌సింగ్ మన దేశంలోని రాజకీయ,

ఎన్నికల సంఘం సభ్యుల ఎంపిక ప్రక్రియను మార్చిన నాడే బీజేపీ ఎన్నికల ప్రచార సరళి ఎలా ఉండబోతుందో వెల్లడయింది. సభ్యులను ఎంపిక చేసే కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి అత్యున్నత హోదాను మోడీ ఘోరంగా అవమానించారు. ఆ కారణంగా హోంమంత్రి అమిత్ షా ఎంపిక కమిటీలోకి వచ్చారు. తన ముందుకు వచ్చిన కేసుల్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించి నిలేసిన కొన్ని సందర్భాల్లో కేంద్రం నిర్ణయాలను రాజ్యాంగ వ్యతిరేకమంటూ కొట్టేసినందున మోడీ చీఫ్ జస్టిస్‌ను అవమానించడానికి పూనుకొన్నారన్నది స్పష్టం. ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్లుగా ఎన్నికల సంఘాన్ని తన చెప్పు చేతుల్లో ఉంచుకోవడానికి కూడా మోడీకి దాని వల్ల అవకాశం లభించింది.



సామాజిక స్థితిగతులపై స్పష్టమైన అంచనాలకు రాగలిగారు. భారతదేశాన్ని సుభాష్ వేదకాలం నాటి స్థితికి తీసుకెళ్లాలని భావిస్తారని, నెహ్రూ ఆధునిక దృక్పధం గలవాడని జాతీయ వాదం స్థాయిని దాటి అంతర్జాతీయ వాద సౌభ్రాతృత్వాన్ని కోరే వ్యక్తి అని అన్నారు. ఈ రెండు దృక్పధాలతో పాటు మరో దృక్పధం కూడా దేశంలో ఉందని వెల్లడించారు.

ఆనాటికి అంతగా ప్రముఖుడు గాని సాధు వాస్వానీ అనే వ్యక్తి గురించి భగత్ సింగ్ ప్రస్తావించారు. అతనికి భారత రాజకీయాల్లో ఎలాంటి ప్రత్యేక లేదు. అయినప్పటికీ భవిష్యత్తులో దేశ వ్యవహారాలను నడపవలసిన వారు ఆయన వల్ల ఆయన నడిపే 'భగతీ యువ సంఘ్' ఉద్యమం వల్ల ప్రభావితులవుతన్నారు అని భగత్ సింగ్ హెచ్చరించారు. అతని ఆలోచనలు పూర్తిగా భిన్నమైనవి. పూర్తి తిరోగామి దృక్పధం గలవి. దేవుడు జ్ఞానాన్నంతటినీ వేదాల్లో నిక్షిప్తం చేశారని ఆయన బోధనల సారాంశం. వేదాలకు మించిన అభివృద్ధి ఉండదు. ప్రపంచం ఎప్పుడూ వేదాలను మించి ముందుకెళ్లలేదు. వెళ్లదు కూడా అని అతని వాదన. నాయకులు మజ్జిని, వోల్టేర్లను తమ ఉపదేశకులుగా స్వీకరించారు. వారు లెనిన్ టాల్‌స్టాయ్ నుండి పాఠాలు నేర్చుకొన్నారు అంటూ ప్రపంచ విప్లవాలను వాస్వాని నిందించే వాడు. తన వ్యాసంలో వాస్వాని వాదనలను భగత్‌సింగ్ వివరిస్తూ భావి భారతంలో ఆయన వాదనలు ఎలాంటి ప్రమాదం సృష్టించగలవో సరిగ్గా అంచనా వేశారు. వాస్వాని భావనలు ఈనాటి దేశ రాజకీయ రంగంపై ఎలాంటి ప్రత్యక్ష ప్రభావం చూపకున్నా అవి యువకులను ప్రభావితం చేస్తాయి. ఆ యువకులే రేపటి భారతదేశ పగ్గాలు చేపట్టవచ్చు అని భగత్‌సింగ్ హెచ్చరించారు. ఆయన హెచ్చరించినట్లుగానే వాస్వాని శిష్య పరంపరలోని నరేంద్ర మోడీ నేడు దేశ ప్రధాని అయి కూర్చున్నారు. ఆయన భారతదేశ పురోగతిని కేవలం కొందరు ఆశ్రితుల పరం చేసి ప్రజలను తిరోగతిలోకి మళ్లించడానికి అతి తేలికగా అబద్ధాలు చెప్తూ మెజార్టీ ప్రజల భావాలను నియంతృత్వం నెలకొల్పగలరు.

తాను ఈ దేశానికి ప్రధాని అన్న స్పృహను గట్టున పెట్టి ఎన్నికల రంగాన్ని మతోన్మాదంతో కలుషితం చేయడానికి పూనుకున్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేయడం, ప్రత్యర్థులపై ఇడి, విజిలెన్స్, సిబిఐ, ఎన్ఐఏ ల చేత కేసులు పెట్టించడం. ఎన్నికలకు ముందు ఏకంగా ఇద్దరు ముఖ్యమంత్రులనే జైలుకు పంపడం. విచారణ లేకుండా మేధావులతో సహా అమాయకులైన దళితులను, ఆదివాసీలను ఏళ్ల తరబడిగా జైల్లో ఉంచడం. ఆదివాసీల కోసం పనిచేస్తున్న స్టాన్ స్వామి లాంటి వృద్ధుడు జైల్లో చనిపోతున్నా పట్టించుకోకపోవడం దయాబెటిక్ రోగి అయిన అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంతో ఆటాడుకోవడం వంటి దురాగతాలేన్నో మోడీ ప్రభుత్వంలో జరిగాయి, జరుగుతున్నాయి.

అదే సంవత్సరం అంటే 1928 ఏప్రిల్ 11 నుండి 13 వరకు లాహోర్‌లో జరిగిన నౌ జవాన్ భారత్ సభ సమావేశాల్లో ఆమోదం పొందటానికి, భగవతి చరణ్ వోహ్రాతో కలిసి భగత్‌సింగ్ ఒక ప్రణాళికను రాశారు. అందులో మత విశ్వాసాల వల్ల మూఢనమ్మకాలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పారు. హిందువుల్లోనే కాదు ముస్లింల్లోనూ అవి ఏ మోతాదులో ఉన్నాయో చెప్పారు. "మనదేశంలో ఎవడైనా రావిచెట్టు కొమ్మ నరికితేచాలు మా మనోభావాలకు దెబ్బ తగిలిందని హిందువులు గొడవ చేస్తారు. మోహర్రం లోని పీరుకు అంటించిన కాగితం ఒక మూలన చినిగిపోతే చాలు ముస్లింలు గొడవచేస్తారు. తమ అల్లా ఆగ్రహిస్తాడని అంటారు. జంతువులకంటే మనిషికి ప్రాధాన్యం దక్కాలి. కానీ మన భారతదేశంలో పవిత్ర జంతువుల పేర

మత ప్రమాదాన్ని వందేండ్ల క్రితమే అంచనా వేసి చెప్పిన గొప్ప దార్శనికుడు భగత్‌సింగ్. దేశంలో ఈ దుస్థితికి రావడానికి కారణం స్వాతంత్ర్య పోరాట కాలం నుంచీ రాజకీయాల్లో ఉన్న అందులోని సాంప్రదాయ వాదులు, ఆధిపత్య వర్గాలు కారణం. ఆ ఆధిపత్య వర్గాలు నేడు బీజేపీలో ఉన్నాయి. అవకాశ వాదులు బీజేపీ దేశానికి తెస్తున్న ప్రమాదాన్ని విస్మరించి తమ ప్రయోజనాల కోసం ఆ పార్టీలో చేరుతున్నారు. దోస్తీ చేస్తున్నారు. బీజేపీతో పాటు అలాంటి ఆషాడ భూతులను ఈ ఎన్నికల్లో ఓడిస్తే తప్ప భారత దేశానికి భవిష్యత్తు ఉండదు.

మనుషులు తలలు పగలగొట్టుకొని చస్తారు" అని భగత్‌సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. "మత సంబంధ మూఢనమ్మకాలు మన పురోగతి ఆటంకమని ఎన్నోసార్లు రుజువైంది. ఆ ఆటంకాలను పక్కకు నెట్టేయాలి. మనిషి స్వేచ్ఛగా ఆలోచించడానికి అడ్డుపడేవన్నీ నాశనం కావాలి. అలాంటి ఎన్నో బలహీనతలను మనం అధిగమించాల్సి ఉంది. మన దేశంలో అన్ని మతాలకు ఉన్న సంకుచిత దృక్పధం వల్ల మనల్ని విదేశీ శత్రువు దోచుకుంటున్నాడు." అని భగత్ సింగ్ ఆ ప్రణాళికలో చెప్పారు. విదేశీ శత్రువు నుండి విముక్తి సాధించడానికి అన్ని మతాల్లోనే యువజనులు విప్లవోత్సాహంతో ముందుకు రావాలని ఆయన కోరారు.

వందేండ్ల క్రితం భగత్ సింగ్ ఎలాంటి పరిస్థితిని ఊహించి హెచ్చరించారో అదే స్థితి ఈ రోజు మనకు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. విస్తృత ప్రజానీకంపై అన్ని రకాల భారం పెంచిన మోడీ ఎన్నికల ముందు కొత్త గ్యారంటీలతో ఊదరగొట్టారు. తాను ఎంత ఊదరగొట్టినా జనంలో సానుకూల స్పందన లేదని అర్థమయినట్లుంది. అన్ని హద్దులూ దాటి ముస్లింలపైకి హిందువులను రెచ్చగొట్టి ఆ ఉద్రిక్తతల మధ్య ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. తాను ఈ దేశానికి ప్రధాని అన్న స్పృహను గట్టున పెట్టి ఎన్నికల రంగాన్ని మతోన్మాదంతో కలుషితం చేయడానికి పూనుకున్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేయడం, ప్రత్యర్థులపై ఇడి, విజిలెన్స్, సిబిఐ, ఎన్ఐఏ ల చేత కేసులు పెట్టించడం. ఎన్నికలకు ముందు ఏకంగా ఇద్దరు ముఖ్యమంత్రులనే జైలుకు పంపడం. విచారణ లేకుండా మేధావులతో సహా అమాయకులైన దళితులను, ఆదివాసీలను ఏళ్ల తరబడిగా జైల్లో ఉంచడం. ఆదివాసీల కోసం పనిచేస్తున్న స్టాన్ స్వామి లాంటి వృద్ధుడు జైల్లో చనిపోతున్నా పట్టించుకోకపోవడం డయాబెటిక్ రోగి అయిన అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంతో ఆటాడుకోవడం వంటి దురాగతాలేన్నో మోడీ ప్రభుత్వంలో జరిగాయి, జరుగుతున్నాయి. 'న్యూస్ క్లిక్' డిజిటల్ చానెల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థపై ఉపా చట్టం కింద కేసు బనాయించి విచారణ పేరుతో 2021 నుంచి జైల్లో ఉంచింది. కొందరు జర్నలిస్టులు విదేశాలకు వెళ్లి తలదాచుకొన్నారు. మీడియాను తమ కబంధ హస్తాల్లోకి తీసుకొని స్వేచ్ఛను హరించారు. వృద్ధుడైన వరవరరావు కండిషనల్ బెయిల్ మీద ముంబాయి నుంచి కదలలేని స్థితిలో ఉన్నారు. మతంలోనే నిరంకుశ లక్షణం ఉంది. మతంలో హేతుబద్ధ ఆలోచనలకు అవకాశం లేదు. మతంతో పాటు నిరంకుశత్వం తప్పదు. మత ప్రమాదాన్ని వందేండ్ల క్రితమే అంచనా వేసి చెప్పిన గొప్ప దార్శనికుడు భగత్‌సింగ్. దేశంలో ఈ దుస్థితికి రావడానికి కారణం స్వాతంత్ర్య పోరాట కాలం నుంచీ రాజకీయాల్లో ఉన్న అందులోని సాంప్రదాయవాదులు, ఆధిపత్య వర్గాలు కారణం. ఆ ఆధిపత్య వర్గాలు నేడు బీజేపీలో ఉన్నాయి. అవకాశ వాదులు బీజేపీ దేశానికి తెస్తున్న ప్రమాదాన్ని విస్మరించి తమ ప్రయోజనాల కోసం ఆ పార్టీలో చేరుతున్నారు. దోస్తీ చేస్తున్నారు. బీజేపీతో పాటు అలాంటి ఆషాడ భూతులను ఈ ఎన్నికల్లో ఓడిస్తే తప్ప భారత దేశానికి భవిష్యత్తు ఉండదు. ■

మెయిల్ @ నవతెంగాణ

రాముడి విగ్రహాలకు ముసుగులు తొడగరా?

మార్క్స్,లెనిన్ విగ్రహాల్ని చూస్తే కమ్యూనిస్టు పార్టీలకు, ఇందిరా, రాజీవ్ గాంధీ విగ్రహాల్ని చూస్తే కాంగ్రెస్ పార్టీకి, ఎన్టీఆర్ విగ్రహం చూస్తే టీడీపీకి, పెరియార్,అన్నాదురై విగ్రహాల్ని చూస్తే డిఎంకే పార్టీకి, కాన్షిరామ్ విగ్రహం చూస్తే బీఎస్పీకి, వైయస్సార్ విగ్రహం చూస్తే వైఎస్సార్‌సీపీకి జనాలు ఓట్లు వేస్తారా? అలాగైతే దేశంలో బీజేపీ వాళ్లు రాముడు, కృష్ణుడు, అయ్యప్పలను హిందూ దైవంగా భావిస్తూ, ఆరాధిస్తూ వారి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఆయా దేవుళ్ల పేరుతో గుళ్లు, విగ్రహాలు నిర్మించారు. వారి పేరు మీద పెండ్లిళ్లు, జయంతి వేడుకలు జరుపుతూ వస్తున్నారు. ఇతర మత దేవుళ్లుగా ఆరాధిస్తూ ఉన్న ఏసుక్రీస్తు, అల్లాను నమ్ముకునే విశ్వాసులను, 'మీరు విదేశీయులు. మీది విదేశీ మతం. ఈ దేశం నుంచి వెళ్లిపొండి' అంటూ విద్వేష ప్రచారం చేస్తున్నారు. మరి ఈ సందర్భంలో దేవుళ్లనయితే ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు కదా. దేశంలో ప్రతి గల్లీగల్లీలో ఆయా దేవుళ్లు అయిన రాముడు, కృష్ణుడు, అయ్యప్ప, ఆంజనేయ, సాయిబాబా వంటి దేవుళ్ల విగ్రహాలు, వారి పేరు మీద గుడులు కూడా ఉన్నాయి. అలాగే రోడ్డు మీద బాబాలు, స్వాములు, పీఠాధిపతులు, ప్రవచనకర్తలు, జ్యోతిష్య పండితులు రోడ్డు మీద బహిరంగంగానే తిరుగుతూ ఉన్నారు. సమాచార, ప్రసార మాధ్యమాల్లో భక్తి ఆధ్యాత్మిక ప్రచారం చేస్తూ ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసే కార్యక్రమానికి బయలు దేరడానికి ముహూర్తం చూసుకుంటున్నారు. జాతకం చూసే వాళ్లు పూజలు, ప్రార్థనలు చేస్తున్న మహానుభావులూ ఉన్నారు. వారిపైన ఎలాంటి చర్యలు ఉండవా? మత ప్రాతిపదిక జరుగుతున్న బీజేపీ ప్రచారం చూస్తే వారు ఆరాధించే విగ్రహాలకు కూడా ముసుగులు తొడగాలి. గుడులు, గోపురాలను కూడా ఎన్నికలయ్యే వరకు మూసేయాలి. ఎన్నికల సంఘం ఈ దృష్టితో ఆలోచన చేయాలి.

- మోతుకూరి అరుణ్‌కుమార్,
99480 24789

వృద్ధిరేటు ఆరాధన నిరర్థకం

ఆధునిక కాలంలోని ఉదారవాద మేధావులలో అగ్రగణ్యులలో జాన్ స్టువర్ట్ మిల్ ఒకరు. ఆర్థికశాస్త్రం గురించి, తత్వశాస్త్రం గురించి ఆయన చాలా ఎక్కువగా రచనలు చేశాడు. జీవితపు చివరిదశలో తన భార్య హారియట్ టైలర్ మిల్ ప్రభావంతో సోషలిజం వైపు దగ్గరయ్యారు. అయితే అతడిని ఎక్కువగా ఆకర్షించింది సహకార సోషలిజం. ఏదేమైనా, ఉదారవాద మేధావులలో అగ్రగణ్యుడిగా అతడిని పరిగణిస్తారు.


ప్రభాత్ పట్నాయక్

మిల్ కాలం నాటి ఆర్థికవేత్తలను ఒక భయం వెంటాడుతూ వుండేది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక దశలో అనివార్యంగా ఉత్పత్తిలో వృద్ధి నిలిచి పోయి, అదే స్థాయిలో ఉత్పత్తి కొనసాగుతుంది అన్నదే వారి భయం. దానివలన అదనంగా పెట్టుబడి పోగుబడదు. అయితే మిల్ మాత్రం అటువంటి ఎదుగూ బొదుగూ లేని దశ గురించి పెద్ద ఆసక్తి చూపలేదు. దానికన్నా ఆర్థికవేత్తలు పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆదాయాలను మరింత మెరుగుగా పంపిణీ చేయ డం మీద, కార్మికులకు ముట్టే ప్రతిఫలాన్ని అంతకంతకూ పెంచడం మీద దృష్టి పెట్టడం ప్రయోజనకరం అని అతడు సూచించాడు. దానిని పక్కనబెట్టి నిరంతరం ఉత్పత్తిలో వృద్ధి కొనసాగించడం మీదనే కేంద్రీకరించడం వలన ఉపయోగం ఉండదని భావించాడు.

ఆనాటి ఉదారవాద ఆర్థికవేత్తల వైఖరితో పోల్చితే అందుకు పూర్తి భిన్నంగా నేటి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలు, భారతదేశంతో సహా వివిధ జాతీయ ప్రభుత్వాలు జీడీపీ వృద్ధిరేటు మీదనే దృష్టిని కేంద్రీ కరిస్తున్నాయి. ఒకపక్క పేదరికం వేగంగా పెరుగుతోందని అనుభవాలు తెలుపుతున్నా, ఆదాయాల పున:పంపిణీ గురించి కాని, వేతనాల పెంపుదల గురించి కాని ఆనాటి ఉదారవాద ఆర్థికవేత్తలు చేసిన సూచనలను కూడా ఏమాత్రమూ పట్టించుకోడం లేదు. ఒకప్పుడు మన వంటి దేశాలలో నిరుద్యోగాన్ని, పేదరికాన్ని తగ్గించడానికి అధిక వృద్ధిరేటు సాధించడం అవసరం అన్న అభిప్రాయం ఉండేది. ఉత్పత్తిలో పెరుగుదల సాధించడానికి, కార్మికుల వేతనాలను పెంచడానికి నడుమ ఎటువంటి ఘర్షణా లేదని భావించేవారు. అధిక వృద్ధిరేటు సాధిస్తే, అది ఉపాధి అవకాశాలు పెరగడానికి దారి తీస్తుందని, దానివలన నిరుద్యోగ సైన్యం తగ్గడమే గాక, కార్మికుల అవసరం పెరుగుతుందని, దాని ఫలితంగా కార్మికుల వేతనాలను కూడా పెంచవలసి వస్తుందని భావించేవారు.

అయితే ఈ అభిప్రాయంలో పస లేదు. ఉత్పత్తి వృద్ధిరేటు పెరడం అనేది మాత్రమే చూస్తే సరిపోదు. ఆ వృద్ధి స్వభావం ఏమిటన్నది కూడా చూడాలి. ఏ సరుకుల ఉత్పత్తిలో వృద్ధి ఉంది, ఏ రంగాలలో వృద్ధి ఉంది, ఏ వర్గాల డిమాండ్‌కు అనుగుణంగా ఆ వృద్ధి ఉంది అన్నది కూడా చూడాలి. ఒకవేళ వ్యవసాయం, చిన్న ఉత్పత్తుల రంగం వంటి రంగాలలో వృద్ధి గనుక జరిగితే అది గణనీయంగా ఉపాధి అవకాశాలను పెంచుతుంది. కాని నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం, చిన్న ఉత్పత్తుల రంగం నిరంతరం సంక్షోభంలోనే కొట్టు మిట్టాడుతూ వుంటాయి. అంతే కాదు. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, దేశంలో ఆర్థిక మిగులు మీద బతికేవారి (సంపన్నులు) వినిమయ అవసరాలకు అనుగుణంగా వృద్ధి ఎక్కువగా ఉంటుంది. ఈ రంగాలలో ఉపాధి కల్పనకు అవకాశాలు తక్కువగా ఉంటాయి. పైగా నిరంతరం కొత్త కొత్త మోడల్స్ మార్కెట్ లోకి దిగుతూ, కొత్త టెక్నాలజీని వాడుతున్నందు వలన ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతూపోతాయి. అంటే నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలో జీడీపీ వృద్ధిరేటు అధికంగా ఉన్నా, ఉపాధి అవకాశాలలో పెరుగుదల స్వల్పం గానే ఉంటుంది. ఒక్కోసారి ఉత్పత్తి పెరుగుదలలో స్వల్ప శాతం మేరకు కూడా ఉపాధి అవకాశాలు పెరగవు. దీనినే మనం ఉపాధి రహిత అభివృద్ధి అంటాం.

ఇంకోవైపు జనాభా పెరుగుతూ వుంటుంది. దానితోబాటు కార్మికజనం సంఖ్య పెరిగిపోతూ వుంటుంది. అందుచేత నయా ఉదారవాద వ్యవస్థలో వృద్ధి రేటు ఎక్కువగా ఉన్నా, దానివలన కలిగే అదనపు ఉపాధి అవకాశాలు అత్యల్పంగా ఉండడంతో ఉన్న ఉద్యోగాల సంఖ్యతో పోల్చినప్పుడు నిరుద్యోగుల సంఖ్య సాపేక్షంగా తగ్గకపోగా మరింత పెరిగిపోతుంది. దాని ఫలితంగా పని చేస్తున్న కార్మికుల వేతనాలు సైతం పెరగకపోగా తగ్గడం మొదలౌతుంది. ఆ విధంగా కార్మికవర్గం మరింత పేదరికంలోకి దిగజారిపోతుంది.

ప్రస్తుతం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో జరుగుతున్నదిదే. ప్రపంచంలోనే అతి వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఉందని చెప్పుకుంటున్నాం. కాని అదే సమయంలో మన దేశంలో పేదరికంలో మగ్గి పోతున్న వారి సంఖ్య కూడా



ప్రపంచంలోనే అతి వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఉందని చెప్పుకుంటున్నాం. కాని అదే సమయంలో మన దేశంలో పేదరికంలో మగ్గి పోతున్న వారి సంఖ్య కూడా పెరిగిపోతోంది. మరీ ముఖ్యంగా, మోడీ హయాంలో పేదరికం మరింత ఎక్కువగా పెరిగిపోతోంది. మోడీ అనుసరించే విధానాలకి నయా ఉదారవాద విధానాలే మొత్తంగా సంక్షోభంలో పడడం తోడైంది. ఇటువంటి సమయంలో కూడా ప్రభుత్వాలు ఇంకా వృద్ధిరేటు పెంచడం గురించే ఎందుకు పాకు లాడుతున్నాయి? సంపద వ్యత్యాసాలను తగ్గించడం గురించి, వేతనాల వాటా పెంచడం గురించి మిల్ వంటి ఆర్థికవేత్తలు సూచించిన దానిని ఎందుకు పట్టించుకోవడం లేదు?

పెరిగిపోతోంది. మరీ ముఖ్యంగా, మోడీ హయాంలో పేదరికం మరింత ఎక్కువగా పెరిగిపోతోంది. మోడీ అనుసరించే విధానాలకి నయా ఉదారవాద విధానాలే మొత్తంగా సంక్షోభంలో పడడం తోడైంది. ఇటువంటి సమయంలో కూడా ప్రభుత్వాలు ఇంకా వృద్ధిరేటు పెంచడం గురించే ఎందుకు పాకు లాడుతున్నాయి? సంపద వ్యత్యాసాలను తగ్గించడం గురించి, వేతనాల వాటా పెంచడం గురించి మిల్ వంటి ఆర్థికవేత్తలు సూచించిన దానిని ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇది మొదటి ప్రశ్న. పేదరికం పెరుగుతున్న కొద్దీ దేశంలో స్థూల డిమాండ్ తగ్గిపోతున్నది. అటువంటప్పుడు వృద్ధిరేటును కొనసాగించడం ఏవిధంగా సాధ్య పడుతుంది? ఇది రెండో ప్రశ్న.

మొదటి ప్రశ్నకు సమాధానం తేలికే. నయా ఉదారవాదం మిల్ వంటి ఆర్థికవేత్తలు చెప్పిన సూచనలను అంగీకరించదు. నయా ఉదారవాద వ్యవస్థలో సరుకుల, సేవల సంచారం, పెట్టుబడి సంచారం ఎటువంటి ఆంక్షలూ లేకుండా దేశాల ఎల్లలు దాటి యథేచ్ఛగా సాగిపోతూ వుంటాయి. దీని పర్యవసానంగా ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం జోక్యం చేసుకునే తీరులో మార్పు వస్తుంది. అంతవరకూ ప్రభుత్వ జోక్యంతో కార్మికులకు ఆదాయాలు వున్న దాంట్లో కాస్త మెరుగ్గా పొందే అవకాశం ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం కార్మికుల తరఫున ఏవిధంగా జోక్యం కల్పించుకున్నా దానిని నయా ఉదారవాదం అంగీకరించదు. అందుచేత ప్రభుత్వం ఇప్పుడు వృద్ధిరేటును పెంచడం గురించే మాట్లాడుతూ వుంటుంది. ఆ సాకుతో కార్పొరేట్ల ప్రయోజనాలను నెరవేర్చే తన చర్యలను సమర్థించుకోవచ్చు. మరోపక్క వృద్ధిరేటు పెరిగితే ఆటోమేటిక్‌గా ఉపాధి అవకాశాలు పెరిగిపోతాయన్న భ్రమను కూడా ప్రచారంలో పెడుతుంది. ఈ వాదన వాస్తవమా కాదా అన్నది నయా ఉదారవాద వ్యవస్థకు అనవసరం. దానితో నిమిత్తం లేకుండా ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్, మన ప్రభుత్వం వంటి నయా ఉదారవాద ప్రభుత్వాలు ప్రచారం చేసే ఆర్థిక సిద్ధాంతం ఇది.

ఇక రెండో ప్రశ్న: అసమానతలు, పేదరికం పెరిగిపోతే దాని ప్రభావం తప్పకుండా జీడీపీ వృద్ధిరేటు మీద పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా నేడు నయా ఉదారవాదం సంక్షోభంలో పడింది ఇందుకే. దీనివల్లనే ఇప్పుడు వాళ్ళకి దిక్కు తోచడం లేదు. ఎలా బయటపడాలో తెలియడం లేదు. డిమాండ్‌లో పెరుగుదల నిలిచిపోవడంతో అది అధికోత్పత్తికి దారితీసింది. ఇదే పరిస్థితి భారతదేశంలో కూడా నెలకొని వుంది.

మాజీ ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్. అశోకా మోడీ, ప్రణబ్ సేన్ (ఇతడు మాజీ ప్రధాన గణాంకాధికారి) వంటి అనేకమంది నిపుణులు మన దేశ వృద్ధిరేటును అతిగా అంచనా వేస్తున్నారన్న సంగతిని అంగీకరిస్తున్నారు. ఎందుకు ఆ విధంగా అతి అంచనాలు వేయడం జరుగుతోందన్న విషయంపై వీరంతా తలా ఒక కారణం చూపిస్తున్నారు.వాటి మాటెలాగున్నా అతి అంచనా వేయడం జరుగు తోందని మాత్రం అందరూ అంగీకరిస్తున్నారు. ఉన్న వృద్ధి రేటుకన్నా ఎంత ఎక్కువగా ఈ అంచనాలు ఉంటున్నాయి అన్నది ఇక్కడ ప్రశ్న. వీరిలో కొందరు వున్న వృద్ధి కన్నా సుమారు 2 శాతం అదనంగా వృద్ధి ఉన్నట్టు చూపిస్తున్నారంటూ చెప్తున్నారు. వీరంటున్నదానిని బట్టి చూసినా ఇప్పటి వృద్ధిరేటు నయా ఉదారవాద పూర్వపు దశలోని వృద్ధిరేటు కన్నా పెద్ద ఎక్కువేమీ కాదు. దాని గురించి చెప్పుకోడానికేమీ లేదు.

ఇక్కడ ఏ స్థాయిలో వృద్ధిరేటు ఉంది అన్న అంశం కన్నా, వృద్ధిరేటు పెరుగుదల వేగం తగ్గుతున్నది ఏ రేటులో ఉంది అన్నదే ప్రధానాంశం. అధికారిక గణాంకాలను బట్టి చూద్దాం. 2001-2012 మధ్య కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ స్థూల విలువ ఏడాదికి 6.7 శాతం చొప్పున పెరుగుదల నమోదు చేసింది. 2012-2019 మధ్య కాలంలో (అంటే కోవిడ్ మహమ్మారి ప్రభావం పడే ముందు వరకూ) ఈ పెరుగుదల రేటు 5.4కి పడిపోయింది. కోవిడ్ ప్రభావం నుండి ఆర్థిక వ్యవస్థ కోలుకున్న అనంతరం, అంటే 2022-23 నాటికి ఈ వృద్ధిరేటు ఇంకా 5.4 శాతమే వుంది. అంటే ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్నది.

ఈ మాంద్యం ఆశ్చర్యం కలిగించేదేమీ కాదు. ఆదాయాల అసమానతలు పెరిగిపోతూ, మిగులులో కార్మికుల వాటా తగ్గిపోతూ వున్నప్పుడు దేశంలో స్థూల డిమాండ్ పడిపోతుంది. పెట్టుబడిదారుల దగ్గరకు చేరిన అదనపు సంపదను వాళ్లు మళ్లీ పెట్టుబడి పెట్టి సంపద వృద్ధికి తోడ్పడతారు అని ఆశించడం ఇప్పటి పరిస్థితుల్లో అవాస్తవికమే ఔతుంది. సరుకులకు డిమాండ్ తగినంత పెరుగుతున్నప్పుడే ఏ పెట్టుబడిదారుడైనా అదనంగా పెట్టుబడులు పెట్టడానికి సిద్ధపడతాడు. లేదా ప్రభుత్వం జోక్యం కల్పించుకుని అదనంగా వ్యయం చేయడానికి సిద్ధపడాలి. నయా ఉదారవాద వ్యవస్థ ప్రభుత్వ జోక్యాన్ని అనుమతించదు. పేదరికం పెరుగుతున్నకొద్దీ అదనపు డిమాండ్ తగ్గుతుందే తప్ప పెరగదు. అందుచేత కార్పొరేట్లు దేశ ఆర్థిక వృద్ధిరేటు వేగాన్ని పెంచే సాధనాలుగా వ్యవహరిస్తారు అని చేసే వాదన కొరగానిది. అందుచేత జీడీపీ వృద్ధిరేటు పట్ల ఆరాధన కలిగివుండడం వలన అది నయా ఉదారవాద వ్యవస్థలో పేదరికం పెరుగుదలనేమీ అరికట్టలేదు. కనీసం వున్న వృద్ధి రేటునైనా పడిపోకుండా నిలబెట్టనూ లేదు.

(స్వేచ్ఛానుసరణ)

సీపీఐ(ఎం) వెంటే మేమంతా..

(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆటపాటలతో ఆదరించి ఆశీర్వదించారు. తమ వెంట మేముంటామని ఆయనతో కలిసి ఊరంతా కలియతిరిగారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి జహంగీర్ ప్రజల సాధకబాధకాలు తెలుసుకుని.. ఎన్నికల్లో తమను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా జహంగీర్ మాట్లాడారు.

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా. ఓటేసి పార్లమెంట్‌కు పంపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. 30 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తున్నానన్నారు. ఈ ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపిస్తే పార్లమెంటులో కొట్లాడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తులు కాదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల బచ్చన్నపేట ప్రాంతానికి నేటికీ సాగునీరు అందక.. భూగర్భ జలాలు అడుగంటిపోయి వేలాది ఎకరాల పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. జనగామ ప్రాంతానికి పరిశ్రమలు లేక నిరుద్యోగ సమస్య పెరిగిందని, ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లి కూలి పనులు చేస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం)కు అవకాశం ఇస్తే.. జనగామ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. వ్యవసాయ మార్కెట్లో మధ్య దళారీల దోపిడీని అరికట్టడంలో, పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇప్పించడంలో కీలకపాత్ర పోషించింది సీపీఐ(ఎం) అని తెలిపారు. తమకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతానన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో అనావృష్టి, వడగళ్ల వర్షంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ 15 రోజులు మూతపడితే.. సీపీఐ(ఎం) పెద్ద ఎత్తున ఆందోళన చేసి పంటల కొనుగోళ్లు చేయించిందన్నారు. మద్దతు ధర కల్పించి రైతుల పంటలు ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా పోరాటం చేసి విజయం సాధించింది సీపీఐ(ఎం) అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి కూపంలో కూరుకుపోయిందన్నారు. డబ్బుల సంచులతో వస్తున్న బూర్జువా పార్టీల అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పి.. నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న తమను గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.. జనగామ ప్రాంతంలో తమ పార్టీ పోరాటాల ఫలితంగా ఇండ్ల స్థలాలు, భూములు సాధించామని, నేడు ఆ ఫలితాలను ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు. నిజాయితీగా నికరంగా అవినీతికి తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న జహంగీర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని పిలుపునిచ్చారు. జనగామ ప్రాంత ప్రజలకు ఎర్రజెండా పరిపాలన సుపరిచితమని, గతంలో సీపీఐ(ఎం)ను ఆదరించి గెలిపించిన చరిత్ర జనగామ ప్రాంత ప్రజలకు ఉందని వివరించారు. జనగామ ప్రాంత ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇవి అహల్య, సాంబరాజు యాదగిరి, నాయకులు విజేందర్, జోగు ప్రకాష్, బొట్ల శేఖర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు యాటల సోమన్న తదితరులు పాల్గొన్నారు.


దానం నామినేషన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



నవతెలంగాణ-అంబర్‌పేట్

సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ కార్యక్రమానికి బుధవారం అంబర్‌పేట్ నియోజకవర్గ, నల్లకుంట డివిజన్ మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్ ఆధ్వర్యంలో వెయ్యి మందికిపైగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులతో కలిసి తిలక్‌నగర్ రైల్వే బ్రిడ్జి నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెళ్లారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు, పెద్దలు వీ. హనుమంతారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ భగవాన్, ఎం రాజ్ గౌడ్, జిల్లా వెంకటేష్, ఆర్ రవికుమార్, డి రమేష్, లాలయ్య గౌడ్, అనిల్ కుమార్, డి రాజు, పప్పీ,తరుణ్, నర్సింగ రావు గౌడ్, ఎస్ లక్ష్మి, విజయలక్ష్మి, వరలక్ష్మి, అనిత, కవిత, ప్రమీల, పద్మ, రత్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

టెంప్టేషన్స్‌లో రోబోటిక్స్ వడ్డింపు



విజయవాడ : నగరంలోని ప్రముఖ రెస్టారెంట్ టెంప్టేషన్స్‌లో వినూత్నంగా రోబోటిక్స్ సేవలను ప్రవేశపెడుతున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. భోజనప్రియుల డైనింగ్ అనుభవాన్ని మరింత మెరుపర్చనున్నట్లు పేర్కొంది. రుచికరమైన వంటకాలు, చల్లని ఆతిథ్యం, ఆవిష్కరణ పట్ల తమ నిబద్ధతలో భాగంగా అత్యాధునిక రోబోటిక్స్‌ని పరిచయం చేస్తోన్నట్లు తెలిపింది. తమ ఈ రోబో ఫుడ్ సర్వీసుతో పాటు క్లీనింగ్, ఫీడ్‌బ్యాక్‌ను తీసుకుంటుందని నిర్వాహకులు వెల్లడించారు. తమ ఈ కొత్త రోబోటిక్ సేవలను పరిశీలనలో భాగంగా తొలుత ఏప్రిల్ 26 నుంచి అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. విందులను సమర్థవంతంగా అందించడంలో సాంప్రదాయ పద్ధతులకు రోబోటిక్ ప్రత్యామ్నాయం కాదని.. కానీ భోజన ప్రియులకు మరింత మెరుగైన సేవల పెంపుదలకు దోహదం ఇది చేయనుందని నిర్వాహకులు తెలిపారు.

అధికధరలు, నిరుద్యోగం, అవినీతిపై గుర్రుగా ప్రజలు

అందుకే బీజేపీ నేతల విద్వేషపూరిత వ్యాఖ్యలు

- మతోద్వేషం, రెచ్చగొట్టే మాటలతో లబ్దిపొందే యత్నం
- మోడీ, బీజేపీ నేతల ప్రసంగాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఈసీ : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ పదేండ్ల పాలనలో దేశంలో పెరిగిన అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతిపై ప్రజలు గుర్రుగా ఉన్నారనీ సీఎస్‌డీఎస్ లోక్‌నీతి సర్వే తేల్చిచెప్పడంతో బీజేపీ మతోద్వేషాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఆర్. అరుణ్‌కుమార్ అన్నారు. అందుకే విద్వేష పూరిత ప్రసంగాల తీవ్రతను మోడీ, మిగతా బీజేపీ నేతలు పెంచారని విమర్శించారు. దీనిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేని స్థితిలో ఈసీ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సంస్థ చేపట్టిన సర్వేలో 62 శాతం మంది నిరుద్యోగ సమస్యనే ప్రధానంగా ఎత్తి చూపారన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వెబినార్ నిర్వహించారు. దీనికి సమన్వయ కర్తగా ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. పదేండ్ల కాలంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను సృష్టిస్తామనే హామీని మోడీ నెరవేర్చలేకపోయారని విమర్శించారు. 71 శాతం మంది ప్రజలు అధిక ధరలతో సతమతమవుతున్నామని చెప్పారన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వమే కీలక కారణమని ప్రజలు ఎత్తిచూపుతున్న అంశాన్నీ ప్రస్తావించారు. దేశంలో తాము అధికారంలో వస్తే అవినీతి లేకుండా చేస్తామని 2014లో మోడీ చెప్పిన మాటల్ని ఎత్తిచూపారు. దేశంలో పదేండ్ల కాలంలో అవినీతి తీవ్రస్థాయిలో పెరిగిందని 55 శాతం ప్రజలు నొక్కి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ పథకం ద్వారా బీజేపీ లాభపడిందనీ, తమ లాభాల కంటే 300, 400 శాతం అధికంగా కంపెనీలు నిధులను ఎలా ఇచ్చాయనేది నేడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నదని అన్నారు. దీనికి ఈడీ, సీబీఐ, ఐటీలను మోడీ సర్కారు ప్రధాన అస్త్రాలుగా మార్చుకున్నదనే విమర్శలూ వస్తున్నాయన్నారు. ఈ మూడు అంశాలపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలోనే వాస్తవ పరిస్థితులను కప్పిపుచ్చుకునేందుకు ప్రధాని మోడీ, బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లో మాదిరిగానే ఎన్నికల కన్సల్టెన్సీ, కార్పొరేట్ సంస్థలు ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. పైమూడు విషయాల పైనా, అభివృద్ధిపైనా ఎన్నికలకు వెళ్తే గెలవలేమనే స్పష్టత బీజేపీకి వచ్చిందన్నారు. అందుకే. ప్రజల మధ్య ఐక్యతను దెబ్బకొట్టేలా సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే సున్నిత అంశాలపై బీజేపీ నేతలు ఫోకస్ పెట్టారన్నారు. ఏడు విడతల్లో జరగనున్న ఎన్నికల్లో ఒక్కో విడతకు ఒక్కో అంశాన్ని ఎత్తుకుని బీజేపీ ముందుకెళ్తున్నదని చెప్పారు. తొలివిడతలో తమిళనాడు, కేరళ ప్రాంతాల్లో ఎన్నికలు జరిగిన నేపథ్యంలో కచ్చదీవులను ప్రధాన ఎజెండాగా ప్రచారం చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఉత్తరభారతంలో ఎన్నికలు ప్రారంభమయ్యాయనీ, దానికి తగ్గట్టు ప్రచారాన్ని మార్చుకున్నారని విమర్శించారు. రామమందిర నిర్మాణం, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, హిందూ మతాన్ని ద్వేషించే పార్టీలు, రాముడిని ద్వేషించే పార్టీలు అంటూ మతాన్ని రాజకీయంగా వాడుకుంటున్న తీరును వివరించారు. బీజేపీ నేతలు తెలివిగా ఎక్కడ కూడా ప్రజల సమస్యలు, బాధల గురించి ప్రస్తావన రాకుండా ముందుకెళ్తున్నారన్నారు. ప్రజల్ని రెచ్చగొట్టే ఇలాంటి వ్యాఖ్యలు, ఆర్పీ యాక్టు దుర్వినియోగంపై సీపీఐ(ఎం) ఫిర్యాదు చేసినా, 200 మందికిపైగా మేధావులు, సామాజికవేత్తలు ఈసీకి లేఖ రాసినా ఈసీ పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి ప్రసంగాలపై సీపీఐ(ఎం) తరపున ఢిల్లీలోని ఓ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలుకు ప్రయత్నిస్తే పోలీసులు కూడా తిరస్కరించడం దుర్మార్గమన్నారు. దీనిపై పోలీసు కమిషనర్‌కు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారని చెప్పారు. మోడీ అనుయాయులతో ఈసీ నిండిపోయిందనీ, అందుకే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యాపార సంబంధాల విషయంలో వ్యాపారిపై కొంత మంది వ్యక్తులు దాడి చేసినా దాన్ని హనుమాన్ చాలీసా చదువుతుంటే దాడి చేశారని బీజేపీ అసత్య ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ప్రచారంలో అసత్యాలు చెప్పొద్దనీ, మతాన్ని ఉపయోగించుకోవద్దని స్పష్టంగా ఉన్నా ఈసీ ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. బీజేపీ 400 సీట్ల నినాదం వెనుక రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను ఎత్తివేయాలనే కుట్ర దాగి ఉందన్నారు. బీజేపీకి దళితులు, గిరిజనులు, బీసీలు దూరమవుతున్నారనే గుర్తించి హిందూవులను రెచ్చగొట్టేలా ముస్లింల నుంచి మనకు ప్రమాదం రాబోతున్నదనే ప్రచారాన్ని మోడీ మొదలుపెట్టారని విమర్శించారు. బీజేపీ అసలు నైజాన్నీ, ఈసీ తీరును ప్రజల ముందు ఎండగట్టాలనీ, ప్రజల్ని చైతన్యపరిచి వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



కవిత బెయిల్‌పై తీర్పు రిజర్వ్

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించింది. ముడుపులు తీసుకొని పాత పాలసీలో 5 శాతంగా ఉన్న కమీషన్‌ను 12 శాతానికి పెంచారని వివరించింది. ఈ స్కాం ద్వారా హోల్‌సెల్ వ్యాపారంలో దాదాపు రూ. 338 కోట్ల అక్రమ లాభాలు గడించగా, లిక్కర్ వ్యాపారంలో మేజర్ హోల్‌సెల్లర్‌గా ఉన్న ఇండో స్పిరిట్స్ కంపెనీ రూ.192 కోట్లు లాభం పొందిందన్నారు. ఈ కంపెనీలో కవిత భాగస్వామిగా ఉన్నారని, ఆమె తరపు అరుణ్ రామచంద్ర పిళ్లై ప్రాక్సీగా వ్యవహరించినట్లు నివేదించారు. లిక్కర్ స్కాంతో ప్రజలకు, ప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వివరించారు. ఆప్ నేతలు విజయ్ నాయర్, మనీష్ సిసోడియా ద్వారా కవిత అనుచరులు బుచ్చిబాబు, అరుణ్ రామచంద్రన్ పిళ్లై వ్యవహారాన్ని నడిపారని తెలిపారు. విజయ్ నాయర్ మద్యం వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేసులో ఈడీ వాదనలతో ఏకీభవించిన ట్రయల్ కోర్టు, ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టులు... ఇప్పటికే మనీష్ సిసోడియా, విజయ్ నాయర్, ఇతర సహ నిందితుల బెయిల్ పిటిషన్లు తిరస్కరించినట్లు వివరించారు.

బుచ్చిబాబు లైజెనింగ్ చేశారు

సౌత్ గ్రూప్‌లో కవిత తరపున ఆమె మాజీ సీఏ గోరంట్ల బుచ్చిబాబు లిక్కర్ వ్యాపారాన్ని లైజెనింగ్ చేశారని హుస్సేన్ ఆరోపించారు. కవితకు 33 శాతం వాటాకోసం బుచ్చిబాబు పనిచేసినట్లు తెలిపారు. బుచ్చిబాబు, మాగుంట రాఘవ వాట్సాప్ చాట్స్‌లో సాక్ష్యాధారాలు దొరినట్లు వెల్లడించారు. అనంతరం అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ సాక్ష్యాలను ధ్రువీకరించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ముడుపుల ద్వారా ఇండో స్పిరిట్స్ కంపెనీలో కవిత లబ్దిపొందారని స్టేట్మెంట్ ఇచ్చారన్నారు. రాఘవ తన సిబ్బంది గోపీకుమార్‌తో రెండు విడతలుగా రూ.25 కోట్లను బుచ్చిబాబు, అభిషేక్ బోయినపల్లికి ఇచ్చినట్లు అందులో పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే లిక్కర్ వ్యాపారంలో భాగం కావాలని శరత్ చంద్రారెడ్డిని అరుణ్ రామచంద్రన్ పిళ్లై సంప్రదించారన్నారు. పిళ్లై సలహాతో శరత్ చంద్రారెడ్డి హైదరాబాద్‌లో కవితను కలిసినట్లు తెలిపారు. లిక్కర్ స్కాంలో అనుకూల మార్పుల కోసం రూ.100 కోట్లు ఇవ్వాలని కేజ్రీవాల్ అడిగినట్లుగా శరత్ చంద్రారెడ్డికి కవిత వివరించారని వాదించారు. రూ.100 కోట్లలో కొంత మొత్తాన్ని ఇచ్చేందుకు శరత్ చంద్రారెడ్డి ముందుకు వచ్చారని ఆధారాలను చూపారు.

ఆ విషయం మాకు అనవసరం

ఎవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు, ఎవరు ఏ పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చారనేది ఈ కేసులో అనవసరమని ఈడీ స్పష్టం చేసింది. అయితే కోర్టు అనుమతితోనే నిందితులు అప్రూవర్లుగా మారారని హుస్సేన్ వాదించారు. అప్రూవర్లను ప్రలోభపెట్టారని అనుమానించడం అంటే, కోర్టు నిర్ణయాన్ని తప్పుపట్టడమే అన్నారు. కవితకు నోటీసులు ఇచ్చాకే అరుణ్ పిళ్లై తాను ఇచ్చిన స్టేట్మెంట్స్ వెనక్కి తీసుకున్నారని నొక్కి చెప్పారు. కవిత ఒత్తిడితోనే అరుణ్ రామచంద్రన్ పిళ్లై వెనుకడుగు వేశారని ఆరోపించారు. అంతేకాక కవిత, కేజ్రీవాల్, మనీష్ సిసోడియా మధ్య అవగాహన ఉందని బుచ్చిబాబు స్టేట్మెంట్ ఇచ్చారు. విజయ్ నాయర్‌తో కలిసి లిక్కర్ పాలసీ తయారు చేశారు. డ్రాఫ్ట్ లిక్కర్ పాలసీ వీళ్ల దగ్గరకు వచ్చిందన్నారు. ఈ కాపీని విజయ్ నాయర్ బుచ్చిబాబుకి పంపించారని, ఫైనల్‌గా కవిత చెప్పిన అంశాలే లిక్కర్ స్కాంలో పొందుపరిచారని వివరించారు. అలా సౌత్ గ్రూప్ ద్వారా ఇండో స్పిరిట్‌లో అరుణ్ పిళ్లై ద్వారా కవిత లిక్కర్ వ్యాపారంలో భాగమయ్యారని ఆరోపించారు.

కవిత మేనల్లుడిని ఉద్యోగిగా పెట్టారు

కవిత తన మేనల్లుడు మేకా శ్రీ శరన్‌ను ఇండో స్పిరిట్‌లో ఉద్యోగిగా పెట్టారని ఈడీ ఆరోపించింది. ఒక్కరోజు ఉద్యోగానికి హాజరుకాకపోయిన నెలకు రూ.లక్ష జీతం చెల్లించినట్లు తెలిపింది. అయితే ఈ కేసు విచారణ సందర్భంగా ఆయనను విచారణకు పిలిస్తే... 7,8 రోజుల పాటు హాజరు కాలేదని పేర్కొంది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరబిందో కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి అమాయకుడు కాదని, ఈ వ్యాపారంలో ఆయన ప్రధాన లబ్దిదారుడని ఈడీ పేర్కొంది. ఈ స్కాంలో రూపకల్పనతో ఆయన ఐదు రిటైల్ జోన్లు పొందారని తెలిపింది. మధ్యలో కవిత తరపు న్యాయవాది రాణా జోక్యం చేసుకొని బుచ్చిబాబు లైజెనింగ్ చేస్తే, ఆయనను ఎందుకు ఈడీ అరెస్ట్ చేయలేదని వాదించారు. దీనికి బదులిస్తూ... బుచ్చిబాబును సీబీఐ అరెస్టు చేసిందని ఈడీ తరపు హుస్సేన్ వివరించారు. జ్యుడీషియల్ కస్టడీలోనే బుచ్చిబాబును జైలు సూపరింటెండెంట్ సమక్షంలో విచారించి స్టేట్మెంట్ రికార్డ్ చేసినట్లు తెలిపారు.

అప్రూవర్లను బెదిరిస్తున్నారు

ఈ కేసులో అప్రూవర్‌గా మారిన సహ నిందితులను తమ వాంగ్మూలాలను వెనక్కి తీసుకోవాలని కవిత బెదిరిస్తున్నారని ఈడీ ఆరోపించింది. సాక్ష్యాలను ధ్వంసం చేశారు, సాక్ష్యులను బెదిరించారని ఆరోపిస్తూ... తన సుదీర్ఘ వాదనలను ముగించింది. అయితే కవిత తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. దాదాపు మూడు రోజులుగా ఈడీ వాదనలు కొనసాగించడంపై అభ్యంతరం తెలిపారు. తాము తన వాదనలను లిఖితపూర్వకంగా రిజాయిండర్ రూపంలో కోర్టుకు సమర్పిస్తామని చెప్పారు. దీంతో ఇరువైపు వాదనలు ముగిస్తున్నట్లు స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా వెల్లడించారు. ఈ బెయిల్ పిటిషన్ పై తీర్పును మే 6కు రిజర్వ్ చేశారు.

విదేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వండి

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అప్రూవర్ గా మారిన కవిత మాజీ సిఏ గోరంట్ల బుచ్చిబాబు ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. తాను విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో అప్లికేషన్ దాఖలు చేశారు. దీనిపై తర్వలో న్యాయస్థానం ఉత్తర్వులు వెలువరించనుంది.

టెస్లాలో ఆరు వేల మందిపై వేటు

న్యూయార్క్ : ఎలన్ మస్క్‌కు చెందిన టెస్లా తన టెక్సాస్, కాలిఫోర్నియాలోని సుమారు 6,020 మంది ఉద్యోగులను తొలగించనుంది. ఆర్థిక మాంద్యం భయాందోళనల నేపథ్యంలో పొదుపు చర్యలకు దిగినట్టు తెలుస్తోంది. వాహన విక్రయాలు తగ్గుముఖం పడుతుండటం, ఎలక్ట్రిక్ వాహనాలకు మార్కెట్‌లో పెరిగిన పోటీ కారణంగా కంపెనీపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది.

కవిత నిర్దోషి అయితే బెయిల్ ఎందుకు రాలేదు?

- తెలంగాణలోదోచుకున్నది చాలదన్నట్టు ఢిల్లీలో దోపిడీ : కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మద్యం కుంభకోణం విషయంలో కవిత నిర్దోషి అయితే బెయిల్ ఎందుకు రాలేదని కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రశ్నించారు. తెలంగాణలో దోచుకున్నది చాలదన్నట్టుగా ఢిల్లీలో దోపిడీకి కవిత తెగబడ్డారని విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్‌గాంధీ వయనాడ్‌లో ఓడిపోబోతున్నారని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో తమ పార్టీ మహిళా నేత చేతిలో రాహుల్‌గాంధీ ఓడారనీ, ఇప్పుడు హైదరాబాద్‌లోనూ అసదుద్దీన్ ఓవైసీ తమ మహిళా అభ్యర్థి చేతిలో ఓడిపోవటం ఖాయమని చెప్పారు. ఓవైసీ బ్రదర్స్ వ్యాఖ్యలపై రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ భారత రత్న ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రిజర్వేషన్లపై బిల్లు ఎందుకు పెట్టలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తో సహా నిందితులంతా జైలుకెళ్లారని చెప్పారు. రాహుల్ గాంధీ, ఓవైసి ఇద్దరూ ఔరంగజేబు స్కూల్ కు చెందిన వారేనని విమర్శించారు. కర్నాటకలో సొంత పార్టీ కార్పొరేటర్ అయిన ఓ ఆడబిడ్డకు న్యాయం చేయలేని రాహుల్ గాంధీ సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసే పార్టీలతో కాంగ్రెస్ జత కట్టిందని ఆరోపించారు. అవినీతికరమైన ఆ పార్టీ చేతిలో దేశాన్ని పెడితే భద్రంగా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. సనాతన ధర్మాన్ని కాంగ్రెస్ నాశనం చేయాలని చూస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో అది విఫలమైందని విమర్శించారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య సత్తా

Sri Chaitanya Educational Institutions | Infinity Learn

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి సత్తాచాటారు. ఈ మేరకు శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపీసీ అయినా, బైపీసీ అయినా టాప్ మార్కులు సాధించేది శ్రీచైతన్య విద్యార్థులేనని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 468 మార్కులు, బైపీసీలో 438 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 993 మార్కులు, బైపీసీలో 994 మార్కులు తమ విద్యార్థులు సాధించారని వివరించారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 470కిగాను 468 మార్కులను 26 మంది, 467 మార్కులు ఆపైన 422 మంది, 466 మార్కులు ఆపైన 1,100 మంది, 460 మార్కులు ఆపైన 3,822 మంది శ్రీచైతన్య విద్యార్థులు పొందారని పేర్కొన్నారు. బైపీసీలో 440కిగాను 438 మార్కులు 19 మంది, 437 మార్కులు ఆపైన 162 మంది, 436 మార్కులు ఆపైన 404 మంది, 435 మార్కులు ఆపైన 631 మంది, 430 మార్కులు ఆపైన 1,624 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వెయ్యికిగాను 993 మార్కులు ఐదుగురు, బైపీసీలో 994తోపాటు 990 మార్కులు ఆపైన 83 మంది, 985 మార్కులు ఆపైన 603 మంది, 980 మార్కులు ఆపైన 1,566 మంది, 900 మార్కులు ఆపైన 16,431 మంది విద్యార్థులు సాధించారని వివరించారు. జేఈఈ మెయిన్‌కు సంబంధించి ఎన్టీఏ విడుదల చేసిన కీలో 300కి 300 మార్కులు సాధించిన విద్యార్థులు నలుగున్నారని తెలిపారు. జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్‌లలోనూ నెంబర్‌వన్ ర్యాంకులను శ్రీచైతన్య విద్యార్థులే సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఇంటర్ ఫలితాల్లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు ఆల్‌టైమ్ రికార్డును సృష్టించారు. ఈ మేరకు నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు పి సింధూర నారాయణ, శరణి నారాయణ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 469 మార్కులతో స్టేట్ టాప్ మార్కులు సాధించామని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 993 మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 438 మార్కులను ఆరుగురు విద్యార్థులు పొందారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో 994 మార్కులను నారాయణ విద్యార్థులే కైవసం చేసుకున్నారని వివరించారు. 470కిగాను 469 మార్కులతో పులిగిళ్ల జాహ్నవి చరిత్ర సృష్టించారని తెలిపారు. 468 మార్కులతో 74 మంది, 467 మార్కులను 530 మంది, 466 మార్కులను 1,102 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వెయ్యికిగాను 993 మార్కులను ముగ్గురు విద్యార్థులు పొందారని తెలిపారు. 992 మార్కులను పది మంది, 991 మార్కులను 29 మంది, 990 మార్కులను 51 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440కి గాను 438 మార్కులను ఆరుగురు విద్యార్థులు పొందారని తెలిపారు. 437 మార్కులను 32 మంది, 436 మార్కులను 40 మంది, 435 మార్కులను 44 మంది విద్యార్థులు సాధించారని వివరించారు.



ప్రమాణం చేద్దాం రా

- రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీలను అమలు చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్త. మళ్లీ పోటీ చేయను. ఒక వేళ అమలు చేయలేకపోతే నువ్వు సీఎం పదవికి రాజీనామా చేస్తావా..?' అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి వరకు గడువు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని రెడ్‌లాస్ హోటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయాలపై ఎల్లుండి అసెంబ్లీ ఎదుట అమరవీరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రావాలని, హామీలపై అక్కడే ప్రమాణం చేద్దామని అన్నారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటినా రుణమాఫీ అమలు కాలేదన్నారు. రుణమాఫీకి సంబంధించిన విధివిధానాలను కూడా తయారు చేసిందిలేదన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని ప్రకటించారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు పథకం డబ్బులే ఇంకా అందరికీ ఇవ్వలేదన్నారు. కనీసం కౌలు రైతుల్ని గుర్తించే ప్రక్రియ కూడా జరగట్లేదన్నారు. ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి యాసంగి సీజన్‌లో రైతుల్ని మోసం చేశారన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి మాట నీట మూట అయిందన్నారు. రైతుల్ని మోసం చేసిన రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ బాధ్యతను గుర్తు చేస్తున్న ప్రతిపక్షాలపై దాడి చేయడం రేవంత్‌రెడ్డి తొండి రాజకీయానికి నిదర్శమన్నారు. ఇచ్చిన హామీల్ని అమలు చేయ చేతకాకపోతే తప్పును ఒప్పుకుని పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, డీసీసీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, కాసర్ల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్‌ది గోబెల్స్ ప్రచారం

- పదే పదే అబద్దాలు చెబుతున్నారు : ఉత్తమ్, కోమటిరెడ్డి విమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో పదే పదే అబద్దాలు చెబుతూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. పదేండ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలకు తప్పుడు సమాచారాన్ని పంపడం సరికాదని వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లోని సెంట్రల్ కోర్టు హోటల్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యేలు బీఎల్‌ఆర్ బాలునాయక్, జయవీర్‌రెడ్డి తదితరులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ అబద్దాలు చెప్పినా,మంత్రులుగా నిజాలు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉందని అభిప్రాయపడ్డారు. పదేండ్లల్లో కేవలం భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను మాత్రమే ప్రారంబించి పూర్తిచేశారని అన్నారు. అది కూడా నాసిరకంగా ఉందని ఆరోపించారు. విద్యుత్ విషయంలో ఏడు వేల మెగావాట్ల నుంచి 12 వేల మెగావాట్లకు పెంచామని చెప్పడం పచ్చిఅబద్ధమని చెప్పారు. కాళేశ్వరంకు రిపేర్ చేయిస్తారని కేసీఆర్ అన్నాడనీ, అది ఆయన హయాంలోనే నాశనమైందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు రూ.95 వేల కోట్లు ఖర్చు చేశారనీ, ఇంకా డబ్బు కావాలని అన్నారు. మేడిగడ్డ 2023 అక్టోబరు 21న కుంగిందనీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది డిసెంబరు ఏడున అని గుర్తు చేశారు. కుంగిన 45 రోజులకుగానీ కేసీఆర్ నోరు మెదపలేదని చెప్పారు. ప్రాజెక్టు కుంగిన తర్వాత నీళ్లు వదిలింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేననీ, కానీ మాపై నెపం నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 104 ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని వివరించారు. అందులో నుంచి 25 మంది కాంగ్రెస్‌లోకి వస్తున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఒక్క ఎంపీ సీటునూ గెలవలేదని అన్నారు. కృష్ణాజలాల విషయంలో కేసీఆర్ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా 811 టీఎంసీలలో ఉంటే, రాష్ట్ర విభజన తర్వాత 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు తీరని అన్యాయం చేశారని వివరించారు. కేసీఆర్ ఒప్పందంతో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు నష్టం జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలో 7031 వరి కొనుగోలు కేంద్రాలు పెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం 7200 కేంద్రాలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. గతేడాది కంటే 15 రోజుల ముందే కొనుగోళ్లు ప్రారంభించినట్టు వివరించారు. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ విమర్శలకు పాయింట్ల వారీగా మంత్రులు మీడియాకు వివరణ ఇచ్చారు.

30న టెన్త్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వార్షిక పరీక్షల ఫలితాలు ఈనెల 30న విడుదల కానున్నాయి. గతనెల 18 నుంచి ఈనెల రెండో తేదీ వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది అబ్బాయిలు, 2,50,433 మంది అమ్మాయిలున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యుయేషన్) ప్రక్రియ ఈనెల నాలుగో తేదీ నుంచి ప్రారంభమైంది. రాష్ట్రంలో 18 జిల్లాల్లో 19 మూల్యాంకన కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈనెల 30న పదో తరగతి ఫలితాలను విడుదల చేస్తామని బుధవారం ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాల సందర్భంగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు.

మా మ్యానిఫెస్టో చూస్తేనే మోడీకి దడ

(మొదటిపేజీ తరువాయి)

చరిత్ర మారదని రాహుల్ స్పష్టం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కోట్లాది రూపాయలను కార్పొరేట్లు, కోటీశ్వర్లుకు బదిలీ చేసిందని, ఆ డబ్బులో కొంత మొత్తాన్ని అట్టడుగున ఉన్న పేదలకు తిరిగి పంపిణీ చేయాలని కాంగ్రెస్ మ్యానిఫెస్టో చెబుతుందని రాహుల్ వివరించారు. మోడీ కేవలం 22 మందికి ఇచ్చిన 16 లక్షల కోట్లు రూపాయలను దేశంలోని 90 శాతం ప్రజలకు కాంగ్రెస్ తిరిగి ఇస్తుందని రాహుల్ చెప్పారు. దేశంలో ధనవంతుల జాబితాలో ఒబిసి వారు ఎవ్వరూ లేరని గాంధీ గుర్తు చేశారు. 'కుల గణన నాకు రాజకీయం కాదు. నా జీవిత లక్ష్యం' అని రాహుల్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా కులగణన నిర్వహిస్తామని మరోసారి ఆయన హామీ ఇచ్చారు.

కేంద్రం తీరుపై తమిళ రైతుల ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

దిగారు. సుమారు 200 మంది రైతులు జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపారు. ఆందోళనకారులు.. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల పుర్రెలు, ఎముకలను తీసుకెళ్లి నిరసనలో ప్రదర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని మోడీ సర్కారు హామీ ఇచ్చినా.. పంటలకు మాత్రం ధరలు పెంచటం లేదని రైతులు ఆరోపించారు. 2019 ఎన్నికల సమయంలో పంటల లాభాలను రెట్టింపు చేస్తామనీ నదులను అనుసంధానం చేస్తామని ప్రధాని ప్రకటించారని నేషనల్ సౌత్ ఇండియన్ రివర్ ఇంటర్‌లింకింగ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యకన్ను ఒక ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వినకుంటే వారణాసి వెళ్లి మోడీపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆందోళనకారులు తెలిపారు.

తమ డిమాండ్ల కోసం తాము ఇంతకు ముందు కూడా నిరసన తెలిపామని గుర్తు చేశారు. "మేము ప్రధానికి వ్యతిరేకం కాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం కలిగి లేము. మాకు ప్రధాని సహాయం కావాలి" అని అయ్యకన్ను అన్నారు. ముందుగా తమను నిరసనకు అనుమతించలేదనీ, తర్వాత కోర్టు నుంచి అనుమతి పొందామని రైతులు ఆరోపించారు. "మనం ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నాం. నిరసన తెలిపే హక్కు మాకు ఉన్నది. కానీ పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు" అని రైతు నాయకుడు అన్నారు. తమిళనాడుకు చెందిన రైతులు గతంలోనూ జంతర్ మంతర్ వద్ద ఇదే తరహాలో నిరసనలు చేపట్టారు. పుర్రెలు, ఎముకలతో రైతులు చేపట్టిన ఆందోళన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

రాజీనామా జేబులో పెట్టుకో..

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటులో ప్రశ్నిస్తే 7 లక్షల ఉద్యోగాలిచ్చినట్టు చెప్పిండ్రు. విదేశాల్లో నల్లధనముంది, దాన్ని తెచ్చి ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానన్నడు.. వరంగలోళ్లకు ఎవరి ఖాతాలోనన్న రూ.15 లక్షలు పడ్డయా ?" అని వరంగల్ సభలో సీఎం ప్రశ్నించారు. లేదు.. లేదంటూ సభికులు సమాధానమిచ్చారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను అదానీకి తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తే ఢిల్లీ సరిహద్దుల్లో రైతులంతా పెద్దఎత్తున ఉద్యమిస్తే జాతికి మోడీ క్షమాపణ చెప్పాల్సి వచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఖమ్మానికి బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ మంజూరు చేస్తే మోడీ వచ్చాక అమలు చేయలేదన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మహారాష్ట్ర లాతూరుకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లలో ఏమీ చేయలేని బీజేపీ నేతలు ఇప్పుడు ఓట్లు అడగటానికి వస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని ఓటర్లకు సూచించారు.

కాళేశ్వరంపై చర్చకు రా..

కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమైతే చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ మందేసి గీశాడో.. మందు దిగాక గీశాడోగానీ అది కూలిపోయిందన్నారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిన్న నాలుగు గంటలు టీవీ స్టూడియోలో కూర్చున్నారని, సిగ్గుండాలన్నారు. "నీవు కట్టిన మేడిగడ్డ మేడిపండైంది, సుందిళ్ల సున్నమైంది.. కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు చూడండి ఎలా వున్నాయో" అని అన్నారు.

భూములను మింగే అనకొండ 'అరూరి'

బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసి మొన్న చిత్తుగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్.. వేషం మార్చుకొని బీజేపీ అభ్యర్థిగా వస్తున్నారని.. మళ్లీ ఆయన్ను గెలిపిస్తే అనకొండై మీ భూములను మింగుతారని సీఎం ఎద్దేవా చేశారు. భూములు ఆక్రమించే అరూరి రమేష్ కావాలో, పేదలకు వైద్యం అందించే కడియం కావ్య కావాలో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు.

'కడియం' నిజాయితీని చూసే చేర్చుకున్నం..

కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని సంప్రదించలేదని, తానే స్వయంగా ఆయన్ను సంప్రదించానని, అలాంటి నిజాయితీపరుడుంటే ఆయన అనుభవాన్ని రంగరించి మంచి పాలన అందించొచ్చని కాంగ్రెస్‌లో చేర్చుకున్నామని సీఎం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే వరంగల్ ప్రజలు కొండా సురేఖను ఎమ్మెల్యేగా గెలిపించారని, మరో ఆదివాసీ ఆడబిడ్డ సీతక్కను ఎమ్మెల్యేగా చేశారని, ఇప్పుడు వారిద్దరూ మంత్రులుగా వున్నారన్నారు. అదేవిధంగా మరో ఆడబిడ్డ డాక్టర్ కడియం కావ్యను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపితే ప్రజల తరఫున తన గళాన్ని విప్పి ఏం చేయనుందో ఈ సభలో ఆమే స్వయంగా చెప్పారని అన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానయ్యే అవకాశం వచ్చిందని, ఇక్కడ కావ్యను ఎంపిగా గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని కోరారు.

వరంగల్‌కు వరాల జల్లు

వరంగల్ నగరానికి ఇండస్ట్రియల్ కారిడార్, చెత్త నుంచి విద్యుదుత్పత్తి ప్లాంట్ ఏర్పాటు, మామునూరు విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని సీఎం హామీ ఇచ్చారు. కడియం శ్రీహరి అనుభవంతో ఎస్సారెస్పీ మొదటి, రెండో దశ, దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తామన్నారు. టెక్స్‌టైల్స్ పార్క్‌ను అభివృద్ధి చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. హన్మకొండ జిల్లా మడికొండలో నిర్వహించిన జనజాతర సభకు హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా.. మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, సీతక్క, సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, యశస్వినీరెడ్డి, కెఆర్.నాగరాజు, సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్, మహ్మద్ రియాజ్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్.రంగయ్య, హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, సింగారపు ఇందిర, ఝాన్సీరెడ్డి, ఇనుగాల వెంకట్రాంరెడ్డి, దొమ్మాటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్టే..

2004 సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో దత్తాత్రేయను ఓడించి అంజన్ కుమార్‌ను ఎంపీగా గెలిపించారని, అప్పటి చరిత్రను పునరావృతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతున్నదన్నారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీగా ఏ పార్టీ గెలుస్తదో అదే పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆనవాయితీ ఉందని చెప్పారు. ఆనాడు సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడంతో కేంద్రంలో సోనియమ్మ నాయకత్వంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మళ్లీ 20 ఏండ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. దానం గెలిచి కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహిస్తారని చెప్పారు. సికింద్రాబాద్‌లో బీజేపీ అభ్యర్థులు గెలిచినా, కేంద్ర మంత్రులైనా హైదరాబాద్‌కు చేసిందేమీ లేదన్నారు. గోదావరి, కృష్ణా జలాలను హైదరాబాద్‌కి తీసుకొచ్చింది కాంగ్రెస్సేనని, ఈ విషయంపై చర్చపెడదామని.. ఇందుకు కేటీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ, కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టేని, అతని పరువు తీయడానికే సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారన్నారు. పద్మారావు నామినేషన్‌కు కేసీఆర్, కేటీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. సికింద్రాబాద్ టికెట్‌ను బీజేపీకి తాకట్టుపెట్టారని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే మూసీలో వేసినట్టేనన్నారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో గెలువాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు.

బీఆర్‌ఎస్ రెండు ఎంపీ సీట్లు గెలిచినా.. పదవికి రాజీనామా

- కేసీఆర్ జగన్‌తో కుమ్మక్కై ప్రాజెక్టులను ఎండబెట్టిండు
- పంద్రాగస్టులోపు రుణమాఫీ చేయకుంటే తప్పుకుంటా..
- మాట నిలబెట్టుకుంటే డొక్కు కారును అమ్మి షెడ్లో కూర్చుంటావా కేసీఆర్ : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్
- రఘువీర్‌రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ విఫలం
- ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌కు మద్దతు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
- సీపీఐ(ఎం), సీపీఐ మద్దతు కోరిన రఘువీర్ రెడ్డి
- ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ రెండు ఎంపీ సీట్లు గెలిచినా తన మంత్రి పదవికి రాజీనామా చేస్తా. కేసీఆర్ జగన్‌తో కుమ్మక్కై ప్రాజెక్టులను ఎండబెట్టిండు. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తా.. మేము మాట నిలబెట్టుకుంటే డొక్కు కారును అమ్మి షెడ్డులో కూర్చుంటావా కేసీఆర్" అని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గడియారం చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టులను ఎండబెట్టిందని విమర్శించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ లాంటివారు నాగార్జునసాగర్, శ్రీశైలం లాంటి ప్రాజెక్టులను కట్టి లెఫ్ట్ కెనాల్ ద్వారా నీరు అందించి ఆదుకుంటే.. జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కైన కేసీఆర్ ప్రాజెక్టులను ఎండబెట్టారని ఆరోపించారు. 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన పైసా పని చేయని పనికిమాలిన వాని గురించి మాట్లాడానని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ఉద్దేశించి ఫైర్ అయ్యారు. టీన్యూస్ ఛానల్‌లో ఎవరూ చూడాలని టీవీ9కి వచ్చి నాలుగు గంటలసేపు కేసీఆర్ మాట్లాడారని ఎద్దేవా చేశారు. బిడ్డ కడిగిన ముత్యంలా బయటికి వస్తుందంటున్న కేసీఆర్.. అసలు ఆడవాళ్లు మద్యాన్ని అమ్ముతారా అని ప్రశ్నించారు.

10 ఏండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఇల్లు అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఆగస్టు 15లోపు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహిళలకు 2500 రూపాయలను ఇవ్వబోతున్నామని తెలిపారు. సీఎంతో పాటు మంత్రులమంతా టీమ్‌గా పని చేస్తున్నామని, పదేండ్లు అధికారంలో ఉంటామని, సీఎం రేవంత్ రెడ్డినే ఉంటారని అన్నారు. రెండేండ్లలో ప్రతి ఊరునూ బంగారంలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇక్కడ పోటీలో ఎవరూ లేరని, పోటీ అంటే స్వర్గంలో ఉన్న రావి నారాయణరెడ్డినే అని వ్యాఖ్యానించారు. గతంలో ఆయనకు పట్టం కట్టినట్టు అత్యధిక మెజార్టీతో రఘువీర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సీఎం అర్హత ఉందంటూ భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్టు చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి రూ.700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం, రూ.280 కోట్లతో ఆర్ అండ్‌బీ రోడ్ల నిర్మాణం, రూ.400 కోట్లతో నల్లగొండ మున్సిపాలిటిని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. నల్లగొండలో బీఆర్‌ఎస్, బీజేపీకి డిపాజిట్ దక్కదన్నారు. మోడీ నాయకత్వంలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ మనుగడ ప్రశ్నార్థకమేనన్నారు. కేసీఆర్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఎస్ఎల్బీసీ, డిండి, బీ వెల్లెంలతో పాటు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ఎన్నికల తర్వాత అవసరమైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. మిల్లర్లు తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఇండియా కూటమిలో భాగంగా బీజేపీ ఓటమి లక్ష్యంగా.. కాంగ్రెస్‌కు ఇక్కడ మద్దతు ఇస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని, ఉపాధి హామీ నిధులను తగ్గించిందని చెప్పారు. దేశ ప్రధాని స్వయంగా మతాల మధ్య విద్వేషాలు పెంచేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటినీ ప్రజలు గమనించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

నామినేషన్ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి సీపీఐ(ఎం), సీపీఐ మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ జైళ్లకు భయపడడు..

(మొదటిపేజీ తరువాయి)

తెలుసుకున్నారు. రైతులు కేసీఆర్‌కు తమ బాధలు చెప్పుకున్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాక 18 సార్లు పంటలు పండించుకున్నామని, ఏనాడూ నీళ్ల కోసం గోస పడలేదని, సాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేకపోయినా కాళేశ్వరం ద్వారా నీళ్ళు తెచ్చుకుని పంటలు పండించుకున్నామని కేసీఆర్ చెప్పారు. సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా వచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారని అన్నారు. అధికారం నుంచి కేసీఆర్ పక్కకు పోగానే కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జున్ సాగర్ ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగించి తెలంగాణ రైతులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు దద్దమ్మలుగా ఉన్నారని ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగిస్తున్నా కనీసం మాట్లాడ లేదని ఆరోపించారు. తెలంగాణ వచ్చాక మొదటిసారి పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా 420 హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆ హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతోందని విమర్శించారు. రైతుబంధు ఉంటదో.. ఊడుతదో తెలియదని, గతంలో రెప్పపాటు పోని కరెంటు ఇప్పుడు ఉండటం లేదని అన్నారు. మిషన్ భగీరథను ఎందుకు నడిపించలేకపోతున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ డిసెంబర్ 9న చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిందని, ఇప్పటి వరకు ఎందుకు చేయలేదో చెప్పాలని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మాట మారుస్తున్నారన్నారు. హామీలు అమలు చేయని, నీళ్లు ఇవ్వలేని కాంగ్రెస్ ఓట్లు ఎలా అడుగుతదని ప్రశ్నించారు. ప్రజలకు, కాంగ్రెస్‌కు మధ్య పంచాయితీ జరుగుతోందని, అది కేసీఆర్ ద్వారానే పరిష్కారం అవుతుందని చెప్పారు. మళ్లీ మన రాజ్యమే వస్తుందని బంగారు తెలంగాణ సాధించుకున్నంత వరకు నిద్రపోనని చెప్పారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ 14 ఎంపీ సీట్లు గెలిస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే ప్రభుత్వం మెడలు వంచి హామీలు అమలు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరావు, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లగొండ పార్లమెంటు బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పర్యటనలో ప్రమాదం

- ముందు కారు బ్రేక్ వేయడంతో ఒకదానినొకటి ఢీకొన్న వాహనాలు
- పాక్షికంగా దెబ్బతిన్న బీఆర్‌ఎస్ శ్రేణుల కార్లు

నవతెలంగాణ-వేములపల్లి

మాజీ సీఎం కేసీఆర్ మిర్యాలగూడ పర్యటన సందర్భంగా ముందు కారు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ఒకదానినొకటి ఢీకొని ఎనిమిది కార్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. మిర్యాలగూడ రోడ్‌షోలో పాల్గొనేందుకు కేసీఆర్ బయలుదేరిన క్రమంలో.. ఆయన వెనకాలే వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణుల వాహనాల్లో ముందు ఉన్న కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనుకగా వస్తున్న ఎనిమిది కార్లు ఒకదానినొకటి ఢీకొన్నాయి. దాంతో కార్ల ముందు భాగం పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

ఎట్టకేలకు అభ్యర్థుల ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

క్యాడర్‌కు మాత్రం నిరుత్సాహాన్నే మిగిలించింది. అభ్యర్థులను ప్రకటించకపోయినా....గురువారం నామినేషన్లకు చివరి తేదీ కావడంతో ఆయా నియోజకవర్గాల్లో కొంత మంది ఆశావాహులు నామినేషన్లు వేశారు. హైదరాబాద్ నగర అభ్యర్థి వలీ ఉల్లా ఖాన్ సమీర్‌కు ఎలాంటి ఢోకా లేకపోయినా మిగతా రెండు నియోజకవర్గాల్లో పోటీ తీవ్రంగా కొనసాగింది. ఖమ్మం నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం, ఇద్దరు మంత్రుల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో అభ్యర్థిని ఖరారు చేయడం రాష్ట్ర నాయకత్వానికి కత్తిమీద సాములా మారింది. మా వాళ్లకు కావాలంటే, మా వాళ్లకు కావాలని వారు పట్టు పట్టడమే ఇందుకు ప్రధాన కారణమైంది. ఖమ్మం సునాయాసంగా గెలిచే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ముగ్గురు ఉద్దండులు తమ వారి కోసం పట్టుపట్టారు. దీంతో అధిష్టానం కూడా మీరే తేల్చుకుని రావాలని షరతు పెట్టింది. చిలికి చిలికి గాలి వానలా మారిన ఈ తెగని పంచాయతీ చివరకు కర్నాటక డిప్యూటీసీఎం డీకే శివకుమార్ వద్దకు చేరింది. అప్పటి నుంచి రాఘురామ్‌రెడ్డి పేరు ప్రాచుర్యంలోకి వచ్చినట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. అయితే ఆయన నామినేషన్ కార్యక్రమం మాత్రం సాధాసీదానే జరిగింది. ఆ జిల్లాకు చెందిన మంత్రులు కార్యక్రమానికి హాజరు కాకపోవడం గమనార్హం. కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి విషయంలోనూ స్థానిక పరిస్థితుల రీత్య ఆలస్యమైనట్టు తెలుస్తోంది. చివరకు వెలిచాల రాజేందర్ (వెలమ సామాజిక తరగతి) వైపు పార్టీ మొగ్గు చూపింది. ఈ రెండు నియోజవర్గాల్లో సామాజిక సమీకరణాల నేపథ్యంలో కూడా అభ్యర్థుల ప్రకటన ఆలస్యమైందనే ప్రచారం కూడా ఉన్నది. ఖమ్మంలో కమ్మ సామాజిక తరగతికి కరీంనగర్‌లో వెలమ సామాజిక తరగతి ఇవ్వడం ద్వారా ఆయా వర్గాలను ఆకట్టుకోవచ్చు అనేది వ్యూహంగా కనిపిస్తున్నది. కానీ ఖమ్మం మాటలే ఉన్నా కరీంనగర్‌లో కచ్చితంగా వెలమ సామాజికతరగతులకు ఇవ్వడం ద్వారా బీఆర్‌ఎస్, బీజేపీని దెబ్బకొట్టొచ్చని హస్తం పార్టీ నేతలు అంటున్నారు. ఇవన్నీ ఎలా ఉన్నా...ఈ మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంలో ఆలస్యంతోపాటు నిర్లక్ష్యం కూడా జరిగిందనే విమర్శలున్నాయి.

నగర సౌత్‌జోన్ డీసీపీపై ఈసీ బదిలీ వేటు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఈసీ.. ఈ చర్యలు తీసుకున్నది. ఎన్నికలు ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఆయనకు ఎలక్షన్‌కు సంబంధించిన విధులకు దూరంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఈసీ సూచించింది.

నో బెయిల్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితుడైన నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుకు బెయిల్‌ను నాంపల్లికోర్టు నిరాకరించింది. ఈ మేరకు ఆయన వేసుకున్న పిటిషన్‌ను బుధవారం కోర్టు తోసిపుచ్చింది. ఆయనకు బెయిల్ ఇవ్వరాదంటూ కేసు దర్యాప్తు జరుపుతున్న స్పెషల్ టీమ్ న్యాయవాది చేసిన వాదనను కోర్టు పరిగణలోకి తీసుకున్నది. కాగా, ఈ కేసులో ఉన్న మరో ముగ్గురు నిందితులు అదనపు డీసీపీలు బుజంగరావు, తిరుపతన్న, డీఎస్పీ ప్రణీత్‌రావుల బెయిల్‌పై విచారణను ఈనెల 26 తేదీకి కోర్టు వాయిదా వేసింది.

ఆస్తుల్ని పిల్లలకు దక్కనివ్వరు

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజల ఆస్తులు, హక్కులు హరించాలని కాంగ్రెస్‌కు 'ప్రమాదకరమైన ఉద్దేశాలు' ఉన్నాయని, పిట్రోడా వ్యాఖ్యలతో ఇవి బయటకు వచ్చాయని మోడీ ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుర్గుజా జిల్లాలో అంబికాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో బుధవారం మోడీ పాల్గొన్నారు. 'కాంగ్రెస్ యొక్క ప్రమాదకరమైన ఉద్దేశాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పుడు వారి నుంచి 'వారసత్వపు పన్ను' ఆలోచన బయటకు వచ్చింది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ సలహాదారే ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించారని అన్నారు. 'మీరు బతికిఉన్నంతవరకూ పన్నులతో వేధించే కాంగ్రెస్, మీ జీవితం ముగిసిన తరువాత కూడా మిమ్మల్ని వదిలి పెట్టదు. వారసత్వ పన్ను విధించి మీ ఆస్తులను, మీ పిల్లల హక్కులను లాక్కోవాలనుకుంటుంది' అని మోడీ విమర్శించారు. 'సామాన్య భారతీయులు వారి వారి ఆస్తులను వారి పిల్లలకు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు' అని మోడీ చెప్పారు. 'వారి నుంచి నిన్ననే ఈ ప్రకటన వచ్చినా.. వారికి ఈ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది' అని మోడీ ఆరోపించారు. 'కాంగ్రెస్ దృష్టి కేవలం మీ రిజర్వేషన్‌పైనే కాదు, మీ సంపాదన, మీ ఇండ్లు, దుకాణాలు, భూములపై కూడా ఉంది. ప్రతి ఒక్కరి ఆస్తులపై ఎక్స్‌రే నిర్వహిస్తామని కాంగ్రెస్‌కు చెందిన 'షెహజాదా' (రాహుల్ గాంధీని ఉద్దేశించి) చెప్పారు. మన తల్లులు, సోదరీమణులు కలిగి ఉన్న ఇల్లు, అల్మారాతో పాటు దేశంలోని ప్రతి కుటుంబాన్ని కాంగ్రెస్ పరిశీలిస్తుంది, మా ఆదివాసీలు గిరిజనుల ఆభరణా లను ధరిస్తారు. వారి నుంచి మంగళసూత్రం కూడా కాంగ్రెస్ నాయకులు లాగేసుకుంటారు' అని మోడీ విమర్శించారు.

'మన దగ్గర దోచుకుని ఎవరికి పంచుతారో తెలుసా?' అని మోడీ ప్రశ్నించారు.

మే 13న వేతనంతో కూడిన సెలవు

- ఎన్నికల కమిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోకసభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజైన మే 13న వేతనంతో కూడిన సెలవు వర్తిస్తుందని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 17 పార్లమెంటరీ నియోజకవర్గాలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలు, విద్యాసంస్థల్లో పని చేసే సంఘటిత, అసంఘటిత కార్మికులందరికి ఈ సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 135 బి సెక్షన్ ప్రకారం, సంస్థలు, యాజమాన్యాలు ఉత్వర్వులను ఉల్లంఘించి ఉద్యోగులు, కార్మికులకు వేతనం చెల్లించకుంటే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

హైకోర్టులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భద్రాచలం, స్టేషన్ ఘన్‌పూర్‌ల నుంచి బీఆర్‌ఎస్ చిహ్నంపై గెలిచిన తెల్లం వెంకటరావు, కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి వ్యతిరేకమంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి, స్పీకర్, కేంద్ర ఎన్నికల సంఘం, భద్రాచలం, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేలను ప్రతివాదులుగా చేర్చారు. కడియం తన కుమార్తె కావ్యతో కలిసి, వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరారనీ, దీనిపై పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయని గుర్తు చేశారు.

నవతెలంగాణ

ఎల్బీనగర్ - మహేశ్వరం

గురువారం | ఏప్రిల్ 25, 2024 | www.navatelangana.com

మాజీ సీఎంను కలసిన సుధీర్ రెడ్డి



నవతెలంగాణ- ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కేసీఆర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత బస్ యాత్ర శుభప్రదం కావాలని కోరుతూ కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆడబిడ్డల పెండ్లీలకు అండగా 'ఉప్పల'



నవతెలంగాణ- నాగోల్

నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లలకు ఉప్పల ఫౌండేషన్ అండగా నిలుస్తోందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన దివ్య, హైదరాబాద్‌కు చెందిన భార్గవిల వివాహాలకు ఉప్పల శ్రీనివాస్ గుప్త..ఉప్పల ఫౌండేషన్ సహకారంతో చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో జనార్ధన్ మూర్తి ఆధ్వర్యంలో బుధవారం మంగళ సూత్రం, మెట్టెలు, చీర గాజులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డలను ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మాయిల తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ వినతి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కబ్జాకు గురైన నాదర్‌గుల్ గ్రామ పంచాయతీ స్థలాన్ని కాపాడాలని కోరుతూ గ్రామ ప్రజలు బుధవారం మాజీ ఎంపీటీసీ కందాడి శ్రీరాం రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రఘుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఉన్న గ్రామ పంచాయతీ స్థలాన్ని మా సొంత స్థలమని చెప్పి, నాదర్‌గుల్ మాజీ సర్పంచ్ కుమారుడు కబ్జా చేసి ఆక్రమించుకొని.. భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయం తెలిసినా ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి.. గ్రామ పంచాయతీ స్థలాన్ని పరిశీలించి, వెంటనే బాధితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి అందజేసిన వారిలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు శంకర్, జెనిగే వెంకటేష్ యాదవ్, మర్రి తిరుపతిరెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, ముద్దం వెంకట్ రెడ్డి, యాతం మహేందర్ యాదవ్, ఉట్టి శివకుమార్, క్యారగారి శ్రీధర్, మరాఠీ నర్సింగ్, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

- మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 20వ డివిజన్ ఉన్న భీమిడి కాలనీ, శ్రీ లక్ష్మి ఎంక్లేవ్ కాలనీలో చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ఉండాలని కోరుతూ బుధవారం కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రంజిత్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కాలనీ వాసులు కూడా ఓటింగ్‌లో పాల్గొని అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భీమిడి చంద్ర పాల్ రెడ్డి, సామ భాస్కర్ రెడ్డి, కొవ్వూరి రాకేష్, ఆనంద్ రెడ్డి, గిరి ముదిరాజ్, ఎల్లేశ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించుకుందాం

- టీపీసీసీ ప్రతినిధి జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ- నాగోల్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించుకుందామని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రతినిధి జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్‌లోని రాక్ టౌన్ పార్క్ సమీపంలో మార్నింగ్ వాకర్స్‌తో పరిచయ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా పార్కులో ఉన్న ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, ప్రజల సంక్షేమానికి తాము నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యురాలుగా సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించుకుంటే ప్రభుత్వాల నుండి తగినంత నిధులను మంజూరు చేయించుకుని నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జెక్కిడి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు, రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, చెరుకు చిరంజీవి, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మంజులారెడ్డి, భవాని, జైపాల్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, పలు కాలనీల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నీటి ట్యాంకర్ల గోల్ మాల్‌ను అరికట్టాలి

- సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మోతిలాల్ నాయక్



నవతెలంగాణ - సంతోష్‌నగర్

సింగరేణి కాలనీలో ఉచిత నీటి ట్యాంకర్ల గోల్ మాల్‌ను అరికట్టాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మోతిలాల్ నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సింగరేణి కాలనీలో నివసిస్తున్న గుడిసెవాసులకు ఎండాకాలంలో తాగడానికి తాగునీరు కరువైందన్నారు. ఉచిత నీటి ట్యాంకర్ల ద్వారా వైశాలి నగర్ జలమండలి అధికారులు తాగునీటిని సరఫరా చేయాలన్నారు. కొందరు సిబ్బంది, అధికారులు కుమ్మక్కై ఉచిత ట్యాంకర్లను పక్కదారి పట్టిస్తూ గోల్మాల్ చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. దీంతో గుడిసె వాసులకు సక్రమంగా నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేసవి కాలంలో మరొక 20 ట్యాంకర్లు పెంచాలని కోరారు. ట్యాంకర్ల గోల్మాల్‌ను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోఆరు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి, శాంతి భాయ్ సంఘం నాయకులు దేవులా నాయక్ మోహన్ నాయక్, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎనర్జీ టార్గెట్‌కు సహాయపడుతున్న 'పంపుడ్ స్టోరేజ్' ప్రాజెక్టు

- సెంట్రల్ ఎలక్ట్రిసిటీ (హైడ్రో) అథారిటీ సభ్యుడు ఎంఏ కె పి సింగ్

నవతెలంగాణ- నాగోల్

2030 వరకు 400జి దబ్ల్యూ క్లీన్ ఎనర్జీ టార్గెట్ సాధించడం కోసం పంపుడ్ స్టోరేజ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు ఎంతో సహాయపడతాయని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ (హైడ్రో) అథారిటీ సభ్యుడు ఎంఏకెపి సింగ్ తెలిపారు. నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో గల జి.ఎస్.ఐ శిక్షణ సంస్థ కార్యాలయంలో బుధవారం నుండి మూడు రోజులపాటు నిర్వహిస్తున్న పునరుత్పాదక శక్తి వనరుల కోసం పంపుడు స్టోరేజీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ ప్రపోసల్స్ తయారీ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ శిక్షణ తరగతుల వలన పునరుత్పాదక శక్తి వనరుల కోసం పంపుడ్ స్టోరేజ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు నాణ్యమైన ప్రపోజల్స్ తయారుతో పాటు డెవలపర్ల కన్సల్టెంట్లు మరియు భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు జ్ఞానం, సామర్థ్యాన్ని మెరుగుపరుచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంఘ సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థల నుండి 46 మంది భూ శాస్త్రవేత్తలు పాల్గొన్నారని ప్రజా సంబంధాల అధికారి గంజి మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్, జీఎస్ఐ శిక్షణ సంస్థ హెడ్ డాక్టర్ మాథ్యు జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎం ఫోర్త్ సాయిబల్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్‌లో పలు కాలేజీల విద్యార్థుల ప్రభంజనం

క్షేత్ర విద్యార్థుల విజయకేతనం..



నవతెలంగాణ - చైతన్యపురి

స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఇంటర్మీడియట్ ప్రథమ బ్యాచ్ అతి తక్కువ మంది విద్యార్థులతో అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు క్షేత్ర విద్యాసంస్థల చైర్మన్ పివి ఆర్ కె. మూర్తి, జనరల్ మేనేజర్ కస్తూరి శ్రీ చరణ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులతో కే శ్రీజ రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించినట్లు తెలిపారు. 17 మంది విద్యార్థులు 467 మార్కులు, 14 మంది విద్యార్థులు 466 మార్కులు, బైపీసీ విభాగంలో 436 మార్కులు నలుగురు విద్యార్థులు సాధించినట్లు వెల్లడించారు. బైపీసీ విభాగంలో సిమ్రాన్, కాజల్ కుమారి 436 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో లక్ష్మీ మహేష్ బాబు, రవి కుమార్, ప్రశాంత్, రామకృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కారం



నవతెలంగాణ - చైతన్యపురి

ఇంటర్ ఫలితాలలో డిఎన్‌సి బి నారాయణ దిల్ సుఖ్ నగర్ జోన్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కోర్ డీన్ రాధాకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం డీజీఎం కె.ఎస్ రాజు, డీన్ అమరేందర్‌తో కలిసి ఎంపీసీ, బైపీసీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ 467 మార్కులు నలుగురికి, 466 మార్కులు 9 మందికి, 465 మార్కులు ముగ్గురికి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పుటం విజయేందర్, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయ దుందుభి మోగించిన 'విశ్రా' విద్యార్థులు

నవతెలంగాణ - మీర్‌పేట్

ఇంటర్ ఫలితాలలో విశ్రా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్ దోర్బల హరిహర నాథ శర్మ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగం లో 467/470 సాధించిన కుంట రితిక రెడ్డి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించటం సంతోషంగా ఉంద న్నారు. 15మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు, 28 మంది విద్యార్థులు 450 మార్కులు సాధించినట్టు తెలిపారు. తమ కళాశాలలో 198 మందికి గాను 82 మందికి 400 పైగా మార్కులు సాధించినట్టు పేర్కొన్నారు. బైపీసీ విభా గంలో రాష్ట్ర స్థాయిలో వనసర్ల శృతి 3వ 436/440 ర్యాంకు, కాకి నాగశయన 5వ ర్యాంకు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 988/1000 సాధిం చడమే కాక 900 పైన మార్కులు 50 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపా రు. బైపీసీ విభాగంలో 968/1000 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. మొత్తంగా 480 విద్యార్థులకు 229 మంది ఏ గ్రేడ్ సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సంచలన ఫలితాలు సాధించిన మాస్టర్ మైండ్స్...



నవతెలంగాణ - మలక్‌పేట్

ఇంటర్ ఫలితాలలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించినట్టు హైదరాబాద్ జోనల్ అడ్మిన్ ఇంచార్జి ఎస్.ఎం.వలి, ఎస్.వేంకటేశ్వర రావు, బ్రాంచ్ అకాడమిక్ ప్రిన్సిపాల్ ఆంజనేయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాస్టర్ మైండ్స్ విద్యార్థి కె.అఖిల్ కుమార్ 500 మార్కులకు గాను 495 మార్కులు, జి.రిషితశ్రీకి 494, బంగారు పూజన్‌కు 493 మార్కులు సాధించినట్టు తెలిపారు. 490కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు సుమారు 20 మంది ఉన్నారన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎ.కృత్తిక 1000 మార్కులకు గాను 985, ఐ.సాయి మేఘన రెడ్డికి 983 , అంతోని రాజుకు 982 మార్కులు.. అలాగే 980కి పైన మార్కులు సాధించిన విద్యార్థులు సుమారుగా 10 మంది ఉన్నారని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులను అభినందించారు.

ప్రభంజనం సృష్టించిన యువ డిఫెన్స్ అకాడమీ



నవతెలంగాణ- సిటీబ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో యువ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారని కాలేజ్ డైరెక్టర్ నంది కంటి భాస్కర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ మా కాలేజీలో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని.. దీనికి ముఖ్య కారణం ఉపాధ్యాయులు, విద్యార్థుల కటోర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహమే అని అన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ముగ్గురు విద్యార్థులకు 470 మార్కులకు గాను 465 మార్కులు వచ్చాయని తెలిపారు. వారు ఆర్ .సరిత, ఎస్. వరుణ్ కుమార్, పి .వైష్ణవి, సనా ఫర్జానా 464, ఏ. తేజస్వి 463, కే. చరణ్ నాగం 463 మార్కులు సాధించినట్టు పేర్కొన్నారు. సీఈసీ విభాగంలో ఎస్.శృతి అనే విద్యార్థి 500కు గాను 480 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందని కొనియాడారు. ఇవే కాకుండా 20 మందికి పైగా విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బి. ప్రవళిక అనే విద్యార్థిని వెయ్యి మార్కులకు గాను 984 మార్కులు సాధించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, అడ్మిన్ ప్రిన్సిపాల్ ఎం. అనిల్ కుమార్, శ్రీ వాసవి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ వాగ్దేవి కళాశాల...



నవతెలంగాణ - మీర్ పేట్

ఇంటర్మిడియట్ పరీక్ష ఫలితాలలో బాలాపూర్ శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల చైర్మన్ సిద్దాల బీరప్ప శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నేడు ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ విజయడంకా మోగించటం చాలా సంతోషంగా ఉందన్నారు. పరీక్షలు ఏవైన ఫలితాలలో మేమే నెం.1 అనే విధంగా తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో పి అద్వైత్, ఎం దేవిక 467/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాపర్ గా,టి ప్రకాశిని, వి.గౌతమ్ రాజ్, ఎల్ రతన్ కుమార్ 466 మార్కులు సాధించి స్టేట్ 4వ స్థానంలో నిలిచారు. అదే విధంగా 460 మార్కులకు పైగా దాదాపు 22 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అంతే కాకుండా బైపిసి విభాగంలో కె సౌమ్య 435/440 మార్కులు సాధించి రాష్ట్ర 3వ ర్యాంకు, సీఈసి విభాగంలో టి సోను 485/500 మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఫలితాల్లో బైపిసి గ్రూపులో ఎం కావ్య 991/1000 మార్కులతో రాష్ట్ర 4వ ర్యాంకు, ఎంపిసి టి ప్రియ వసంత రాణి 988/1000 మార్కులు సాధించటం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ఉత్తమ ఫలితాలకై కృషి చేసినందుకు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు రవికుమార్, తిప్పర్తి నరసింహారెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.



ఇంటర్‌లో 'శివాని' అత్యుత్తమ ఫలితాలు

నవతెలంగాణ - చైతన్యపురి

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో కొత్తపేటలోని శివాని జూనియర్ మహిళా కళాశాల రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినట్టు ఆశల చైర్మన్ డాక్టర్ పి.రామ్ రెడ్డి, కరస్పాండెంట్ వ్యతిరే సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో 1000 మార్కులకు హఫ్స ఫాతిమా 980 మార్కులు, ఎంపీసీ విభాగంలో మోక్షితకు 965, కరుణకు 959 మార్కులు, సన ఫాతిమా ఎంఇసి విభాగంలో 947 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థిని పూజిత ఎంఇసి విభాగంలో 500 మార్కులకు గాను 493, ఎంపీసీ విభాగంలో రేఖ 462, బైపీసీ విభాగంలో శ్రావ్య 440కి 432, సిఇసి విభాగంలో ద్వివేది 500 మార్కులకు గాను 476 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో విజయఢంకా మోగించిన స్పేస్ కాలేజ్ విద్యార్థులు..



నవతెలంగాణ - మీర్ పేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్పేస్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం డైరెక్టర్ సాయి కృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో పి శరత్ (466/470) మార్కులు సాధించి రాష్ట్రంలో 3వ ర్యాంకు, డి అభినవ్ తేజ్ (465/470) 4వ ర్యాంక్, దీక్షిత (460/470) 5వ ర్యాంకు, బైపిసి విభాగంలో ఈ . మనీష (436/440) రాష్ట్రంలో 2వ ర్యాంకు, రక్షిత రెడ్డి(435/440) 3వ ర్యాంకు, ఈ శృతి(434/440)4వ ర్యాంకు సాధించారని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎంపిసి విభాగంలో ఈ సురేష్ (986/1000),ఆర్ గోవర్ధన్(477/1000),దివ్య శ్రీ (477/1000) మార్కులతో చాలా మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ

నిరుపేద జంట వివాహానికి చేయూత



నవతెలంగాణ - చైతన్యపురి

జగిని ఫర్నిచర్స్ అధినేత జగిని శ్రీనివాస్ గుప్తా కుమారుడు సూర్య - తపస్విల వివాహం సందర్భంగా ఓ నిరుపేద జంట వివాహానికి తనవంతు సహాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు. సేగోజు రితిక-సీలోజు ప్రదీప్ చారిల వివాహం బుధవారం వైస్సార్ బ్యాంకెట్ హాల్లో జరిగింది. రితిక కుటుంబ సభ్యులు పెండ్లికి ముందు జగిని శ్రీనివాస్ గుప్తాను ఆశ్రయించి, తమ కుమార్తె పెండ్లికి అండగా నిలవాలని కోరారు. స్పందించిన జగిని శ్రీనివాస్ గుప్తా వారికి పుస్తె, మెట్టెలు, పట్టు బట్టలు, బీరువా, బియ్యంలను అందజేశారు. అనంతరం నవ దంపతులు జగిని సూర్య-తపస్విలు.. రితిక -ప్రదీప్ చారిల వివాహానికి ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలిపి, వెంకటేశ్వర స్వామి పాదాలను నూతన దంపతులకు అందజేశారు.

ఒక్కసారి ఆశీర్వదించండి : ఈటల రాజేందర్



నవతెలంగాణ -నాగోల్

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీని బలపరుస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యునిగా తనను ఆశీర్వదించాలని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రజలను కోరారు. నాగోలు డివిజన్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో ఎల్బీనగర్, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఈ దఫా ఎన్నికల్లో కూడా నరేంద్ర మోడీ ప్రధానిగా.. బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. తనను పార్లమెంటు సభ్యునిగా గెలిపించి, మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. అంతేకాదు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ..వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి రాని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ఒరిగేది ఏమీ లేదని విమర్శించారు. ఈ సమావేశంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేంద్రనాథ్ యాదవ్, విశ్వకర్మల నాయకులు కుందాం గణేష్ చారి, ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల బీజేపీ కార్పొరేటర్లు, విశ్వకర్మల నాయకులు పాల్గొన్నారు.

మాధవీలత నామినేషన్‌కు ర్యాలీ



నవతెలంగాణ - సంతోష్ నగర్

హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవీలత నామినేషన్ కార్యక్రమానికి ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారికి మాధవీలత ప్రత్యేక పూజలు చేసి, నామినేషన్ వేయడానికి వెళ్లారు. ఆమె వెంట భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, దశరథ లక్ష్మి, రమాదేవి, రేణుక ముదిరాజు, డివిజన్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొమ్మల ప్రశాంత్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సుష్మ, జమున, ఐ ఎస్ సదన్ డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారి ఇంట్లో ఏసీబీ అధికారుల తనిఖీ



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ పరిధిలోని బొల్లారంలో విద్యుత్ శాఖ అధికారి అనీల్ కుమార్‌రెడ్డి ఇంట్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2023లో కీసర విద్యుత్ ఏఈగా పని చేస్తున్న సమయంలో రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అనీల్‌కుమార్ అప్పటి కేసు విషయంలో భాగంగా ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయన కిరాయి ఇంట్లో బుధవారం సోదాలు చేశారు. రూ.34 లక్షలు నగదు, 223 గ్రామ్ బంగారం, కోటి 76 లక్షల పైగా ఆస్తులు ఉన్నట్టు గుర్తించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఏసీబీ, డీసీపీ ఆనంద్‌కుమార్ బైట్ తెలిపారు.

మృతుడి కుటుంబ సభ్యులకు.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరామర్శ



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన ఉస్కెమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. బుధవారం మృతుడి ఇంటికెళ్లి ఓదార్చారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ ఉన్న ఒక్క కుమారుడు అనారోగ్యంతో మృతి చెందడం భాదాకరం అన్నారు. బాలకృష్ణ మృతితో ఆయన తండ్రి నిరంజన్ రోదన చూపరులను కంటతడి పెట్టించింది.

రాష్ట్రంలో బీజేపీ, మోడీ గాలి లేదు

- రాష్ట్రమంతా కేసీఆర్ గాలే వీస్తుంది
- ఈటల చిత్తుగా పోడిపోవడం ఖాయం
- బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీజేపీ, మోడీ గాలి అస్సలు లేదనీ, రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ గాలే వీస్తుందని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గల్లీలో ఉన్న మాల్కాజిగిరి వాళ్లే ఢిల్లీలోనూ ఉండాలన్నారు. బుధవారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తాము 25 ఏండ్లుగా ప్రజాక్షేత్రంలో ఉండి బడుగు, బలహీన వర్గాల పేదల కోసం ఎన్నో సంక్షేమ, సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. కరెంటు, నీళ్ల సమస్యలు తీర్చారన్నారు. పార్లమెంటులో మన తెలంగాణ గళం వినిపించాలంటే తనను ఎంపీగా గెలిపించాలనీ, కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మోసపు కాంగ్రెస్‌ను నమ్మొద్దని ప్రజలను కోరారు. హుజురాబాద్, గజ్వేల్‌లో ఓడిన ఈటల మల్కాజిగిరిలో ఎలా గెలుస్తారని ప్రశ్నించారు. ఇక్కడా చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం అన్నారు. మతతత్వ బీజేపీ కావాలా..? అవినీతి కాంగ్రెస్ కావాలా..? హైదరాబాద్‌ను విశ్వ నగరంగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ కావాలా..? మల్కాజిగిరి ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. లోకల్ కావాలో.. నాన్ లోకల్ కావాలో..? ప్రజలు ఆలోచించాలన్నారు. ఈటల రాజేందర్ స్థానికుడు కాదనీ, ఆయనకు ఇక్కడ ఓటు అడిగే హక్కు లేదన్నారు.

తాను ఇక్కడి స్థానికుడుని అనీ, హబ్సిగూడ ప్రాంత వాసిని, మీ కుటుంబ సభ్యుడిగా భావించి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, బొగ్గారపు దయానంద్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు ల్గొన్నారు.



ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన నారాయణ కళాశాల విద్యార్థులు





నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ డివిజన్ పరిధిలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఐఐటీ, నీట్ అకాడమీ ఎంపీసీ విభాగంలో పి.తనుజ, ఎన్. లాస్య హరిణి, సీహెచ్. విగ్నేశ్వర్ 467 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఫరీదునిషా 436 సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాధాకృష్ణ మాట్లాడుతూ..ఎంపీసీలో 45 మందికిపైగా విద్యార్థులు 460 మార్కులు పైచిలుకు సాధించారని, బైపీసీలో10 మందికిపైగా విద్యార్థులకు 430 మార్కులు సాధించిన్నట్టు తెలిపారు. నారాయణ జూనియర్ కళాశాల ఐఐటీ నీట్ అకాడమీలో నాణ్యమైన విద్యా బోధనతోనే ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన స్ఫూర్తి కళాశాల విద్యార్థులు







నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాల్లో సత్తా చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎస్.కీర్తనకు 470 మార్కులకు 464, మోహన్ పటార్ 464, లోహిత్ 463, దేవిక 462 మార్కులు సాధించారు. బైపీసీలో 440 మార్కులకుగాను 420, సీఈసీ గ్రూపులో 500 మార్కులకుగాను ఎన్. మల్లిక 475 మార్కులతో సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీ గ్రూపులో అర్షియా 986, శ్రీమన్విత 984, ఎంపీసీ గ్రూపులో లక్ష్మికచవ 984 మార్కులతో ప్రభంజనం సృష్టించారు.వారినిప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో రెండో స్థానంలో మేడ్చల్ జిల్లా

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం వెలువడ్డ ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచి తన సత్తాను చాటుకుంది. జిల్లాలో ఫస్ట్ ఇయర్‌లో 71.58 శాతం, సెకండ్ ఇయర్‌లో 79.31 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించుకున్నారు. కాగా, గతేడాది ఫస్ట్ ఇయర్‌లో 62.85 శాతం, సెకండ్ ఇయర్ లో 67.27 శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లా, ఈ ఏడాది 10 శాతం పైగా ఫలితాన్ని మెరుగుపర్చింది.

శ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల జయకేతనం

నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తాచాటారు. ఎంపీసీ విభాగంలో నలుగురు విద్యార్థులు 467 మార్కులు సాధించారు. వారిలో బి. సాయి, వి.అక్షిత, డి.శాలిక, టి. ప్రణిత్రా ఉన్నారు. కాగా బైపీసీ విభాగంలో 435 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ కరుణాకర్ తెలిపారు. తమ కళాశాలలో అత్యుత్తమ విద్యను అందించడంతో ఉత్తమ ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు.

నిర్మాణ్ 'ఎన్జీవో'కు యూఎస్ ప్రభుత్వం గ్లోబల్ గుర్తింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిర్మాణ్ 'ఎన్జీవో' సంస్థకు యూఎస్ ప్రభుత్వం ద్వారా గ్లోబల్ గుర్తింపు లభించింది. యూఎస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ స్పాన్సర్ చేసిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ విజిటర్స్ లీడర్‌షిప్ ప్రోగ్రాంలో నిర్మాణ్ గ్లోబల్ సీఈవో మయూర్ పట్నాలా పాల్గొన్న సందర్భంగా ఎర్త్ డే సందర్భంగా పర్యావరణానికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ విజయాన్ని జరుపుకోవాలని ఎంచుకుంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లిలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఎర్త్ డే సందర్భంగా మొక్కలు నాటారు. భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా వెనుకబడిన వర్గాలకు సేవ చేయడంలో 19 ఏండ్ల విశేషమైన నిబద్ధతను గుర్తు చేస్తూ గ్లోబల్ సీఈవో, నిర్మాణ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు మయూర్ పట్నాల మాట్లాడుతూ "ఈ రోజు, ప్లాంటేషన్ డే సందర్భంగా నిర్మాణ్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని జరుపుకోవడానికి ఇది ఒక గొప్ప మార్గం. 'ఎర్త్ డే' చుట్టూ చేయడం కేక్‌పై ఐసింగ్‌గా ఉంది" అన్నారు. నిర్మాణ్ ఆర్గనైజేషన్ ప్రభుత్వేతర సంస్థ. 19 ఏండ్లుగా విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, ఆరోగ్యం, శ్రేయస్సు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, సామాజిక నాయకత్వం వంటి కార్యక్రమాలపై దృష్టి సారించి పని చేస్తుంది. భారతదేశంలోని 25 రాష్ట్రాల్లో పిల్లలు, మహిళలు, యువకులు, వికలాంగులు, ఎల్‌జీబీటీక్యూ వ్యక్తులు, రైతులతో సహా 3 మిలియన్ల మంది లబ్ధిదారుల జీవితాలపై సానుకూల ప్రభావం చూపినట్టు అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ గ్లోబల్ సీఈవో మయూర్ పట్నాల, పాఠశాల విద్యార్థులు, నిర్మాణ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ - జవహర్‌నగర్

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 35 నుంచి 40 ఏండ్ల వయస్సున్న ఉన్న వ్యక్తి మృతదేహం బుధవారం ఉదయం చెన్నాపురంలోని ముత్యాలమ్మ గుడి వెనుక భాగంలో చెట్టు కింద లభ్యమైనట్లు తెలిపారు. మృతుడు చెన్నాపురంలో పండ్ల వ్యాపారం చేసేవాడని పేర్కొన్నారు. అతడికి భార్య కవిత, ఓ కొడుకు ఉన్నారని తెలిపారు. మంగళవారం రాత్రి ఎండ దెబ్బతో చనిపోయినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



జవహర్‌నగర్‌లో..

- అభివృద్ధి పథకాలను వివరించాలి
- పట్నం సునీతారెడ్డి
- అంబేద్కర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జవహర్‌నగర్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని, మరోసారి మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర జంగయ్య యాదవ్‌తో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి, చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సదానంద్, స్థానిక కార్పొరేటర్లు నిహారిక గౌడ్, బల్లి రోజా, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారూఖ్, అంబేద్కర్ నగర్ నాయకులు కాయిత రాజు యాదవ్, అబ్బగోని పుష్ప, బొబ్బిలి మంజుల, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కాప్రాలో..

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆమె కుమార్తె పట్నం మనీషారెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ విస్తృతంగా ప్రచారం చేశారు. బుధవారం కుషాయిగూడ పరిధిలోని జమ్మిగడ్డ, నెహ్రూనగర్, భరత్ నగర్, న్యూ విరాట్ నగర్‌లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో ఉన్నారని, ప్రచారానికి వెళ్తే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాసుల పోచయ్య గౌడ్, నాగిళ్ల బాల్‌రెడ్డి, అంజిరెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, గంగాధర్, పొన్నాల రమేష్, బాల్ నర్సింహ శ్రీనివాస్ గౌడ్, మేకల రాజేష్, జెకె కాలనీ రమేష్, క్రాంతి, భాను, అరుణ్, రాము, వెంకటేష్, బబ్లూ, మహేష్, రాజు, నరసింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, శివమ్మ, నిర్మల, భాగ్యమ్మ, నవనీత, రామ రెడ్డి, సంధ్య, గిరిజ, శిరీష, పాల్గొన్నారు.



కాప్రాలో..

సాయిబాబా నగర్‌లో..



కాప్రాలో..

కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం మహేందర్‌రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం కాప్రా డివిజన్ సాయిబాబా నగర్‌లో కాంగ్రెస్ నేతలు ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ఒకటో డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, డివిజన్ అధ్యక్షుడు కొబ్బరి నాగ శేషు, ఇన్‌చార్జి సీతారాంరెడ్డి, ఎస్సీ సెల్ చైర్మెన్ వినోద్, ఓబీసీ చైర్మెన్ జగదీష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ గౌడ్, విఠల్ నాయక్, నాగరాజు, సత్యనారాయణ, ఆడేపు శ్రీనివాస్, సతీష్ యాదవ్, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, శ్యామ్ చారి, షాబుద్దీన్, శ్రీకాంత్, సుమన్, మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఇమ్రాన్, జీవన్, హరిఫుద్దీన్, సురేందర్ రెడ్డి, రాజన్, ప్రదీప్, ఎండీ ఆలీ, షాదుల్లా, సంతోష్ చారి, కార్యకర్తలు ఉన్నారు.

అల్వాల్‌లో..



అల్వాల్‌లో..

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అల్వాల్ పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ ప్రచారం మచ్చ బొల్లారం మహాత్మాగాంధీ నగర్ నుంచి కృష్ణానగర్, చంద్రానగర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రాజ్‌జితేందర్ నాథ్, నాయకులు సంపత్ యాదవ్, కార్యకర్తలు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కాలనీలలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కుర్మల్ గూడలోని 10వ డివిజన్‌లోని ఇంద్రానగర్,జె.ఎస్.ఎన్.యూ.ఆర్.ఎం కాలనీలో పర్యటించి కాలనీ సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాయకులు ఆనంద్ రెడ్డి, మధు, ఎల్లేష్, జంపయ్య,కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురంలో సంగీతారెడ్డి ప్రచారం

నవతెలంగాణ-చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్‌లో కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మేజార్టీ ఇవ్వాలని ఆయన సతీమణి సంగీతారెడ్డి ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్‌లో కేవీఆర్ గెలుపు ఖాయమైందన్నారు. బీజేపీకి కంచుకోటగా ఉన్న ఆర్కేపురం డివిజన్ మరోసారి ఆశీర్వాదించాలని అన్నారు.

జిల్లాకు వ్యయ, జనరల్, పోలీస్ పరిశీలకుల నియామకం

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరి-07 పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు ఎన్నికల కమిషన్ వ్యయ, జనరల్, పోలీస్ పరిశీలకులను నియమించినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. వ్యయ పరిశీలకులైన మనోజ్ అలోయిస్ లక్రా, ఐఆర్ఎస్, ధవ్ భోళా, ఐఎ అండ్ ఏఎస్, జనరల్ అబ్జర్వర్‌గా డాక్టర్ ఎం.ఎస్.ప్రియాంక శుక్లా ఐఏఎస్, పోలీస్ ఆబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఎన్నికల అంశాలపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల అభ్యర్థులు, ఎన్నికల పరిశీలకులకు సలహాలు, సూచనలు, ఫిర్యాదులు చేయాలనుకునేవారు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చును. వ్యయ పరిశీలకులు మనోజ్ అలోఈస్ లక్రా ఫోన్: 7337047775, ధ్రువ భోళా ఫోన్: 7337047778, జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం.ఎస్ ప్రియాంక శుక్లా ఫోన్: 7337047776, పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, ఫోన్: 7337209990 ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే ఈ నెంబర్లలో సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. వీరికి కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులు ఎఫ్-26లో జనరల్, వ్యయ, పోలీస్ అబ్జర్వర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం.ఎస్ ప్రియాంక శుక్లా ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు పరిశీలకులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివరించారు. జిల్లా నుంచి పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ, జనరల్, పోలీస్ పరిశీలకులు పరిశీలిస్తారని, ఎన్నికలు ముగిసేంత వరకు వీరు జిల్లాలోనే అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన శ్రీచైతన్య, రిషి జూనియర్ కళాశాలల విద్యార్థులు



నవతెలంగాణ- ఘట్కేసర్

ఇంటర్ ఫలితాల్లో ఘట్కేసర్‌లోని శ్రీచైతన్య, రిషి జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో డి.హర్షిత 990, బి.కల్యాణి 988, ఎంపీసీలో ఎల్.మానస 986, మనీషా 981, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బి.రిషిత 462, ఎం.మాధూరి 460, ఫాతీమ 432, సీఈసీలో ఎం.మచ్చేందర్ 481 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పద్మారెడ్డి, చైర్మెన్ పద్మారెడ్డి, డైరక్టర్లు రవీందర్రెడ్డి, బాబుల్‌రెడ్డి, అధ్యాపక బృందం పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

రాగిడి నామినేషన్‌కు తరలిన నాయకులు



మల్కాజిగిరిలో..

నవతెలంగాణ-మల్కాజిగిరి

బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నుంచి అంతాయిపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందగౌడ్, ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, బొగ్గరపు దయానంద్, వాణీశ్రీదేవి, ఎంబీసీ మాజీ చైర్మెన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్‌గౌడ్, మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీతా రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, రాహుల అంజయ్య, జేసీసీ వెంకన్న, బద్దం పరశురాం రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, కిషోర్ గౌడ్, లడ్డు నరేందర్ రెడ్డి, జీకే హనుమంతరావు, అమీనుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాప్రాలో..

మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి వేసిన నామినేషన్ కార్యక్రమానికి నాచారం డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్‌శేఖర్, మేకల ముత్యంరెడ్డి, మేడల మల్లికార్జున గౌడ్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



కాప్రాలో..

ఎస్బీఎస్ ఎంటర్ప్రైజెస్‌ను ప్రారంభించిన కేఎం ప్రతాప్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని ఐడీఏ జీడిమెట్ల ఫేస్ -1 లో, నూతనంగా నెలకొల్పిన ఎస్బీఎస్ ఎంటర్ప్రైజెస్‌ను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, స్వయం ఉపాధి నెలకొల్పుకోవాలన్నారు. ఎస్బీఎస్ ఎంటర్ ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్స్, ఉండ్రు విల్సన్‌ను, రామకృష్ణను అభినందిస్తూ, శుభాభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, ఆనంద్, రెడ్డి, ఉండు రాజ భూషణం, శాంతా,అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నామినేషన్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. మహిళలు, కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని, గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ ను అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని కోరారు. నవతెలంగాణ - బాలానగర్

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన 'గ్రేటర్'

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో గ్రేటర్ హైదరాబాద్ సత్తా చాటింది. రాష్ట్రంలోనే ఫస్ట్ ఇయర్‌లో రంగారెడ్డి జిల్లా ప్రథమ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ద్వితీయ స్థానాలు దక్కించుకోగా, సెకండ్ ఇయర్ ఫలితాల్లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ద్వితీయ స్థానం, రంగారెడ్డి జిల్లా మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఇక ఫలితాల్లో మరోమారు హైదరాబాద్ జిల్లా చతికల పడింది. ప్రథమ సంవత్సరంలో గతేడాది మాదిరిగా పదో స్థానానికి పరిమితం కాగా, ద్వితీయ సంవత్సరంలో 13 వ స్థానంతో సరిపెట్టుకుంది. మొత్తం మీద ఇంటర్మీడియట్ పరీక్షల్లో గ్రేటర్ హైదరాబాద్‌కు 70 శాతం ఉత్తీర్ణత లభించింది. గతేడాది కంటే ఒక్క శాతం ఉత్తీర్ణత పెరిగినట్టయింది.

ఉత్తీర్ణత ఇలా

ప్రథమ సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా 71.58 శాతం, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా 71.58 శాతం, హైదరాబాద్ జిల్లా 59.90 శాతం, ద్వితీయ సంవత్సరంలో మేడ్చల్ జిల్లా 79.31 శాతం, రంగారెడ్డి జిల్లా 77.63 శాతం, హైదరాబాద్ 65.85 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఫలితాల్లో 'నారాయణ' విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ - కూకట్‌పల్లి

ఇంటర్మీడియేట్ ఫలితాలలో కూకట్ పల్లి జోన్ నారా యణ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన విజయం సాధించారు. ఎంపీసీ మెదటి సంవత్సరం విభాగంలో 10 మంది విద్యార్థులు 470 కి గాను 468 మార్కులు, 56 మంది విద్యార్థులు 467 మార్కులు సాధించారు. బైపీసీ మెదటి సంవత్సరం విభాగంలో నలుగురు విద్యార్థులు 440 కి గాను 437 మార్కులు, ఆరుగురు విద్యార్థులు 436 మార్కులు సాధించారు.రెండో సంవత్సరం విభాగంలో 993 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ అద్భుత విజయం ఒక్క నారాయణ విద్యా ర్థులకు మాత్రమే సాధ్యమని మరొక సారి నిరూపించారని పేర్కొ న్నారు. ఈ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ శ్రీనివాసరావు , ఏజీఎం రమేష్, ప్రిన్సిపాల్స్ ఈ సందర్భంగా అభినందించారు.



కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి చెందిన మరో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి వేముల స్వాతి అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.

రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిన చింతల్ భాగ్యరధి కళాశాల విద్యార్థులు

- కళాశాల ఆవరణలో అధ్యాపకులు,విద్యార్థుల సంబరాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట

వెలువడిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో చింతల్‌లోని భాగ్యరధి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో బై.పి.సి. విభాగంలో అఫ్షాన్ జబీన్(438/440) మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. సి.ఈ.సి. విభాగంలో షాహిమా (492/500) మార్కులు, ఎం.పీ.సీ విభాగంలో ఎల్.రవీనా (466/470) మార్కులతోపాటు ఎం.ఈ.సి. విభాగంలో బి.నందిని (485/500) మార్కులతో తిరుగులేని విజయాన్ని సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎం.పీ.సీ.విభాగంలో బి. శబ్నం(979/1000) బై.పి.సి.విభాగంలో షేక్ రషీద్(972/1000), ఎం.ఈ.సి.విభాగం లో ఎస్.సౌమ్య (914/1000), సీ.ఈ.సీ.విభాగంలో సి.హెచ్.సాయి చందన(976/1000) అత్యధిక మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికే తలమానికంగా నిలిచారని కళాశాల యాజమాన్యం విద్యార్థులు కళాశాల ఆవరణలో బుధవారం బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను, తల్లిదండ్రులను సన్మానించారు.

కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు తదుపరి సంవత్సరం ఎటువంటి ట్యూషన్ ఫీజు లేకుండా ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మార్కులు సాధించినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత కొన్నేండ్లుగా తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తామని పేర్కొన్నారు. డైరెక్టర్లు కె.రామకృష్ణ,నల్లా జయశంకర్ గౌడ్,జీ.రమేష్ బాబు, సీహెచ్.గోవిందరెడ్డిలు మాట్లాడుతూ చింతల్ పరిసర ప్రాంతాల్లో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధి స్తున్నామన్నారు. పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పించడంలో భాగ్యరధి కాలేజీ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. గత 14 సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్న భాగ్యరధి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడానికి విద్యార్థులకు తగిన సూచనలిచ్చిన అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ విజయపరంపర ప్రతీ సంవత్సరం కొనసాగించాలని అందుకు తమ డైరెక్టర్లు ఎప్పుడు విద్యార్థులకు, అధ్యాపకులకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు.

'ఎస్సార్ శ్రీ గాయత్రీ' విద్యార్థుల అద్భుత ఫలితాలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

రాష్ట్ర ఇంటర్ ఫలితాలలో ఎస్సార్ శ్రీ గాయత్రి విద్య సంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి , తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహము వలన ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఎస్సార్ శ్రీ గాయత్రి విద్యాసంస్థల ప్రతినిధులు తెలిపారు.

జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ ,సీఈసీ, ఎంఈసి విభాగాలలో... కె. ప్రజ్వలిత రెడ్డి ఎంపీసీ - 468, డి. మోనాల్ ఎంపీసీ - 468, బి . రుత్విక్ ఎంపీసీ - 468, ఏ వైశాలి బైపీసీ - 438, సి వినయ్ కుమార్ బైపీసీ - 438, జి శ్రావ్య ఎంఈసి -495, టి స్పందన సీఈసీ - 493,

సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి , సీఈసీ విభాగాలలో.. వి. తేజస్విని బైపీసీ - 992, పి హన్సిక ఎంపీసీ - 991, బి శివాని ఎంఈసి - 982, వి కరోలిన్ సీఈసీ - 979, జూనియర్, సీనియర్ ఇంటర్ ... ఆపైన ఎంతో మంది విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించారు. ప్రతీ విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, సూక్ష్మ ప్రణాళిక వలన ఈ ఫలితాలు అని.. కేవలం కొంతమంది విద్యార్థులకు పరిమితం కాలేదని విద్యాసంస్థల ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ ఏ సంతోష్ రెడ్డి, డీజీఎం బి భగవాన్ రెడ్డి, అకాడమిక్ డెన్ కే. శ్రీనివాస్, జోనల్ ఇన్‌చార్జి సిహెచ్ నరేష్ , ప్రిన్సిపాల్స్, బోధన , బోధనేతల సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

రంజిత్ రెడ్డిని గెలిపించాలి : కార్పొరేటర్ దొడ్ల

నవతెలంగాణ - కూకట్‌పల్లి



కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన డివిజన్ పరిధిలోని, పీజేఆర్ నగర్ లో పాదయాత్ర చేస్తూ, ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ, హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆసక్తి ఉన్నవారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాలనీలోని గడప గడపకు కార్పొరేటర్ కరపత్రాలు పంచుతూ, రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, యాదగిరి, అగ్రవాసు, మహేష్, వసంత, సిద్ధయ్య, మీసాల జనయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీని తలపించిన రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి ఘట్టమైన నామినేషన్ల సమర్పణ పర్వంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం విజయోత్సవ ర్యాలీని తలపించింది. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ల ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ నామినేషన్ దాఖల కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ.. గత పదేండ్ల కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వంద రోజుల కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్సీలు సురభీ వాణి , శంభీపూర్ రాజు , ఎమ్మెల్యేలు మల్లారెడ్డి , కేపీ.వివేకానంద , దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'విజ్ఞాన్' విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-దుండిగల్

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విజ్ఞాన్ కళాశాల నిజాంపేట్ మేడ్చల్ బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారని విజ్ఞాన్ విద్య సంస్థల వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో బి. రష్మితాచౌదరి 987, డి. పూర్ణశ్రీ 987, పి. కీర్తి రెడ్డి 987,ఈ.నిషితా రెడ్డి 987 ,సి.హెచ్ పూజిత 987 అత్యుత్తమ ఫలితాలు సాధించగా, బైపిసి లో డి.శివ నందిని 981 అత్యధిక మార్కులను సాధించారన్నారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో 470 మర్కులకు గాను యస్.అఖిల 467 అత్యుత్తమ మార్కులతో పాటుగా, విద్యార్థులు 466,466,466, 465,465, 465,465,465 మార్కులు సాధించారని, బై. పి. సిలో ఎం. ప్రణవి 440 మార్కులకు గాను 435 అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల వైస్ చైర్ పర్సన్, ప్రిన్సిపాల్స్ ఫ్రాన్సిస్ ప్రసాద్ లు విద్యార్థులను అభినందించారు.

ఈటల ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీవారి ఆలయ ప్రాంగణంలో గల సాలసర్ హనుమాన్ దేవాలయంలో ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం పలు ప్రాంతాలలో బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలతో ప్రజలను మభ్య పెడుతున్నారని.. ప్రజలు నమ్మదని హితువు పలికారు. బీజేపీ జిల్లా నాయకులు గిరివ ర్ధన్ రెడ్డి, చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు కే. పున్నారెడ్డి,ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, సాలసర్ హనుమాన్ ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

సరైన ధ్రువ పత్రాలు చూపెట్టి వాహనాలు తీసుకెళ్లాలి

- కూకట్‌పల్లి సీఐ కృష్ణ మోహన్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ద్విచక్ర వాహనాల ఒరిజినల్ ధ్రువ పత్రాలు చూపెట్టి తమ ద్విచక్ర వాహనాలను తీసుకెళ్లాలని, లేని యెడల ఆ వాహనాలకు వేలం నిర్వహిస్తామని కూకట్ పల్లి సీఐ కృష్ణ మోహన్ఒక ప్రకటనలో తెలిపారు. కూకట్ పల్లి ప్రాంతంలో 22 గుర్తు తెలియని ద్విచక్ర వాహనాలను గుర్తించిన పోలీసులు వాటిని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచినట్టు చెప్పారు. ఆ వాహనాలకు సంబంధించిన రిజిస్టర్ నంబర్ల పై వచ్చిన యజమానుల అడ్రస్‌లకు ఇప్పటికే రెండు సార్లు రిజిస్టర్డ్ పోస్ట్‌ల ద్వారా నోటీసులు పంపించామని తెలపారు. అట్టి వాహనాలకు సంబంధించిన యజమానులు, ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని, కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చి, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కలిస్తే డాక్యుమెంట్స్ ను పరిశీలించి వాహనాలు అప్పగిస్తామని చెప్పారు. లేని యెడల చట్ట ప్రకారంగా ఆ వాహనాలను యాక్షన్ (వేలం) వేస్తామని తెలిపారు.

'రాగిడి' నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్



నవతెలంగాణ - కూకట్ పల్లి

బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి వెళ్లి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి చూసే ప్రజలు రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తారని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

బాలానగర్ : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, మహిళలు కలిసి తరళి వెళ్లారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరిగిందని, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



ఫలితాల్లో సత్తా చాటిన 'రెయిన్ బో'



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ఇంటర్ ఫలితాల్లో రెయిన్ బో ఇంటిగ్రేటెడ్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి , తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహము వలన ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కరస్పాండెంట్ ఏ శాంతి కుమార్ యాదవ్, ప్రిన్సిపల్ ప్రత్యూష కోలన్ తెలిపారు.

జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ ,సీఈసీ, ఎంఈసి విభాగాలలో...

కీర్తిక సిర్వి ఎంఈసీ 958/1000, టేకుమట్ల పావని బైపీసీ 952/1000, అయేషా తస్నీమ్ ఎంఈసి 938/1000, పి అనిత బైపీసీ 920/1000, టి గౌతమి 920/1000,

సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి , సీఈసీ విభాగాలలో....

ఎన్ . లావణ్య - బైపీసీ - 430/440, ఎం అంజలి - సీఈసీ - 484 /500, వై. అక్షయ - ఎంపీసీ 435/470, జై నిఖిత - ఎంఈసి 460/500, ఖుషి - సీఈసీ -459/500, డింపల్ భటి - ఎంఈసి - 455/500, అయేషా అఫ్రీన్ - సీఈసీ 454/500, షాజీయ సుల్తానా సీఈసీ 435/500 సాధించారు.

జూనియర్, సీనియర్ ఇంటర్ ... ఆపైన ఎంతో మంది విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించారు. ప్రతీ విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, సూక్ష్మ ప్రణాళిక వలన ఈ ఫలితాలు కేవలం కొంతమంది విద్యార్థులకు పరిమితం కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ శాంతి కుమార్ యాదవ్, ప్రిన్సిపాల్ ప్రత్యూష కోలన్, ఉపాధ్యాయుల బృందం, బోధనేతర సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలి

- మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

నవతెలంగాణ-నాగోల్

ఆర్యవైశ్యులు వ్యాపారంతో పాటు సామాజిక సేవ, రాజకీయాల్లోనూ రాణించేలా కృషి చేయాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ సూచించారు. బుధవారం ముషీరాబాద్‌లో వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్టు ఆధ్వర్యంలో వాసవీ ఆర్యవైశ్య టి.జి.లక్ష్మి, వెంకటేష్‌ల పేరిట నూతనంగా నిర్మించిన లేడీస్ హాస్టల్ గృహ ప్రవేశ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీజీ వెంకటేష్ దంపతులు హాజరయ్యారు. ఈసందర్భంగా తొలుత ప్రత్యేక పూజల అనంతరం ఇంటర్నేషల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, వాసవీ ఆర్య వైశ్య హాస్టల్ ట్రస్టు చైర్మెన్ గంజి రాజమౌళిగుప్తాలతో కలిసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కొత్తగా నిర్మించిన లేడీస్ హాస్టల్ పేద వైశ్య విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. పేద వైశ్య విద్యార్థుల సౌకర్యార్థం వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులందరినీ ఐక్యపర్చడంతోపాటు పేద వైశ్యులకు చేయూతనిచ్చేలా ఐవీఎఫ్ కృషి చేస్తుందన్నారు. వైశ్యులు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లోనూ రాణించేలా కృషి చేయాలన్నారు. గంజి, రాజ మౌళి గుప్తా మాట్లాడుతూ.. వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్టు ద్వారా ఉన్నత విద్య అభ్యసించే పేద వైశ్యులకు ఉచిత వసతితోపాటు సివిల్స్ ప్రిలిమినరీ పాస్ అయిన వారికి రూ. లక్ష చొప్పు న స్కాలర్షిప్లను అందజేస్తున్నట్లు తెలిపారు. పేద వైశ్యుల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైశ్యసంఘం, హాస్టల్ ట్రస్టు ప్రతినిధులు గెల్లి రమేష్, గెల్లి ప్రభాకర్, ముత్యాల సత్తయ్య, గౌరి చంద్రయ్య, కె.మల్లికార్జున్, వనం యాదయ్య, పీఎస్ఆరమూర్తి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | ఏప్రిల్ 25, 2024 | www.navatelangana.com



తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట చంద్రశేఖర్‌రావు రాష్ట్ర వ్యాప్తంగా బస్‌యాత్ర ప్రారంభించారు. జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్‌లు పాల్గొనిస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్ కుమార్ పటేల్,దేదీప్యరావు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
నవతెలంగాణ-జూబ్లీహిల్స్

తనిష్క్‌లో గ్లామ్ గోల్డ్ కలెక్షన్ పై అవగాహన

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రముఖ ఆభరణాల సంస్థ తనిష్క్ గోల్డ్ నూతనంగా అందుబాటులోకి తెచ్చిన గోల్డ్ జ్యువెలరీపై అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. బంజారాహిల్స్‌లోని తనిష్క్ జ్యూవెలరీలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఇమేజ్ కన్సల్టెంట్ వ్యవస్థాపకురాలు బంధిత ఎస్.పాత్రో ముఖ్య అతిథిగా హాజరైన మహిళలకు అవగాహన కలిగించారు. ప్రత్యేకంగా రూపొందించిన ఇయర్ రింగ్స్ బ్రాస్లెట్ నెక్లెస్‌లు ఇందులో ప్రదర్శించారు. వర్కింగ్ ఉమెన్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన దైనందిన జ్యూవెలరీ అద్భుతంగా ఉంటుందని డిజైనర్ దేవ శ్రీవర్మ తెలిపారు.

శ్రీ సరస్వతి కాలేజీ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

బుధవారం తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో బంజారాహిల్స్ రోడ్ నెం.10లోని శ్రీ సరస్వతి జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో రుషి(437)లతో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించగా, కార్తీక్(436) మార్కులతోరాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో స్నిగ్ధ(470) మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు, జస్మిత (465) మార్కులు సాధించారని కాలేజీ చైర్మెన్ రామసుబ్బయ్య నాయుడు తెలిపారు. అనంతరం సంస్థ డైరెక్టర్ సునీల్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో ఎంఈసీలో హర్షిణి 488 మార్కులు, వర్ష 473 మార్కులు, సీఈసీలో జవేరియా 449 మార్కులు, కరుణ 428 మార్కులు,రెండో సంవత్సరం బైపీసీలో హర్షిణి 987 మార్కులు, ఎంపీసీ రెండో సంవత్సరంలో వాసవి 965 మార్కులు, ఎంఈసీ విభాగంలో అవంతిక 971 మార్కులు సాధించారన్నారు.కాలేజీ ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ తమ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణత, రెండో సంవత్సరంలో 95 శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థి, విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా పల్లె లక్ష్మణ్ గౌడ్

నవ తెలంగాణ-కంటోన్మెంట్



కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ నియోజవర్గ నూతన ఎన్నికల ఇన్‌చార్జిగా, సీనియర్ కాంగ్రెస్ నేత పల్లె లక్ష్మణ్‌గౌడ్ నియ మించినట్లు సిఎం రేవంత్ రెడ్డి బుధవారం ప్రకటిం చారు. పల్లె లక్ష్మణ్ గౌడ్ ఏఐసీసీ సభ్యుడిగా, హైదరాబాద్ ఎంపీగా గతంలో పోటీ చేసినట్లు తెలిపారు. గురువారం సాయం త్రం అన్ననగర్ చౌరస్తాలో భారీ ఎత్తున నిర్వహించే జరిగే రోడ్డు కార్నర్ మీటింగ్ ఏర్పాట్లను శ్రీగణేష్‌తో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ కంటోన్మెంట్ అసెంబ్లీ సీట్లను భారీ మెజారిటీతో కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

స్వతంత్ర అభ్యర్థిగా మాజీ కేంద్రమంత్రి సర్వే నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్య నారాయణ బుధవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు. సాదాసీదాగా వచ్చి రిటర్నింగ్ ఆఫీసర్ మధుకర్ నాయక్ నామినేషన్ పట్టణాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో ఉందని అందుకోసం తాను మల్కాజ్‌గిరి పార్లమెంట్ కంటోన్మెంట్ స్థానాలకు స్వతంత్ర అభ్య ర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. సత్యనారాయణ ఒకసారి కేంద్ర మంత్రి, ఓసారి పార్లమెంట్ సభ్యుడిగా తొలిసారి తెలుగు దేశం పార్టీ ఆవిభజన సందర్భంగా ఆయన మొదటి ఎమ్మెల్యేగా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రమాదంలో ఉందని, గెలుపు గుర్రాలకు కాకుండా...కుంటి గుర్రాలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. సీనియర్లకు ప్రాధాన్యత లేదు.జంపు జిలానీలకు టికెట్లు ఇచ్చారని, కుంటి గుర్రాలకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. సీనియర్లను కాదని..జంపు జిలానీలకు టికెట్ ఇవ్వడడమేమిటని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు.

సర్వేల పేరుతో అన్యాయం చేశారు

మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ఆవేదన



నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సర్వేల పేరిట తనకు అన్యాయం చేసిందని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ అసెంబ్లీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తాను కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్టాన వర్గం ఇప్పటికైనా తనను గుర్తించి బిఫామ్ ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఎంతో కాలం నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని వివిధ హెూదాల్లో పార్టీలో పని చేస్తూ కన్నతల్లి కన్నా ఎక్కువగా ఆదరించి జనరల్ సీట్లో కూడా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడిగా మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసే అవకాశం ఇచ్చి కేంద్ర మంత్రిగా చేశానన్నారు.

పద్మారావు గౌడ్ పాదయాత్ర

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కుమద్దతుగా, రెహమత్ నగర్ డివిజన్ శ్రీరా మ్ నగర్ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య సీనియర్ నాయకుడు లియాఖత్ అలీ , రెహమత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు, బూత్ స్థాయి నేతలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సెంట్‌మార్క్స్ ప్రభంజనం





నవతెలంగాణ-సిటీ బ్యూరో

ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలు ఉత్తమ ఫలితాలు సాధించారని, ఉపాధ్యాయులు చేసిన కృషి వల్లే ఈ ఫలితాలు అద్భుతంగా వచ్చాయని సెంట్ మార్క్స్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్లు ఎస్. శైలేందర్, ఎస్.గాయత్రి అన్నారు. బుధవారం ఇంటర్ ఫలితాలు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు కాలేజీకి సంబరాలు చేసుకున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి వల్లే మంచి ఫలితాలను విద్యార్థులు సాధించారని ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సాయి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ ఫలితాలు సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందని, రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలను సాధించార న్నారు. ఈ కళాశాలలో చదివిన అంచల్ అగర్వాల్ అమ్మాయికి 500కి గాను 490 టాపర్‌గా మార్కులు వచ్చాయని, అను వర్షిక అమ్మాయి 500కి గాను 479 మార్కులు, చరణ్ తేజ, సాయి సంధ్య యామిని, వేదశ్రీ, అద్భుతంగా మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఇటువంటి విజయాలను అందిస్తున్న కళాశాల డైరెక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 1)అంచల్ అగర్వాల్490 మార్కులు, కాలేజీలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపా ధ్యాయులు డైరెక్టర్లు ప్రిన్సిపల్ కేక్‌కట్ చేశారు. అనంతరం సంబరాలు జరుపుకున్నారు.



ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కే.వెంకన్న కళాశాల విద్యార్థులు





అభినందించిన ప్రిన్సిపాల్ అధ్యాపకులు

నవతెలంగాణ-ఓయూ

బుధవారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల అయిన విషయం తెలిసిందే. ఇంటర్మీడియట్ ఫలితాల్లో తార్నాకలోగల కె.వెంకన్న జూనియర్ కళశాల విద్యార్థులు వివిధ గ్రూప్స్ లో సత్తా చాటుకున్నారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్క్స్ గాను విక్రాంత్ రెడ్డి, జె.సాహితీ 465 మార్క్స్ సాధించారు. బైపీసీలో 440 మార్క్స్‌గాను జి.శివమణి, ఆర్.శ్రీగౌతమి 434 మార్క్స్ సాధించారు. 50శాతం పైగా విద్యా ర్థులు 400పైన మార్క్స్ పొందారు. ఇక ద్వితీయ సంవత్సరం ఎంపీసీ1000 మార్క్స్ గాను జి.సాత్విక్ 975, బి. శరణ్య 964 మార్క్స్ పొందారు. బైపీసీలో సీహెచ్ అమూల్య 913 మార్క్స్ సాధించారు. ద్వితీయ సం వత్సరంలో 50శాతం విద్యార్థులు ఎ గ్రేడ్‌ను సాధించారు. ఈ ఫలితాలు మా విద్యా బోధనకు మారుపేరు అని ప్రిన్సిపాల్ కొర్రె. రాంబాబు అన్నారు. నేడు ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమ క్షంలో ప్రోత్సాహంగా సత్కరించనున్నట్టు రాంబాబు పేర్కొన్నారు. ఇక విద్యార్థులకు చైర్మెన్ కొర్రె. వెం కన్న, అకాడమీక్ చీఫ్ సునీల్ కుమార్ బాదల్, వైస్ చైర్మెన్ కంచ భిక్షపతి, అధ్యాపకులు అభినందించారు.

దొంగతనాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి



నవతెలంగాణ-బేగంపేట

దొంగతనాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పాట్ మార్కెట్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మాన్‌అశోక్ షేర్మల్‌జైన్ అన్నారు. బుధవారం పాట్ మార్కెట్ జువెలర్స్ అసోసి యేషన్ కార్యాలయంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొంగతనాలకు సంబంధించిన పలు సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇక్కడ 46 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఉపాధ్యక్షుడు పరస్మల్ రాంక, సెక్రెటరీ సురేష్ కొటారి, కోశాధికారి సురేష్ చెంచాతి, జాయింట్ సెక్రెటరీ సునీల్ కుమార్ బోరా,, సలహా దారుడు చంపాలాల్ రావల్ అనేకమంది అసోసియేషన్ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన మాస్టర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



ఇంటర్ ఫలితాలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ వద్ద గల మాస్టర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ సంవత్సరం కూడా రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు.కళాశాల డైరెక్టర్ కె.రమేష్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ సాధించిన విద్యార్థు ల ను అభినందించారు. ద్వితీయ సంవత్సరంలో నలు గురు విద్యార్థులు, ప్రథమ సంవత్సరములు 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధిం చారు. వారి వివరాలు తెలుపుతూ ద్వితీయ సంవత్స రంలో 1.సుమయ్ బేగం ఎంపీసీ 987/1000, 2.ఎన్. స్వప్న ఎంపీసీ 976/1000, 3. నదియా ఖాటూన్ సీఈసీ 972/1000, 4. శ్రీవాస్తవ్ అవంతి సిఈసి 952/1000, రాష్ట్రస్థాయి మార్కులు సాధిం చారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో 12 మంది రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. 1. సయ్యద్ సలీమా ఎంపీసీ 467/470, 2.కే.దుర్గా ఎంపీసీ 465/470,3.కురవరాజు ఎంపీసీ 465/470, 4.ముస్కాన్‌బేగం ఎంపీసీ 464/470, 5.రోజు మేరీ ఎంపీసీ 464/470, 6.మహమ్మద్ అబ్దుల్ రహీం బైపీసీ 433/440, 7.శ్రావ్య యాదవ్ ఎంఇసి 493/500,8.బినూతన ఎంఈసీ 492/ 500, 9.షహీన్‌బేగం ఎంఈసీ 491/500, 10. సమ్రీన్ బేగం సీఈసీ 492/500, 11.నటరాజ్ నివృత సీఈసీ 489/500, 12. జువేరియా మెహెక్ సిఇసి 485/500, ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాల డైరె క్టర్ మాట్లాడుతూ, తమ విద్యార్థులు గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధిస్తూ తమ ప్రత్యేకతను చాటు తున్నారన్నారు. విద్యార్థుల విజయంలో అధ్యాపకులు వ్యక్తిగత పర్యవేక్షణ ,నాణ్యమైన విద్యతోపాటు తల్లిదండ్రుల సహకారం ఉందన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ పేరు ప్రఖ్యాతులు దశ దిశల్లో చాటాలి


ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో సివిల్స్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విజేతలకు ఘన సత్కారం

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ 107వ, వ్యవస్థాపక దినోత్సవాన్ని (ఫౌండేషన్‌డే) బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో ఆనందోత్సాహాల మధ్య విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు జరుపుకున్నారు. ఆర్ట్స్ కళాశాలలోని 133 హాల్లో ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఈ సభకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావు అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా ఆయన స్వాగత ఉపన్యాసం చేస్తూ ఓయూ చరిత్రతో పాటు ఔన్నత్యాన్ని వివరించారు. ఇటీవల కాలంలో ఆర్ట్స్ కళాశాల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు సాధించిన విజయాలు గురించి వివరించి చెప్పారు. విద్య పరిశోధనలో ఆర్ట్స్ కళాశాల ఎలా ముందుకు సాగుతున్నదో ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావు వివరించారు. పోటీ పరీక్షల్లో విజేతలైన వారికి పెద్ద ఎత్తున సన్మానించడం, అభినందించడం ఓయూ చరిత్రలోనే ఆర్ట్స్ కళాశాలలో ఇదే మొదటిసారి అని అన్నారు. వ్యవస్థాపక దినో త్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ రిజిస్టార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. వందేండ్లకు పైగా చరిత్ర కలిగిన ఓయూ నూట ఏడవ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరు పుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్య -పరిశోధనలోనే కాకుండా వివిధ ఉద్యమాల్లో ప్రఖ్యాతి పొంది విజయాలు సాధించిన చరిత్ర ఓయూకు ఉందని వివరించారు. ప్రపంచ దేశాలకు చెందిన యూనివర్సిటీలలో ఓయూ ఒక పేరు సంపాదించి కీర్తి ప్రతిష్టలు పొందుతుండడం ఓయూ విద్యార్థులు,అధ్యాపకులు,ఉద్యోగులకే కాకుండా తెలంగాణ సమాజానికి ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఓయూ కీర్తిని ప్రతి ష్టను మరింత ముందుకు తీసుకుపోతూ మరె న్నో విజయాలు సాధించాల్సిన అవసరం ఉం దని, ఇందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను పంచుకోవాలని ఆయన కోరారు. గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్ సంస్థానం ఏడో నిజాం మనమడు నవాబ్ మీర్ నజఫ్ అలీ ఖాన్,ఓఎస్డీ ప్రొ.బి.రెడ్యానాయక్, ఓయూ ఫౌండేషన్ డే సెలబ్రే షన్స్ కమిటీ చైర్మెన్ ప్రొ. సి.ఖాసిం తదితరులు పాల్గొని మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్‌కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బీసవేణి రామ్ షఫర్డ్, ఫౌండేషన్ డే కన్వీనర్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు వివిధ డిపార్టుమెంట్ల హెడ్స్ బీఓఎస్ చైర్మెన్ ,ప్రొఫెసర్స్ విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీ పరీక్షల్లో విజేత లైన 200 మంది ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల కు సర్టిఫికెట్ అందించడంతోపాటు మెమెంటో, శాలువాతో వారిని సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల నిర్మాణ సమయంలో ఆర్కిటెక్ట్‌గా వ్యవహరించిన బెల్జియం దేశానికి చెందిన ఎర్నస్ట్ జాస్పర్ చిత్రపటాన్ని 133 హాల్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణతో పాటు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావులు ఆవిష్కరించారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణేష్ నామినేషన్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా బుధవారం కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణేష్ నామినేషన్లు దాఖలు చేశారు. కంటోన్మెంట్ రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్ నామినేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. గణేష్‌తో పాటు పార్టీ పలువురు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ ఎమ్మెల్యే సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం సికింద్రాబాద్ మహంకాళి ఆలయం నుండి భారీ ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ కార్యాల యంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిత్‌రెడ్డితో కలిసి నామినేషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, అజహరుద్దీన్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓయూలో ఘనంగా ప్రారంభమైన '2కె రన్'

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. లక్షలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రారంభించి 107 సంవత్సరాల సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను 2కె,రన్‌ను ఓయూ వీసీ ప్రొ. రవిందర్ ప్రారంభించారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాల నుంచి ప్రారంభమైన 2కె రన్ ఆర్ట్స్ కళాశాల ఎదు రుగా ఇటీవలే ఆవిష్కృతమైన సెంటినరీ పైలాన్ వరకు సాగింది. ఉస్మానియాతో ప్రత్యక్షంగా పరోక్షంగా అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరూ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ప్రొ. రవిం దర్ పిలుపునిచ్చారు. మూడేండ్లుగా క్రమం తప్పకుండా ఉస్మానియా తక్ష్ పేరుతో విశ్వవిద్యాలయ వార్షికోత్స వాలను జరుపుతున్న విషయాన్ని గుర్తు చేశారు. కనెక్ట్ టు రీ కనెక్ట్ పేరుతో పూర్వ విద్యార్థులను ఓయూ అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన విధానాన్ని వెల్లడించారు. యూపీఎస్సీ సివిల్స్ సహా ఇటీవల వెల్లడైన పోటీ పరీక్షల ఫలితాల్లో ఉస్మానియా విద్యార్థులు అగ్రభాగాన నిలచారన్నారు. ఇది ఓయూ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేస్తుందన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ మా ట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయ విజయపతాకాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. వార్షికోత్సవాల సందర్భంగా ఆయా విభాగాలు ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. పెద్ద ఎత్తున విద్యార్థుల భాగస్వామ్యంతో ఉస్మానియా తక్ష్ 2024 నూతన ఉత్తేజంతో ప్రారంభమైందని యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి.మల్లేశం అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులకే పరిమితం కాకుండా సాధారణ ప్రజలను సైతం భాగస్వామ్యం చేసేలా రెండో రోజు ఓపెన్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడో రోజు 26న ఠాగూర్ ఆడిటోరి యంలో జరగనున్న ఓయూ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. వాక్‌లో ప్రొఫె సర్స్ ,ఉద్యోగులు , విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూజీసీ డీన్ ప్రొ.గడ్డం మల్లేష్, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య రాజేంద్ర నాయక్ సహా ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, అధ్యా పకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యా ర్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పైలాన్ వద్ద 2కె నడక ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురను అలరించాయి.



సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ సందర్భంగా యూసుఫ్ గూడా చెక్‌పోస్ట్ నుండి కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆధ్వ ర్యంలో ప్రత్యేక వాహనాలలో భారీగా యువ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా బోరబండ డివిజన్ నుండి మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫషియుద్దీన్ ఆధ్వర్యంలో, బస్సులలో భారీగా కార్యకర్తలు, మహిళలు ర్యాలీగా తరలి వెళ్లారు.
నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అందరూ కళాకారులు కాలేరు

నవతెలంగాణ-కల్చరల్

ప్రతి ఒక్కరూ కళాకారులు కాలేరని ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత వున్నతాధికారి మరసింహప్ప అన్నారు. మోహన కష్ణ శోభా రాజు శాస్త్రీయ సంగీతం లలిత సంగీతాన్ని సమంగా ప్రచారానికి తమ వంతు కషి చేస్తు న్నారని ప్రశంసించారు. శ్రీ త్యాగ రాయ గానసభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై ప్రముఖ మహిళా సంస్థ రాగ రాగిణి నిర్వహణ లో ప్రముఖ గాయ కులు డి వీ మోహన్ కష్ణ శోభా రాజులకు ఆత్మీయ సత్కారం చేశారు ముఖ్య అతిథిగా నరసింహప్ప పాల్గొని మాట్లాడుతూ సంప్రదాయ సంగీతం మరుగు పడకుండా కాపాడుకోవాలన్నారు. సత్కార గ్రహీత శోభారాజు మాట్లాడుతూ మోహన్ కష్ణ కష్ట నష్టాలకు ఓర్చుకొని చూపు లేకున్నా విఖ్యాత గాయకులు మంగళంపల్లి బాల మురళీ శిష్యునిగా అయన సంగీత వారసత్వాన్ని అందిపుచుకొన్నారని కొనియడారు..ప్రముఖ గాయకుడు హైమవతి భీమన్న అధ్యక్షత వహించిన సభలో సత్య ప్రసాద్ వ్యాఖ్యానం చేశారు.

ప్రజల పక్షాన ప్రశ్నిస్తా : మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఇలానే ఉంటే భవిష్యత్తులో కాంగ్రెస్ అడ్రెస్ లేకుంటా పోతదనీ సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు ఎమ్మా ర్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మా దిగ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ "లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మార్పీఎస్ సంఘాల నాయ కులతో కలిసి ఆయన మాట్లాడారు. కులాలు తెగల పట్ల అభిమానం ఉండొచ్చు కానీ కులతత్వం ఉండొ ద్దని, కులతత్వ పోకడల వాళ్ళ తీసుకుంటున్న నిర్ణ యాలు ద్వారా అన్ని వర్గాలకి దూరం అవుతున్నా రని, అయినా ఆయన అదేపోకడ పాటించడం అవ స రమా అని ప్రశ్నించారు. మొదటి రోజు నుంచి ఇంటలిజెన్స్ నుంచి మొదలుకొని అన్ని కీలక ఆఫీసర్ నియామకంలో రెడ్డి కులతత్వమే కనిపిస్తుందనీ ప్రజలు సైతం ఆ విషయాన్ని గమనిస్తున్నారన్నారు. ఒక్క సింగల్ కాస్ట్కి, ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ ఇప్పి ంచారని సీఎం, అగ్రకులలలో బ్రాహ్మణా, కమ్మ , వెలమ వాళ్ళకి అవకాశాలు ఇచ్చారని అది సాధ్యం కాదని, నా తరవాత సీఎంగా కోమటిరెడ్డి వెంకట రెడ్డి అర్హులు అని రేవంత్ రెడ్డి అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అర్హులు అని చెప్పా లేదని స్పష్టం చేశారు. బీసీ మంత్రిగా కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, గిరిజన మంత్రిగా సీతక్క, ఇతర జాతుల వారిలోదామోదర్ రాజనరసింహ, ఉండగా మైనార్టీ మంత్రి ఒక్కరూ లేరా?కాంగ్రెస్ పార్టీ నువ్వే గెలిపించి నట్టు అధిష్టానం నమ్మింది అందుకే సీఎంగా చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేస్ విచా రణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని సాంబ శివరెడ్డినే ఎం దుకు నియమించారనీ, రెడ్డియేతర ఆఫీసర్స్ పట్ల నమ్మకం లేదా అని ప్రశ్నించారు. నామినేషన్‌కి ఒక్క రోజు గడువు ఉన్న ఇంకా ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్‌లో ఎందుకు ఏకాభిప్రాయం రాలేదనీ ఎస్సీ రిజర్వేషన్ స్థానంలో ఎలా ఏకాభిప్రాయం వచ్చిందనీ సమాధానం చెప్పాలని, ప్రజల పక్షాన తాను అడుగుతున్నానని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. అత్యధిక శాతం ఉన్న బీసీలు ఎస్సీ ఎస్టీలను వేరువేరు చేసి చూస్తూ ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్న మైనారిటీలు సైతం వారి అభివృద్ధికి తోడుపాటు అందించిన కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పాలని తెలిపారు.

ఆరో రోజు 26 నామినేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరో రోజు నామినేషన్ల జోరు కొనసాగింది. హైదరా బాద్, సికింద్రాబాద్ రెండు లోక్‌సభ స్థానాలకు మంగళవారం భారీ నామినేషన్లు దఖాలయ్యాయి. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం 16 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ సుదీప్ దురిశెట్టికి సమర్పించారు. సికింద్రాబాద్ నియోజక వర్గానికి 10 నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధకారి, జిల్లా అదను కలెక్టర్‌కు దాఖలు చేశారు. ఇదిలావుండగా కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజక వర్గానికి 10 నామినేషన్లను సికింద్రాబాద్ కంటోన్మెంట్ రిటర్నింగ్ అధికారి మధుకర్‌నాయక్‌కు అందజేశారు.

హైదరాబాద్ పార్లమెంట్:

1) శ్యాంసుందర్ రావు (ఇండిపెండెంట్)
2) ఏ. ఉషా కాన్నా (బహుజన ముక్తి పార్టీ)
3) ఎస్.తులసీ (ప్రజా ఏక్తా పార్టీ)
4) ఎండీ ఖలీల్ హైమద్ (ఇండిపెండెంట్)
5) బీ. రాజేంద్రకుమార్ (ఇండిపెండెంట్)
6) ఏ.రజని (ఇండిపెండెంట్)
7) కే.మాదవీలత (బీజేపీ)
8) ఎస్.సూర్య ప్రకాష్ (ఇండిపెండెంట్)
9) జీ.శ్రీనివాస్ యాదవ్ (బీఆర్ఎస్)
10) షేక్ భాషా (దళిత బహుజన పార్టీ)
11) సిలివేరీ నరేష్ (తెలంగాణ జాగీర్ పార్టీ)
12)మహమ్మద్ వలివుల్లా సమీర్ (కాంగ్రెస్)
13) ఎం.రఘుమా రెడ్డి (యుగ తులస పార్టీ)
14) షిరాజ్ అమీనా (కాంగ్రెస్)
15) గంధం సత్యనారాయణ (ఇండిపెండెంట్)
16)కే.లక్ష్మిరాజ్‌కళ్యాణ్‌కుమార్ (తెలంగాణయువశక్తి)

సికింద్రాబాద్ పార్లమెంటరీ:

1) వీ.కే. వియజలక్ష్మి (ఇండిపెండెంట్)
2) ఎస్.శ్రీశైలం (తెలంగాణ రాజ్య సమితి)
3) దానం నాగేందర్ (కాంగ్రెస్)
4) ఓర్సు అల్లూరయ్య (ఇండిపెండెంట్)
5)కే. మురళీ కృష్ణ (ఇండిపెండెంట్)
6) రాధ తల్లాడ (అలయన్స్ఇఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ పార్టీ)
7) కే.మోహన్ (ఇండిపెండెంట్)
8) బీ.రవి (ఇండిపెండెంట్)
9) మహమ్మద్ ఫాసిఉద్దీన్ (ఇండిపెండెంట్)
10) బీ.కాంత్రి కుమార్ (ఇండియన్ నేషనల్ యువజన పార్టీ)

ఆశయాలు మీకుంటే అవకాశాలు ఎన్నో..

అవకాశాలు అందిపుచ్చుకోవాలి :

సివిల్ ర్యాంకర్ మెరుగు కౌశిక్

నవతెలంగాణ-ఓయూ



ఆశయాలు లక్ష్యాలు అంటూ మీకు ఉంటే సమా జంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి ఉన్నాయని ఇటీవలే సివిల్స్‌లో 82వ, ర్యాంకును పొందిన మెరుగు కౌశిక్ అన్నారు. బుధవారం సాయంత్రం ఉస్మానియా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మరియు ఇంజనీరింగ్ కళాశాల అల్యూమిని సంయుక్త ఆధ్వర్యంలో "విద్యార్థులకు మోటివేషన్ అల్యూమినిటాక్ "కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెరుగు కౌశిక్ మాట్లాడుతూ తాను ఒకవైపు జాబు చేస్తూనే ఎలా సివిల్స్ కు ప్రిపరేషన్ అయ్యా ను, లాక్‌డౌన్ సమయాన్ని ఆన్లైన్ క్లాస్‌ల ద్వారా ఎలా సద్వి నియం చేసుకున్నానో వివరించారు. తన అనుభ వాలను విద్యా ర్థులతో పంచుకున్నారు. ప్రిలిమ్స్‌కు ఎలా ప్రిపేర్ అయ్యాను తన ఇంటర్వ్యూ ఎలా జరిగిందో తాను వివరిం చారు. ఆశయం మనకుంటే అవకాశాలు ఎన్నో ఉన్నాయని ఆయన సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులు పలు సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.పైడిమర్రి చంద్ర శేఖర్, ఓయూ ఇంజనీరింగ్ కళాశా ల అలుమిన అధ్యక్షుడు డాక్టర్ దేవరకొండ. విజయ్ కుమార్ సివిల్ ఇంజనీరింగ్ హెడ్ ప్రొ.రాజశేఖర్ పలు విభాగాల ప్రొపెసర్స్, విద్యా ర్థులు, అధ్యాపకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

మానవ శక్తి సామర్థ్యాలను సాక్షాత్కరింపజేసిన వ్యక్తి కమలాకర్



డాక్టర్ మహేంద్ర కుమార్‌రెడ్డి, లయన్ గోపాల కృష్ణ, బి.సరోజని రామారావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మానవ శక్తి సామర్థ్యాలను హిప్నాటిజం ద్వారా సాక్షా త్కరింప చేసిన వ్యక్తి కమలాకర్ అని జోనల్ చైర్ పర్సన్ లయన్ సీహెచ్ గోపాల కృష్ణ, బి.సరోజని రామారావు అ న్నారు. ప్రోగ్రెసివ్‌సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇం డియా, నవభారత లయన్స్‌క్లబ్ సహకారంతో డాక్టర్ హిప్నో కమలాకర్ జయంతి, వర్ధంతి వేడుకలను ముషీ రాబాద్ తెలంగాణ భవిత సెంటర్ (మానసిక వికలాంగుల పాం శాల)లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భం గా యోగా గురు సరోజని రామారావు మాట్లాడుతూ కమ లాకర్ ప్రణాళికబద్దమైన నడవడిక, సుదీర్ఘమైన ఆలోచన కల వ్యక్తిని తెలిపారు. సాధించి చూపగలనన్న పట్టుదల ఇవన్నీ కలిగిన వ్యక్తులు చాలా అరుదుగా ఉం టారన్నారు. సైకాలజిస్ట్ జ్యోతి రాజా మాట్లాడుతూ సైకా లజీ రంగాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయించి ప్రత్య క్షంగా చూపిం చిన ఘనత ఆయనదన్నారు. నేటి సైకాలజిస్ట్ లకు, యువ తకు ఆయన ఆదర్శం మని తెలిపారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ హిప్నాటిజంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి న్నారు. పదిరోజుల కార్యక్ర మాలకు నాకు సహ కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పిల్లలకు పజిల్స్ పుస్తకాలు, పోషకాహారం, మం దులు 2వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి, జోన్ చైర్ పర్సన్ సి.హెచ్ . గోపాల్ కృష్ణ యోగా గురు బి.సరోజినీ రామారావు, లయ న్ కృష్ణ వేణి, మణెమ్మ , సినియర్ లయన్ సి.వి.హరి హర న్, సైకాలజిస్ట్ జ్యోతి రాజా, భవిత సెంటర్ హెడ్ విజయ లక్ష్మి డా.హిప్నో పద్మా కమలాకర్ ఇవ్వడం జరిగింది.

ఫాదర్ ఆఫ్ మోడరన్ ఇండియా రాజా రామమోహన్ రాయ్

నవతెలంగాణ-కల్చరల్



నాడు హిందూ ధర్మంలో ఉన్న ఎన్నో అమానవీయ ఆచారాలు అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా ఉద్యమించి వాటికి వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వం చే చట్టాలు అమలు చేయించిన రాజా రామమోహన్ రాయ్ ఫాదర్ ఆఫ్ మో డరన్ ఇండియాగా తదుపరి కాలంలో గుర్తింపు పొందారని రాష్ట్ర పర్యాటక అభివధి సంస్థ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరు గుతున్న దశాబ్ది పూర్వ మహనీయులు యాది లో భాగంగా రాజా రామమోహన్ రాయ్ సంస్మరణ సమావేశం జరి గింది. ముఖ్య అతిథిగా ఉప్పల శ్రీనివాస్ పాల్గొని మాట్లా డుతూ నాడు సతీ సహగమనం నశ్రీశీ దుర్మార్గ ఆచారానికి వ్యతిరేకంగా పోరాడి బ్రిటిష్ వైస్రాయ్ బెంటింగ్ చే సతీ సహగమనం వ్యతిరేక చట్టం చేయించిన రాయ్ తొలి స్త్రీ పక్ష వాది అని నశ్రీవఫ్త్రశీనఱ. స్త్రీ విద్య, వితంతు వివా హం కోసం ఉద్యమించిన రాయ్ బాల్య వివాహాల రద్దు కోసం చట్టం చేయించారని తెలిపారు. ప్రముఖ జర్నలిస్ట్ హాస్య అవధాని శంకర నారాయణ మాట్లాడుతూ సుమారు రెండున్నర శతాబ్దాల క్రితం సనాతన బ్రాహ్మణ కుటుం బంలో జన్మించిన రాయ్ హిందూ ఆచారాలలోని దుర్మార్గా న్ని వ్యతిరేకించి వారి బహిష్కరణకు గురయ్యాం"న్నారు. బైబిల్ ఖురాన్ ఇతర మత గ్రంథాలను ఆయా భాషలు రాయ్ నేర్చుకొని చదివి వాటి లోని లోపాలను ఎత్తి చూ పారని వివరించారు. బ్రహ్మ సభ స్థాపించి సోదర భావం సమానత్వం సౌభ్రాతత్వం ప్రచారం చేసి రవీంద్ర నాథ్ టాగూర్, స్వామి వివేకానంద వంటి వారికి ఆదర్శ ప్రా యులు అయినారని తెలిపారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై చంద్ర శేఖర్ గుండవరపు గీతా దేవి పాల్గొన్నారు.

మూడు తరాల మానసిక విశ్లేషణ మట్టి మనిషి నాటకం



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ రచయిత్రి డాక్టర్ వాసిరెడ్డి సీతా దేవి రచిం చిన మట్టి మనిషి నవల మాస్టర్ పీసెస్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్‌లో ఒకటి గా గుర్తింపు పొంది వివిధ భాషల్లో అనువాదం పొందింది. ఈ నవలను వ ల్లూరి శివ ప్రసాద్ నాటకీ కరణ చేయ గా రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై నిభా థియేటర్ ఎసెంబుల్ హైదరా బాద్ వారి సమర్పణలో నస్రీన్ ఇషాక్ దర్శకత్వం లో ప్రద ర్శించారు. కూలీగా ఉన్న వ్యక్తి ఎంతో కష్టపడి రైతుగా కొంత భూమి సంపా దించు కొంటాడు. అయ న కొడుకు మరింత సంపాదించి భూ స్వామిగా మారు తాడు. తన తండ్రి ఎవరి వద్ద కూలీగా పనిచేశాడో అతని కుమార్తెను కోడలుగా తెచ్చుకుంటాడు. ఆమె వేరే వ్యా మో హలకు లోబడి భర్త ను నిర్లక్ష్యం చేస్తుంది. వారి కుమా రుడిని భర్త తన తండ్రి వద్దకు పంపుతాడు. మూడు తరాలకు చెందిన వ్యక్తుల మానసిక విశ్లేషణ సమాజంలో వర్గ సంబంధాలు కు అద్దం పడుతూ నాటకం సాగుతుంది. ఇందులో అనేక పాత్రలు ఉన్నప్పటికీ ప్రతి పాత్రా సందర్భోచితంగా కథలో ఇమిడి పోతుంది. రసారంజని నాటక సంస్థ నిర్వహణలో మట్టి మనిషి నాటకం ప్రదర్శన జరిగింది.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, C.C.C., AT:HYDERABAD
O.S.No.1145 of 2024

BETWEEN:
Smt.BOYA SAI LAXMI & 2 OTHERS ...Plaintiffs
AND
Smt.Gubili Indira and Another ...Defendants

TO
All Concerned. (Defendant No.2)

Whereas the Petitioners above named have filed a suit for Declaration to declare the petitioners as Legal Heirs of late Boya Parvathi. The Hon'ble Court has ordered service of notice by way of paper publication against you i.e. the Defendant No.2 in O.S.No.1145/2024.

Please take notice that the above case now stands posted **to 09-05-2024** for your appearance. If you fail to appear before the above said Court **at 10-30 a.m. on 09-05-2024,** either in persons or through an Advocate, you will be set exparte and an exparte Order will be passed against you.

(BY ORDER OF THE COURT)
Sd/-
G.NAGARAJU & M.SEKHAR
Advocates,
Premises No.10-1-133 to 136, Amulya Plaze, G-5, Chintal Basthi, Khairtabad, Hyderabad, Telangana-500004.
Cell:9391378139

IN THE COURT OF THE I ADDL. CIVIL METROPOLITAN MAGISTRATE JUNIOR CIVIL JUDGE JIGIRI DISTRICT AT ATHVELLY.
O.S. No.264 of 2024

Between:-
Smt.D. Susheela and others. ...Plaintiffs
AND
1. The Mandal Revenue Officer, Bachupally Mandal, Hyderabad.
2. B. Venkateswar Rao S/o not known, aged: Major, Occ:Business, R/o H.No.21/21C, Rajeev Grub Gruha Kalpa, Nizampet, Medchal Malkajigiri District.
3. All concerned. ...Defendants.

NOTICE

To,
To whom so ever it may concern.

The general public are hereby informed that the above named plaintiffs filed the above suit for declaration of legal heirs of Late Sri Divi Jagadish, expired on 7-8-2023, and the same is posted to 07.06.2024 for appearance of objectors. If any body any objection in the above case make it convenient to appear before the above Hon'ble Court at 10.30 AM on 07-06-2024, either in person or through an Advocate duly instructed by you. If you fail to appear before the Hon'ble court on 07-06-2024, the matter will be decided on merits in your absence.

/BY ORDER OF THE COURT/
SMT. M. VIJAYA
ADVOCATE
Flat No.4-A, Seven Hills Apartments, Yousufguda, Hyderabad.
PHONE NO.9866289402

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE: C.C.C: AT: HYDERABAD
O.S.NO. 1614 OF 2024

Between:
Dayam Shekhar and another ...Plaintiffs
And
The Tahsildar, Bahadurpura Mandal and others ...Defendants

To,
All Concerned

Please take notice that, the above suit filed by the Plaintiffs to declare the Plaintiffs are the Legal Heir of Late Dayam Satyanarayana in respect of House Bearing Municipal Part No.19-1-912/C/1/A/1, admeasuring 38 Sq Yards situated at Golla Khidki Village, Bahadurpura Mandal, Hyderabad District, which is bounded by North: Neighbour's Property, South: Neighbour's House,East: 20'0 Wide Road and Neighbour's, West: Neighbour's of D.Ganesh, and the suit was filed against the Tahsildar, Bahadurpura Mandal and others. Whereas the above suit was posted to 06/06/2024 for appearance of the persons who are concerned to the above persons or Late Dayam Satyanarayana or House Bearing Municipal Part No.19-1-912/C/1/A/1 as stated supra and those are directed to appear by person or through his/her/their advocate/s On.06/06/2024 at 10.30 A.M, before the Hon'ble VIII JUNIOR CIVIL JUDGE, City Civil Court at Hyderabad, otherwise the matter will be decide on merits.

(By the Order of the Court)
Sri K.Naga Prasad,
Advocate &Associates,
O/o: H.No.11-11-189, Plot No.7 N/P, Road No.2, Sowbagyapuram Colony, Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON-BLE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD
IA. No. 549 of 2024
In
O.S. No. 854 OF 2017

Between:
Sarwar Mansuri and another ...Petitioners/Plaintiffs
And
Ali Reza Zabeth and another ...Respondents/Defendants

To,
1. Ali Reza Zabeth, D/o. Late Hussain Zabeth,Aged about 69 yrs, Occ: Household,R/o. C-2, 2nd floor, Elegance Apartment,H. No. 10-5-15, Masab Tank, Hyderabad. ...Respondent No. 1/ Defendant No. 1
2. Safdar Reza Zabeth, W/o. Late Hussain Zabeth,Aged about 84 yrs, Occ: Household,R/o. 8-2-608/47, Gaffar Khan Colony,Road No. 10, Banjara Hills, Hyderabad. ...Respondent No. 2/ Defendant No. 2

NOTICE

Please take notice as per the orders of Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad in IA No. 549 of 2024 in O.S. No. 854 of 2017 which is posted for appearance on 01-05-2024 and you are hereby summoned to appear before the court on 01.05.2024 at 10.30 A.M. before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad in person or by an advocate duly instructed. If you fail to appear on the above said date and time, the matter will be heard and determined in accordance with law.

(BY ORDER OF THE COURT)
M.S. TIRUMAL RAO
B.Sc., LL.M.,
ADVOCATE
16-1-24/299/2RT/TF2, Saidabad Colony, Hyderabad-59.
Mobile No. 9966084834.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD
OS.No.1694 of 2024

Between:
Potluri Venkateswara Rao & Ors ...Plaintiffs
AND
Tahsildar & Another ...Defendants

To
All concerned

Please take notice that the Plaintiffs herein have filed a suit for declaration of legal heirs of Late. Sri. Potluri Ramachandra Rao and Smt.Potluri Kamaladevi against Defendants praying to be declared as legal heirs of Late. Sri. Potluri Ramachandra Rao and Smt. Potluri Kamaladevi. and the same is posted for your appearance. You are hereby directed to appear in person or through your counsel on 03.06.2024 at 10.30 A.M before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad failing which the case will be decided in your absence.

//BY THE ORDER OF THE COURT//
B.Ravi Shankar
Advocate
305C, Pancom Business Center, Ameerpet X Road, Hyderabad

IN THE COURT OF HONOUBLE ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- VII ADDL. METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT:: AT : HAYATHNAGAR
O.S.NO 86 OF 2023

BETWEEN:
Janaba Sajida Begum & Others ....PLAINTIFFS
AND
The Branch Manager, HDFC Bank Ltd., & Others ...DEFENDANTS

To,
1. The Branch Manager, HDFC Bank Ltd., Charminar Branch,No.21-7-802/803, 1 st Floor,Silver Oak Plaza, Rikab Gunj, Opp: to High Court Gate No.7, Hyderabad-500 002.
2. The Branch Manager, State Bank of India, No.3-4-495/1, Jyoti Soudha, Barkatpura, Hyderabad.
3. The Manager, AXIS BANK D.No.22-6-63/1, First Floor, Gulzar House, Charminar, Hyd-500 002.
4. All Concerned .....DEFENDANTS

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs has legal heirs of Late Mir Hashim Ali. The suit is posted to 08-05-2024 for appearance if any person or persons having any objection/claims kindly appear either in person or through an advocate in the above Court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided on merits.

// By Order of Court//
T. ASHOK
ADVOCATE
Off cum Res: H.No. 7-32/1, Sai nagar Colony, Pedda Amberpet, Hayathnagar, R.R. District.
Cell: 9848267060

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RR DISTRICT AT: Hayathnagar
I.A.No.106 of 2023 & I.A.No.104 of 2023
in
O.S.No.219 of 2023

Between:-
Vaddepally Srisailam ...Plaintiff
And
M.C.Vimalanathan & others ...Defendants

To
M.V.Vimalanathan S/o M.Chinnathambi, Aged about 71yrs, Occ Retired Employee, R/o H.No.10, Ammuguda, Bazar, Secunderabad.

Please take notice that the above named Plaintiff filed the above O.S. No. 219 of 2023 to declare the plaintiff as absolute owner and possessor of suit schedule property of Plot No.24, admeasuring 507 sq.yards, Plot No.25, admeasuring 300 sq yards, total 807 sq yards, in Sy.No. 196, situated at Kuntloor (V), Hayathangar (M), R.R.District, as well as to declare the Regd.Sale Deeds doct. Nos. 8716/1986 and 698 of 1990 as Null and Void and the plaintiff also filed the above I.A No. 106 of 2023 and 107 of 2023 restraining you and other respondents/defendants from alienating the suit schedule property as well as not to interfere in to the suit schedule property and the matter is posted **to 08-05-2024** for your appearance and counter, if any, hence you are hereby required to appear before this Court **on 08-05-2024 at 10-30 A.M.** either in person or through an Advocate, duly instructed by the concemed, failing which the matter will be decided in ex-parte.

//By order of the Court//
Dr.A.NARASIMHA RAO
Advocate
Flat No.503. Sn Sai Residency, Behind Set Sai Baba Temple Kaman Prashanthnagar, Colony, Vanasthalipuram, Hyderabad-070
Cell 9848047426

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT :: AT Hayathnagar
I.A.No.106 of 2023 & I.A.No.107 of 2023
in
O.S.No.219 of 2023

Between:-
Vaddepally Srisailam ...Plaintiff
And
M.C.Vimalanathan & others ...Defendants

To
1.Neeli Shamanthakamani D/o. N.Kathalappa, Aged about 50 yrs,
2.Neeli Srinivas S/o.N.Kathalappa, Aged about 47 yrs,
3.Neeli Venkatesh S/o.N.Katha lappa, Aged about 44 yrs,
All are R/o.H.No.4-8-283, Gowliguda, Hyderabad.

Please take notice that the above named Plaintiff filed the above O.S. No.219 of 2023 to declare the plaintiff as absolute owner and possessor of suit schedule property of Plot.No.24, admeasuring 507.sq. yards, Plot No.25, admeasuring 300 sq.yards, total 807 sq.yards, in Sy.No.196, situated at Kuntioor (V), Hayathangar (M), R.R.District, as well as to declare the Regd. Sale Deeds doct. Nos.8716/1986 and 698 of 1990 as Null and Void and the plaintiff also filed the above I.A. No.106 of 2023 and 107 of 2023 restraining you and other respondents/defendants from alienating the suit schedule property as well as not to interfere in to the suit schedule property and the matter is posted **to 08-05-2024** for your appearance and counter, if any, hence you are hereby required to appear before this Court **on 08-05-2024 at 10-30 A.M.** either in person or through an Advocate, duly instructed by the concerned, falling which the matter will be decided in ex-parte.

//By order of the Court//
Dr.A.NARASIMHA RAO
Advocate
Flat No 503, Sri Sai Residency, Behind Sri Sai Baba Temple Kaman, Prashanthnagar, Colony, Vanasthalipuram, Hyderabad-070.
Cell: 9848047426

IN THE COURT OF THE HON'BLE II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD.
I.A.NO.744 of 2018
IN
A.S.NO.269 of 2009

Between: -
Smt.K.Sathamma (died as per LR's) K.Krishna Rao and another ...Petitioner/Respondent No.10
AND
V.Chandrakanthamma and others ...Respondents/Appellants /Respondents.

To,
1.K.Sudarshan, S/o.Late Sri K.Satyanarayana, R/o H.No.12-2-539, Gudimalkapur, Karvan Sahu, Hyderabad.
2.Smt.Premlatha, D/o Late Sri K.Satyanarayana, R/o H.No.12-2-539, Gudimalkapur, Karvan Sahu, Hyderabad.
3.Smt.Rukmini W/o Late Rajaiah, H.No.12-288, Srinagar Colony, Patancheru Town & Mandal, Medak Dist.
4.V.Ashok S/o Late Rajaiah, R/o. H.No.13-6-175/A, Kulsumpura, Hyderabad.
5.V.Ravi S/o.Late Rajalah, R/o H.No.8-2-684/99/58, Banjara Hills, Road No.12, Hyderabad.

Sir,

Please take notice that my clients, Smt.K.Sathamma (died as per LR), represented by K.Krishna Rao and another have filed an Interlocutory Application No.774 of 2018 in A.S. No.269 of 2009 on the file of Hon'ble II Addl.Chief Judge, C.C.C., at Hyderabad against you and others for setting aside the dismissal order **dated 20-02-2018** and the court has ordered notice upon the respondents and the matter is posted **to 01-05-2024.**

Please be present **on 01-05-2024 at 10.30 A.M.** personally, failing which the matter will be heard and disposed off as per law.

//BY THE ORDER OF THE COURT//
Sd/-
S.PRASHANTH KUMAR, V. SUDHAMSHU KUMAR, ADVOCATES
Room No. 24 to 26, 1st Floor, Shri Ramana Towers, Boggulakunta X Roads,Hyderabad.
Cell:9848256200, 9849102490

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE, CCC. AT: SECUNDRABAD
S.O.P. NO. 8 OF 2024

BETWEEN:
M.K Balchander, S/o. Mangalam Arunachala Kumaraswamy, aged about 68 Years, Occ: Private Employee, R/O: H.No:201 Roop Murali Apartment, West Marredpally, Secundrabad, Hyderabad Rep by its GPA Holder Ramakrisha Seshan S/o K.S. Ramakrishna, age about 76 Years, Occ: Business, R/o H.No; 1, Krishana Bhavan Colony, AOC Center Road, Picket, Secunderabad. ...PETITIONER
AND
1.TATA STEEL LTD, Rep by its Manager,Bombay House, 24, Homi mody Street, Mumbai, Maharastra, 400001.
2.CANARA BANKREP BY ITS AUTRHORIZED SIGNATORY R/O Branch 624, P.B. No: 1, 10-1-5/12A, Entrechment Rd, Marredpally, Secunderabad, 5000027.
3. UTI MUTUAL FUNDS REP BY ITS AUTRHORIZED SIGNATORY 10-2-99/1, Ground Floor, Sterling Grand CVK, Road No.3, West Marredpally, Secunderabad.
4. ALL PERSONS CONCERNED ...RESPONDENTS

NOTICE

To.
Whom so ever it may concern

Please take notice that, petitioner herein i.e., M.K Balchander has filedS.O.P.No: 8 of 2024 on the file of Hon'ble III Addl Senior Civil Judge, City Civil Court, Secunderabad Under Sec.372 of the Indian Successors Act, seeking to declare him as the Legal heir and Successor of the deceased's late Sri Mangalam Arunachala Kumara Swamy S/o Sastri Arunachala and Late. Smt. Vasantha Kumara Swamy W/o Mangalam Arunachala Kumara Swamy (father and mother of the petitioner) and grant succession certificate in favor of the petitioner to receive/transfer/ release/ disburse the amount from TATA Steel Ltd 295 Shares have lying with the respondent NoI and having Fixed Deposits vide receipt numbers 324/401/3124, 624/333/ 271, 624/401/3164, 624/404/920, 624/404/829, 624/404/830, 624/404/1055, 01/006076 respectively with Canara Bank, Branch 624, Secunderabad, Maredpally, who is none other than the Respondent No.2. And having UTI Mutual funds vide Folio Numbers: 1108237661, 51013992642, 51013992642 respectively, with Respondent No 3. As such you (General Public) are hereby intimated that if anybody is having any objection or claim over the above said properties or objection for such grant of succession certificate may respond immediately and appear before the Hon'ble III Addl Senior Civil Judge, CCC, AT: Secundrabad on 02-05-2024 at 10-30 A.M. for filling objections if any, failing which the matter will be decided exparte accordingly.

//BY ORDER OF THE COURT//
B.Narsimha M. Raju
Advocates
H.No: 6-5-91/1, Babul Reddy Nagar, Kattedan, Rajendra Nagar, Ranga Reddy District, T.S.-500077.
PH: 97044-52921

IN THE COURT OF THE JUDGE, PRINCIPAL FAMILY COURT, CITY CIVIL COURTS, SECUNDERABAD AT: SECUNDERABAD
I.A.NO. 62 OF 2024
IN
G.W.O.P.No. 32 of 2021

Between:
Gimka Mahesh --- Petitioner/petitioner
Vs.
Smt.G.Sunitha --- Respondent/Respondent

To,
Smt.G.Sunitha, D/o Late Yadagiri, aged about 29 years, Occ: Private Service, R/o H.No.1-1-1191/2, Shanthi Nagar, Lalapet, Secunderabad.

Please take notice that the above named Petitioner has instituted the above interlocutory application against the Respondent to appoint an Advocate Commissioner to take custody of minor son from the Respondent and to produce the child before the Hon'ble Judge, Principal Family Court, Secunderabad for counselling and to decide the issue of custody of minor son. The above said I.A.62 of 2024 IN G.W.O.P. 32 of 2024 is posted to 01.05.2024 for your appearance. Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 01.05.2024. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
P. RAM REDDY
Advocate
Plot No.5, M.L.A. & M.P.s Colony, Road No.10-C, Jubilee Hills, Hyderabad.
Phone No.040-23554244.
(COUNSEL FOR THE PETITIONER)

పద్మారావుగౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి



నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు గంటల రాజు కోరారు. బుధవారం సాయంత్రం ముషీరాబాద్ డివిజన్ కళాధర్‌నగర్, కమలానెహ్రూనగర్ తదితర బస్తీల్లో గంటల రాజు ఆధ్వర్యంలో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎ శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్, నాయకులు సోమన్, పులిగిల్ల శ్రీధర్‌చారి, కృపానంద్, మోయిన్, సదా, పర్వేజ్, రాజుగౌడ్, చింటు, మశ్చేందర్, నబి, శోభ, ఉమామహేశ్వరి, ఉమారాణి, సంధ్య, స్రవంతి, ప్రమీల, భాగ్య అనంతచారి, అరుణ, రాజేశ్వరి, లక్ష్మీ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

బస్‌ను ఓవర్ టేక్ చేస్తుండగా ప్రమాదం..యువతి మృతి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బస్‌ని ఓవర్ టేక్ చేస్తుండగా ఓ యువతి మృతి చెందిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రమా తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాకి చెందిన శిరీష (15) కుటుంబ సభ్యులతో కలిసి రహమాత్ నగర్‌లో నివసిస్తున్నారు. మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో శిరీష, ఆమె సోదరుడు కలిసి స్కూటీపై యూసఫ్ గూడ నుండి కృష్ణ నగర్ వెళుతున్నారు. అదే క్రమంలో మెట్రో పిల్లర్ 1528 వద్ద బస్‌ని పక్కన వున్న వేరొక బైక్ నీ ఓవర్ టేక్ చేస్తుండగా పక్కన ఉన్న స్కూటీ తగలటంతో శిరీష వేగంగా బస్ మీద పడింది. బస్‌కి వున్న పదునైన భాగం ఆమె కంటిలో గుచ్చుకొని, తలకి బలమైన గాయం కావటంతో శిరీష (15) అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గాడి తప్పింది



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలను అమలు చేస్తామని గద్దెనెక్కి ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా పూర్తి స్థాయిలో గాడి తప్పిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలులో కాంగ్రెస్ విఫలం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం అయ్యిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని రాష్ట్రం అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం తిరుగమనంలోకి వెళ్ళిపోతుందన్నారు. కరెంటు కోతలు మొదలయ్యాయని ప్రజలు ఆలోచించి తమ అమూల్యమైన ఓటును బీఆర్ఎస్‌కు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ అధ్యక్షులు కొండ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, మచ్చకుర్తి ప్రభాకర్, ఎయిర్టెల్ రాజు, భాషాపాక శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ హైదరాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా మాధవిలత నామినేషన్..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీజేపీ హైదరాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా మాధవిలత నామినేషన్‌ను బుధవారం దాఖలు చేశారు. నామినేషన్‌ను దాఖలు చేయడానికి ముందు నామినేషన్ పత్రాలను చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద ఉంచి మాధవిలత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేంద్ర సమాచార ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరైన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని మదీనా చౌరస్తా, అఫ్జల్ గంజ్, బేగం బజార్, మొజంజాహి మార్కెట్, నాంపల్లి ప్రాంతాల గుండా సాగి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా అభ్యర్థి మాధవిలత మాట్లాడుతూ.. కులం, మతం పట్టింపు లేకుండా పాత బస్తీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. గత నలభై సంవత్సరా లుగా ఒవైసీ హైదరాబాదు పార్లమెంటుకు చేసిందేమిటని ప్రశ్నించారు. ర్యాలీ అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు కార్పొరేటర్ శంకర్ యాదవ్, గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్‌తో కలసి మాధవి లత నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ ర్యాలీలో హైదరాబాద్ పార్లమె ంట్ ఇన్‌చార్జీ అట్లూరి రామకృష్ణ, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సురేంద్రారెడ్డి, గోల్కొండ జిల్లా అధ్యక్షుడు పాండు యాదవ్, పార్లమెంటు కో కన్వీనర్లు మహేష్ ధర్మ తేజ, రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ నామినేషన్..



- వందల మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ ర్యాలీ వందలాది మందితో పెద్దఎత్తున కొనసాగింది. గౌలిగూడాలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి విఠోభ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేలాది మందితో బయల్దేరిన ర్యాలీలో జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా గౌలిగూడా ఎంజె మార్కెట్, నాంపల్లి, లక్డికాపుల్ మీదుగా హైద్రాబాద్ కలెక్టరేట్ చేరుకొని తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ అభివృద్ధి పథకాలతో ముందుకు వెళ్తామని, మతాలను అడ్డం పెట్టుకొని ఓట్లు అడగడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ చెప్పినట్లు 8ఎంపీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ర్యాలీలో పాల్గొని తనకు మద్దతు పలికిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, గడ్డం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

దేవుడిని బజారులోకి తెచ్చిన మోడీ

- దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలి
- దానంను గెలిపించే బాధ్యత మీదే
- సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలుస్తోంది
- సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో-బేగంపేట్

'దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గెండెల్లో ఉండాలి కానీ దేవుడిని ప్రధాని మోడీ బజారులోకి తీసుకొచ్చారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో గెలవాలని బీజేపీ చూస్తోంది' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీ. శివ శంకర్, మర్రి చెన్నారెడ్డి సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన వారేనని తెలిపారు. సికింద్రాబాద్ నుండి ఎంపీగా ఏ పార్టీ గెలుస్తాదో అదే పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆనవాయితీ ఉందని.. సికింద్రాబాద్‌లో దానం గెలుస్తారని.. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతుందన్నారు. హైదరాబాదను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. జంట నగరాల్లో మెట్రో రైలు అవ్వడానికి కాంగ్రెస్సే కారణమన్నారు. మెట్రో రైలును వైఎస్సార్ ప్రభుత్వం తెచ్చిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్టులు తీసుకువచ్చింది కాంగ్రెస్‌నని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం చేసే బాధ్యత తమదేన్నారు. మత సామరస్యాన్ని కాపాడింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ ఏర్పాటును మోడీ అవమానించారని గుర్తు చేశారు.

ఉజ్జయిని మహాకాళి దేవస్థానంలో ప్రత్యేక పూజలు..

ప్రఖ్యాత సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా దానం నాగేందర్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఆయన ముందుగా దానం నాగేందర్, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలు, పోతరాజులు, డప్పు చప్పుళ్ల మధ్య ప్రచార రథంపై దానం నాగేందర్‌తో కలిసి ఊరేగింపుగా జీహెచ్ఎంసీ కార్యాలయానికి బయలు దేరారు. దానం మాట్లాడుతూ బీఆర్ఎస్ అధిష్టానం బీజేపీతో కలిసి పని చేద్దామని అనడం తనకు నచ్చలేదని, తాను సెక్యులర్ వాదినన్నారు. మతతత్వ పార్టీతో పనిచేయడం ఇష్టంలేక తిరిగి కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వి.హనుమతరావు, అంజన్ కుమార్ యాదవ్, మహమ్మద్ అజారుద్దీన్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ, కార్యవర్గ సభ్యులు మర్రి ఆదిత్య రెడ్డి, ఆల్ ఇండియా కన్స్యూమర్ రైట్స్ జాతీయ కార్యదర్శి డాక్టర్ రవి శేఖర్ రెడ్డిలతోపాటు పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

జేబీఎస్‌లో చలివేంద్రం ప్రారంభం



- ప్రారంభించిన టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ జూబ్లీబస్ స్టేషన్(జేబీఎస్)లో బుధవారం శ్రీ సత్యసాయి సేవా సమితి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ బుధవారం ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని.. ప్రయాణికులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి.. చలివేంద్రం ఏర్పాటు చేసిన సత్యసాయి సేవా సమితి సభ్యులకు కతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి ఆలోచన రావడం చాలా గొప్ప విషయమన్నారు. కరోనా సమయంలో సత్యసాయి సేవా సమితి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని గుర్తుచేశారు. శ్రీ సత్యసాయి బాబా వారి 13వ ఆరాధన మహోత్సవంలో భాగంగా పర్మినెంట్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రతి రోజు లక్షమందికిపైగా జేబీఎస్ నుంచి రాకపోకలు సాగిస్తున్నారని, ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వేసవి కాలంలో అటు ప్రయాణికులకు, ఇటు సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా టీఎస్ఆర్టీసీ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లలో మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు ఫ్యాన్లు, కుర్చీలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అలాగే మజ్జిగను సిబ్బందికి అందజేస్తున్నామని వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్రంలోని బస్ స్టేషన్లలో చలివేంద్రాల ఏర్పాటు, సౌకర్యాల కల్పనకు సంస్థలు ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వేంకటేశ్వర్లు, రంగారెడ్డి డిప్యూటీ ఆర్ఎమ్ రాజు తో పాటు సత్యసాయి సేవా సమితి సభ్యులు రాజు ఉదయ్, వంశీ , ఫణిశంకర్ , గంగాధర్ శర్మ, వినోద్ సుదీప్ ,ఉదయ్ నారాయణ, శ్రీనివాస్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

దానం నాగేందర్‌కు సీపీఐ(ఎం) నగర కమిటీ మద్దతు

- మతవిద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీని ఓడించాలి
- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు సీపీఐ(ఎం) నగర కమిటీ మద్దతు తెలిపింది. గత పదేళ్ల దేశాన్ని పాలించిన బీజేపీ ప్రజా వ్యతిరేకంగాను, మతవిద్వేషాలను రెచ్చగొడుతూ నిరంకుశ పాలన కొనసాగిస్తోందని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 10ఏండ్లు అధికారంలోవున్న బీజేపీ చేసిందేమీలేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు సీపీఐ(ఎం) నగర కమిటీ మద్దతు తెలుపుతుందన్నారు. దానం గెలుపు కోసం సీపీఐ(ఎం) కార్యకర్తలు శాయశక్తుల కృషి చేస్తారన్నారు. నగరంలో మత విద్వేషాలను సృష్టిస్తున్న బీజేపీని ఓడించి, సెక్యులర్ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.



స్వదేశీ సర్జికల్ రోబోతో చిన్నారికి శస్త్రచికిత్స

- ప్రీతి యూరాలజీ అండ్ కిడ్నీ ఆస్పత్రిలో పైలోప్లాస్టీ సక్సెస్
- తొలిసారిగా ఏడాది శిశువుకు ఏర్పాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

డాక్టర్ సుధీర్ ప్రేమ్ శ్రీవాస్తవ, కొందరు యువ భారతీయ ఇంజినీర్లు కలిసి ఎస్ఎస్ఐ మంత్ర అనే పూర్తి స్వదేశీ సర్జికల్ రోబోను రూపొందించారు. నగరానికి చెందిన ప్రీతి యూరాలజీ అండ్ కిడ్నీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ యూరాలజిస్టు డాక్టర్ర చంద్రమోహన్ వద్ది ఈ ఎస్-ఎస్ఐ మంత్ర రోబోను ఉపయోగించి అద్భుతమైన విజయం సాధించారు. కేవలం ఏడాది వయసున్న ఓ చిన్నారికి ఈ రోబో సాయంతో పైలోప్లాస్టీ అనే శస్త్రచికిత్స చేసి, ఇంత చిన్న రోగికి రోబోటిక్ శస్త్రచికిత్స చేసిన తొలి వైద్యుడిగా పేరు గడించారు. కర్ణాటకలోని బీదర్ నుంచి ఈ చిన్నారిని నగరంలోని ప్రీతి యూరాలజీ అండ్ కిడ్నీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. తల్లి గర్భంలో ఉన్నప్పుడే ఈ శిశువుకు మూత్రపిండానికి, బ్లాడర్‌కు మధ్య ఉండే ప్రాంతంలో అడ్డంకులు ఉన్నట్టు గుర్తించారు. తాజాగా ఎడమవైపు మూత్ర పిండం వాయడంతో ఇక్కడకు తీసుకొచ్చారు. న్యూక్లియర్ స్కాన్ చేసి చూడగా ఎడమవైపు కిడ్నీలో తీవ్రమైన అడ్డంకులు ఉన్నట్టు తేలింది. దీనికి లాప్రోస్కోపిక్ లేదా రోబోటిక్ శస్త్రచికిత్సలు మాత్రమే చేయాలి. ముందుగా తల్లిదండ్రులతో పూర్తిగా చర్చించి, వారి అనుమతి తీసుకున్న తర్వాత డాక్టర్ చంద్రమోహన్ ఈ చిన్నారికి ఎస్ఎస్ఐ మంత్ర రోబో సాయంతో రోబోటిక్ పైలోప్లాస్టీ శస్త్రచికిత్స చేశారు. ఆపరేషన్ విజయ వంతం కావడంతో రోగిని డిశ్చార్జి చేయడానికి సిద్ధపడ్డారు. ఇకపై పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే సర్జికల్ రోబోలు రావడానికి మార్గం సుగ మమైందని డాక్టర్ చంద్రమోహన్ వద్ది ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఐ మంత్ర అనేది తక్కువ ఖర్చుతో కూడుకున్న పరిష్కారమని, ఇది మన దేశంలో సర్జికల్ ప్రక్రియలను విప్లవాత్మకంగా మారుస్తుం దన్నారు. మూత్రపిండానికి, బ్లాడర్‌కు మధ్య ఉండే జంక్షన్‌లో అడ్డం కులను తొలగించడానికి చిన్నపాటి రంధ్రం ద్వారా చేసే శస్త్రచికిత్సే రోబోటిక్ పైలోప్లాస్టీ. ఇందులో అడ్డంకులను పునర్నిర్మించేచందుకు రోబోటిక్ పరికరాలను ఉపయోగిస్తారు. తద్వారా అత్యంత కచ్చితంగా చేయడంతో పాటు త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుంది.

ఇంటర్ ఫలితాల్లో రాణించిన నానో జూనియర్ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-ముషీరాబాద్

గడిచిన 15 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలో తనదైన మార్కును సృష్టిస్తున్న నానో జూనియర్ కళాశాల, ఐఐటీ, నీట్ అకాడమీ. విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని నానో కళాశాల డైరెక్టర్స్ కృష్ణ చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ, బైపీసీలో మా విద్యార్థులు స్టేట్ లెవెల్ మార్కులను సాధించాలని తెలిపారు. ఎంపీసీలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి మా విద్యార్థి సృజన శ్రీ, సమన్వయ ఉత్తమ ప్రతిభను కనబరిచారు. బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులు ప్రశంస సాధించి కాలేజీకి వన్నెతెచ్చారన్నారు. సీనియర్ బైపీసీలో 1000 కి గాను 989 ఫైజా, ఎంపీసీలో 990 హర్షిత నీట్, ఐఐటీ శిక్షణతో పాటు స్టేట్ లెవెల్ మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు. మా విద్యార్థులు 98% పైగా మార్కులను సాధించిన వారు 200 మంది ఉండగా 95% పైగా మార్కులు సాధించిన వారు 450 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఇదే ఉత్సాహంతో ఐఐటి మెడిసిన్ ప్రవేశపరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరచాలని డైరెక్టర్ కృష్ణ చైతన్య ,శ్రీనివాస్, విద్యార్థులను ఉత్సాహపరిచారు.

స్థానిక సంస్థలను కేసీఆర్ విధ్వంసం చేశారు

- మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ కౌన్సిలర్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మంచాల వెంకట స్వామి



నవతెలంగాణ-ముషీరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్థానిక సంస్థలను విధ్వంసం చేశారని మాజీ సర్పంచ్, ఎంపీటీసీ జడ్పీటీసీ కౌన్సిలర్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మంచాల వెంకట స్వామి అన్నారు. మాజీ సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ కౌన్సిలర్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర సమావేశం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మంచాల వెంకట స్వామి హాజరై మాట్లాడుతూ 1996 ఏప్రిల్ 24న 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా 29 అధికారాలు ప్రభుత్వాలకు బదిలాయిస్తూ స్థానిక సంస్థలు రాజ్యాంగ హోదా కల్పించిన రోజున స్థానిక ప్రజాప్రతినిధులు ఒక పండుగ జరుపుకోవాలని స్థానిక ప్రజలకు ప్రజాప్రతినిధులకు 24న పవిత్ర దినంగా గుర్తు చేశారు. కేసీఆర్ స్థానిక సంస్థలను విధ్వంసం చేశారని స్థానిక ప్రజాప్రతి నిధులను వేధింపులకు గురిచేసి కక్ష సాధింపులకు పాల్పడ్డారని 10 సంవత్సరాల అప్రదాయస్వామిక పాలన కొనసాగిందన్నారు. సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని త్వరలోనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్లెపు చర్చల చంద్రన్న ప్రసాద్, తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య అధ్యక్షులు డోలకి యాదగిరి, మర గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో గోపాల్ రెడ్డి అద్భుత విన్యాసం

- ప్రపంచ రికార్డులో చోటు



నవతెలంగాణ-అంబర్‌పేట

20 సెకండ్లలో 24 నాపరాళ్లను కిక్స్ తో పగలగొట్టి డా. జీఎస్ గోపాల్ రెడ్డి 24 వరల్డ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నారు. జీవిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో అకాడమీ డైరెక్టర్, మాస్టర్ డా.జీ. ఎస్.గోపాల్ రెడ్డి బుధవారం అకాడమీ ప్రాంగణంలో నిర్వహించిన వివిధ వరల్డ్ రికార్డ్స్ ప్రతిని ధుల సమక్షంలో జరిగిన ప్రదర్శనలో తన 24 సెకండ్ల లక్ష్యాన్ని 20 సెకన్లలో పూర్తి చేసి 24 రికార్డుల్లో ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 20సెకన్లలో 24 బండరాళ్లను పగులగొట్టి 24 ప్రపంచ రికార్డుల్లోకి స్థానం సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. రికార్డ్స్ ప్రతినిధులు బింగి నరేందర్ గౌడ్ ఇండియా చీఫ్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతి నిధి, సుభాషి ని తెలంగాణ రాష్ట్ర జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి, డాక్టర్ పెద్ది ఈశ్వర్ గోల్డెన్ స్టార్ ప్రపంచ రికార్డ్ ప్రతినిధి, లయ న్ విజయలక్ష్మి భారత్ ప్రపంచ రికార్డ్స్ ప్రతినిధి, దేవేందర్ బండారి విశ్వం ప్రపంచ రికార్డ్ ప్రతినిధి, సింగజోగి జై కృష్ణ యాదవ్ 21 సెంచరీ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ..గోపాల్ రెడ్డి ఎంత ప్రతిభ గల క్రీడాకారుడన్నారు. వరల్డ్ రికార్డులోనే ఈ ప్రదర్శన మొట్టమొదటిసారిగా ఈ ప్రదర్శన చేయడం జరిగిందని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా అశోక్ ఆనంద్ కుమార్ సీనియర్ అడ్వకేట్, జగదీష్ చంద్ర డైరెక్టర్ అపరాజిత గ్రూప్ , డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ అచ్యుతా దేవి ప్రిన్సిపల్ రెడ్డి కాలేజ్, డాక్టర్ ఉమామహేశ్వరరావు ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ తరువాత, నేతాజీ స్కూల్ డైరెక్టర్ నిరంజన్ రెడ్డి, సమీర్, మాణిక్ ప్రభు, తో పాటు పలువురు ప్రముఖులు.. అ కాడమీ బ్లాక్ బెల్ట్స్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనీ మాట్లా డుతూ ఇటువంటి అరుదైన ప్రదర్శ న నాకు ఎంతో సంతోషంగా ఉందని నేటి తరాలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమన్నారు. 24 రికార్డు ను సాధించడం ఎంతో గొప్పతనం అన్నారు. గతంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రికార్డులు అధిగమించానని తెలిపారు.

ఐపీఎల్ టికెట్ల జారీలో కాసుల కక్కుర్తి

- నేడు నిరసన కార్యక్రమాలు చేపడతాం
- డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, రాష్ట్ర యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి



నవతెలంగాణ-ముషీరాబాద్

ఐపీఎల్ టికెట్ల జారీలో పారదర్శకత పాటించ కుండా కాసులకు కక్కుర్తిపడి క్రీడాభిమానులకు వినోదాన్ని దూరం చేస్తున్నారని డీవైఎఫ్ఐ, ఏఐవై ఎఫ్, పీవైఎల్, రాష్ట్ర యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకుడు డిమాండ్ చేశారు. హెచ్ సీఏ బోర్డ్, సన్ రైజర్స్ ఫ్రాంచైజీ యాజమా న్యాల తీరును ఎండగడుతూ నేడు నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలి పారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఐపీఎల్ టికెట్ల బ్లాక్ మార్కెట్ అంశంపై అరకొర ప్రకటన లు కాకుండా పూర్తి నివేదికను ప్రజలకు ప్రకటించాలని డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డీవైఎఫ్ఐ), ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవై ఎఫ్), ప్రోగ్రె సివ్ యూత్ లీగ్ (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల ఐక్య కార్యా చరణ సమితి ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ. జావీద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ ,ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కెఎస్. ప్రదీప్ లు మాట్లాడుతూ ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 25న (నేడు) సన్ రైజర్స్ హైదరాబాద్-రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉందని, ఈ మ్యాచ్ కు సంబంధించిన టికెట్లను గత శుక్రవారం విక్రయా నికి పెట్టారని, టికెట్లను పేటీఎంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయా యంటూ బోర్డ్ ప్రకటించారని దాదాపు 36 వేలకు పైగా టికెట్లను అమ్మకానికి పెట్టిన అరగంట గంటలోపే ఏవిధంగా అమ్ముడుపోతాయో హెచ్ సీఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలు రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ అథారిటీ అధికారులు,టికెట్ల సమస్య పై, స్టేడియం నిర్వహణపై పూర్తి స్థాయి నివేదికను ప్రకటించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు హస్మి, పీవైఎల్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దానం నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ బుధవారం నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ డీసీపీ ప్రధాన కార్యదర్శి బంటారం యాదగిరి గౌడ్, పార్టీ నాయకులు గుర్రం శంకర్, అభిషేక్, శీలం సత్యనారాయణ, జయేందర్ బాబు, జగదీశ్, నర్సింగ్, సురేష్, సుబ్బారావు, రాజు కెనడి, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-అంబర్ పేట

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ కార్యక్రమానికి బాగ్‌అంబర్‌పేట డివిజన్ ఆధ్వర్యంలో వెయ్యి మందితో బాగ్ అంబర్‌పేట కాంగ్రెస్ నాయకులు ర్యాలీని మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతురావు జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పి.జ్ఞానేశ్వర్ గౌడ్, పి.నారాయణస్వామి, ఆర్.లక్ష్మణ్ యాదవ్, లక్ష్పతి యాదగిరి గౌడ్, గడ్డం లక్ష్మణ్ గౌడ్, సతీబాబు గౌడ్, తోలుపునూరి కృష్ణా గౌడ్, అఫ్సర్ యూసఫ్ జహి, శంబుల శ్రీకంత్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, పంజాల వెంకటేశ్ గౌడ్, దొమకొండ కిషోర్, సుధాకర్ ,కుంకుమ రాజేశ్వర రావు, ఏనుగంటి దిలిప్ కుమార్ నేత, జెల్లి శ్రీమంత్ గిరి, నరేశ్ గౌడ్, మహేష్ గౌడ్, శశిధర్ గౌడ్, సునిత రెడ్డి, లావణ్య, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యానికి బదులు గోధుమ రవ్వ...

తృణధాన్యాలను అన్నానికి బదులుగా ఆహారంలో తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు. మధుమేహం ఉన్నవారు ఎక్కువగా బ్రౌన్ రైస్ తీసుకుంటూ ఉంటారు. అలాగే రాత్రి భోజనానికి అన్నం తగ్గించి చపాతీలను, పుల్కాలను తీసుకుంటూ ఉంటారు. గోధుమ రవ్వలో ఫైబర్, ప్రొటీన్, మాంగనీస్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తి స్థాయిని పెంచుతాయి. దీనిని తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకుందాం.



బరువు తగ్గేందుకు..

గోధుమ రవ్వలోని అధిక ఫైబర్ బరువు పెరగకుండా పనిచేస్తుంది. ఆకలిని తగ్గిస్తుంది. అతిగా తినడం కంట్రోల్ కాగానే బరువు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఇందులోని సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు శక్తిని అందిస్తాయి.

ఎముకల ఆరోగ్యానికి..

గోధుమ రవ్వలో మెగ్నీషియం, భాస్వరం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవి ఎముకల దృఢత్వానికి ఎంతో ఉపయోగపడ్తాయి.

పోషకాల గని

క్యాబేజీలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి మూలకాలకు క్యాబేజీ ఒక స్టోర్‌హౌస్. ఇంకా విటమిన్ సి, థయమిన్, నియాసిన్, ఫోలేట్ వంటి పోషకాలూ ఎక్కువే. ఇందులో ఫైబర్ కంటెంట్ కూడా ఉంది. రెగ్యులర్‌గా దీనిని తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. ఈ కూరగాయలు తరచూ తింటే గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. హైబీపీ ఉన్నవారు క్యాబేజీని ప్రతిరోజు తినాలి. దీనిలో పొటాషియం అధికంగా ఉంటుంది. రక్తనాళాల్లో రక్తం ప్రశాంతంగా ప్రవహించేలా చేస్తుంది. కాబట్టి హైబీపీ అదుపులో ఉంటుంది. అంతేకాదు చర్మ సౌందర్యానికి క్యాబేజీ మేలు చేస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని కాపాడుతుంది. ఈ పోషకాల గనితో కొన్ని వంటకాలు మీ కోసం...





క్యాబేజీ 65.. :



కావలసిన పదార్థాలు : పొడుగ్గా తరిగిన క్యాబేజీ పావు కిలో, కార్న్ ఫ్లోర్ మూడు టీ స్పూన్లు, మైదాపిండి మూడు టీ స్పూన్లు, శనగపిండి రెండు టీ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక స్పూన్. ఉప్పు తగినంత, కారం ఒక టీ స్పూన్, గరం మసాలా అర టీ స్పూన్, కరివేపాకు ఒక రెమ్మ, తరిగిన పచ్చిమిర్చి మూడు, నూనె డీప్ ఫ్రై కి సరిపడా..

తయారీ విధానం : ముందుగా ఒక గిన్నెలో క్యాబేజీ తురుముని తీసుకోవాలి. అందులో శనగపిండి, అల్లం వెల్లుల్లి పేస్టు, ఉప్పు, కారం, గరం మసాలా వేసి, కొద్దిగా నీళ్లు వేసి పకోడీ పిండిలాగా కలుపుకోవాలి. తరువాత బాండీలో నూనె పోసి వేడి చేయాలి. నూనె బాగా కాగిన తర్వాత తగినంత క్యాబేజీ మిశ్రమాన్ని తీసుకుంటూ మీడియం మంటపై ఎర్రగా కరకరలాడేలాగా వేపుకోవాలి. తర్వాత అదే నూనెలో పచ్చిమిర్చి, కరివేపాకు వేయించుకోవాలి. వేయించి పెట్టుకున్న క్యాబేజీ 65లో కలుపుకోవాలి. దీనిని భోజనంలోకి సైడ్ డిష్ గాను తీసుకోవచ్చు.. సాయంత్రం పూట స్నాక్స్ గాను తినొచ్చు. పిల్లలు ఎంతో ఇష్టంగా తింటారు.

క్యాబేజీ కంది పచ్చడి :

కావాల్సిన పదార్థాలు : క్యాబేజీ – రెండున్నర కప్పులు, పచ్చికొబ్బరి – పావు కప్పు, చింతపండు – చిన్న నిమ్మకాయ సైజు, వెల్లుల్లి – నాలుగైదు రెబ్బలు, కరివేపాకు – రెండు రెబ్బలు. కందిపప్పు – పావు కప్పు, ధనియాలు, జీలకర్ర – కొద్దిగా, పచ్చిమిర్చి – పది, వెల్లుల్లి – నాలుగు రెబ్బలు.

తయారీ విధానం : క్యాబేజీని సన్నగా తరుక్కొని అయిదు నిమిషాలు ఉడికించుకోవాలి. తర్వాత స్టవ్ మీద కళాయి పెట్టి కొద్దిగా నూనె వేసి వేయించి తీసుకోవాలి. అదే కళాయిలో కందిపప్పు, ధనియాలు, వెల్లుల్లి, జీలకర్ర, పచ్చిమిర్చి సన్న సెగ



మీద వేయించుకోవాలి. అవి ఎర్రగా వేగాక తీసి మిక్సీ జార్లో వేయాలి. ఆ మిక్సీ జార్‌లో పచ్చి కొబ్బరి, చింతపండును కూడా వేసి మిక్సీ పట్టాలి. తర్వాత వేయించిన క్యాబేజీని కూడా వేసి మరీ మెత్తగా కాకుండా గ్రైండ్ చేసుకోవాలి. పచ్చడి మరీ మెత్తగా చేస్తే అంత టేస్టు ఉండదు. కాబట్టి కాస్త బరకగానే గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత పచ్చడిని తాలింపు పెడితే... ఎంతో టేస్టీగా ఉండే క్యాబేజీ కంది పచ్చడి రడీ. ఇది వేడి అన్నంలో కలుపుకొని తింటే రుచి అదిరిపోతుంది.

క్యాబేజీ ఆమ్లెట్ :

కావాల్సిన పదార్థాలు : క్యాబేజీ తురుము – ఒక కప్పు, గుడ్లు – మూడు, శనగపిండి – పావు కప్పు, కార్న్ ఫ్లోర్ – రెండు స్పూన్లు, ఉల్లిపాయల తరుగు – పావు కప్పు, పచ్చిమిర్చి – మూడు, కొత్తిమీర తరుగు – మూడు స్పూన్లు, మిరియాల పొడి – చిటికెడు, ఉప్పు – రుచికి సరిపడా.

తయారీ విధానం : క్యాబేజీని సన్నగా తురుము కోవాలి. ఆ తురుమును ఒక గిన్నెలో వేయాలి. అదే గిన్నెలో ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు కూడా వేసి బాగా కలపాలి. అందులోనే శనగపిండి,



కార్న్ ఫ్లోర్, కొత్తిమీర తరుగు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో కోడిగుడ్లను కొట్టి బాగా గిలకొట్టాలి. ఇప్పుడు స్టవ్ మీద పెనం పెట్టి నూనె వేయాలి. నూనె వేడెక్కాక మొత్తం మిశ్రమాన్ని ఆమ్లెట్లా వేసి పైన మిరియాల పొడిని చల్లాలి. మూత పెట్టి ఆమ్లెట్‌ను ఉడకనివ్వాలి. రెండో వైపు కూడా కాల్చుకుని తీసి సర్వ్ చేసుకోవాలి.

క్యాబేజీ ఇడ్లీ :

ఎక్కువమంది అల్పాహారంగా తినేది ఇడ్లీనే. ఎప్పుడూ ఒకే రకమైన ఇడ్లీ తినే కన్నా.. ఒకసారి క్యాబేజీ ఇడ్లీని ప్రయత్నించండి. ఇది చాలా టేస్టీగా ఉంటుంది.

కావాల్సిన పదార్థాలు : ఇడ్లీ పిండి – ఒక కప్పు, క్యాబేజీ తురుము – అరకప్పు, జీలకర్ర – అర స్పూను, ఉల్లిపాయ – ఒకటి, పచ్చిమిర్చి – రెండు, పసుపు – చిటికెడు, అల్లం వెల్లుల్లి పేస్టు – అర స్పూను, శనగపప్పు – ఒక స్పూను, ఉప్పు – రుచికి సరిపడా, నూనె – తగినంత

తయారీ విధానం : క్యాబేజీని సన్నగా తరిగి పక్కన పెట్టుకోండి. ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి కాస్త నూనె వేయండి, ఆ నూనె వేడెక్కాక క్యాబేజీ తురుమును వేయించి దగ్గరగా అయ్యాక తీసి పక్కన పెట్టుకోండి, ఇప్పుడు అదే బాండీలో ఒక స్పూన్ నూనె వేసి ఎండుమిర్చి, శనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర వేసి వేయించండి. అలాగే సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చిని వేసి వేయించండి. అందులో పసుపు పొడి, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి బాగా కలపండి. తర్వాత ముందుగా వేయించి పెట్టుకున్న క్యాబేజీని కూడా వేసి బాగా కలపండి. రుచికి సరిపడా ఉప్పు, కారం వేసుకొని బాగా కలపండి. పైన మూత పెట్టి ఐదు నిమిషాలు ఉడికించండి. క్యాబేజీ మెత్తగా అయ్యి దగ్గరగా అవుతుంది. ఇప్పుడు కొత్తిమీర జల్లుకొని స్టవ్ ఆఫ్ చేయాలి. ఈ కూర చల్లారాక ముందుగా రెడీ చేసుకున్న ఇడ్లీ పిండిలో ఈ క్యాబేజీ మిశ్రమాన్ని కలిపి పది నిమిషాల పాటు పక్కన వదిలేయండి. ఇప్పుడు ఇడ్లీ ప్లేట్లకు నూనె రాసుకుని ఇడ్లీ పిండి మిశ్రమాన్ని వేయండి. వాటిని ఆవిరిపై ఉడికించండి. ఇడ్లీ కుక్కర్‌ను వాడినా మంచిదే. పది నిమిషాల తర్వాత చూస్తే ఇడ్లీలు రెడీ అవుతాయి.

క్యాబేజీ ఫ్రైడ్ రైస్ :

అన్నం – ఒక కప్పు, తరిగిన క్యాబేజీ – రెండు కప్పులు, పచ్చి బఠానీలు – పావు కప్పు, పచ్చి మిర్చి – రెండు, నూనె – రెండు టేబుల్ స్పూన్లు, వెల్లులి రెబ్బలు – రెండు లేదా మూడు, వెనిగర్ – అర టీస్పూన్, కారం – అర టీస్పూన్, ఉప్పు – రుచికి తగినంత.

తయారీ విధానం : ముందుగా కళాయిలో నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడయ్యాక తరిగిన వెల్లుల్లి, పచ్చిమిర్చి వేసి వేయించాలి. తర్వాత క్యాబేజీ తురుము, పచ్చి బఠానీలు కూడా వేసి రెండు మూడు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు కొద్దిగా వెనిగర్ వేసి క్యాబేజీ కొద్దిగా బంగారు రంగులోకి వచ్చే వరకు వేయించాలి. అనంతరం అన్నం, కారం, ఉప్పు వేసి బాగా కలుపుతూ రెండు నిమిషాలు వేయించాలి. తర్వాత కొద్దిగా కొత్తిమిరతో గార్నిష్ చేస్తే క్యాబేజీ ఫ్రైడ్ రైస్ రెడీ.

ఉల్లిగడ్డను ఇలా వాడితే..

'ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు' అనే సామెత ఊరికే రాలేదు. అంతలా ఉల్లిగడ్డలో మంచి ఔషధ గుణాలున్నాయి. అందులోనూ జుట్టు రాలిపోతుందనే వారికి చక్కటి పరిష్కారం ఉల్లిగడ్డ. దీన్ని ఆయుర్వేదంలో కూడా ఎన్నో వాటికి ఉపయోగిస్తారు. ఇందులో ఉండే సల్ఫర్ వల్ల జుట్టు బాగా పెరుగుతుంది. ఈ సల్ఫర్ రక్త ప్రవాహాన్ని పెంచడంతో పాటు కొల్లాజెన్ ఉత్పత్తిలో ముఖ్యమైన



పాత్ర పోషిస్తుంది.

ఉల్లి రసం, బాదం నూనె మిశ్రమాన్ని జుట్టుకు బాగా పట్టించి మసాజ్ చేసి ఓ అరగంట పాటు అలా వదిలేయాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే మీకు చక్కటి ఫలితం కనిపిస్తుంది. అలాగే ఉల్లి రసం జుట్టును సాఫ్ట్ చేయడంతో పాటు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.

ఉల్లి రసం, ఆలీవ్ ఆయిల్ కూడా జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. ఈ మిశ్రమాన్ని తలకు బాగా రాసి, మసాజ్ చేసి ఓ 30 నిమిషాలు అలా వదిలేయండి. ఆ తర్వాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోవాలి. వారానికి ఒక్కసారైనా ఇలా చేస్తే మీకు మంచి ఫలితం కనిపిస్తుంది.

ఉల్లి రసం, నిమ్మరసం కాంబినేషన్ కూడా జుట్టుకు మంచి కండీషనర్‌గా పని చేస్తుంది. దీంతో జుట్టు రాలడంతో పాటు మృదువుగా తయారవుతాయి. ఈ మిశ్రమాన్ని తలకు రాసి, మసాజ్ చేసి ఓ 15 నిమిషాలు అలా వదిలేయాలి. ఆ తర్వాత షాంపూతో జుట్టును కడిగేయాలి.

ఉల్లిపాయ–పెరుగు కాంబినేషన్ కూడా జుట్టు రాలడాన్ని తగ్గించి సాఫ్ట్‌గా తయారుచేస్తుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తలకు రాసి ఓ 45 నిమిషాలు అలా వదిలేయాలి. ఆ తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి.

అమ్మాయిలదే హవా

(మొదటిపేజీ తరువాయి)

పాసయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 48,310 మంది పరీక్ష రాస్తే, 24,432 (50.57 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 23,966 మంది అమ్మాయిలు పరీక్షలు రాయగా, 15,859 (66.17 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 24,344 మంది అబ్బాయిలు పరీక్షలు రాస్తే, 8,573 (35.21 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 5,02,280 మంది పరీక్షలకు హాజరుకాగా, 3,22,432 (64.19 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 2,47,358 మంది అమ్మాయిలు పరీక్షలు రాస్తే, 1,79,412 (72.53 శాతం) మంది ఉతీర్ణత పొందారు. 2,54,922 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 1,43,020 (56.10 శాతం) మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలోనూ అబ్బాయిల కంటే అమ్మాయిలు 16.43 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 4,01,445 మంది పరీక్షలకు హాజరుకాగా, 2,78,856 (69.46 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 2,05,381 మంది అమ్మాయిలు పరీక్షలు రాయగా, 1,55,500 (75.71 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఒకేషనల్ జనరల్ విభాగంలో 42,723 మంది పరీక్షలు రాస్తే, 27,287 (63.86 శాతం) మంది విద్యార్థులు పాసయ్యారు. ఇందులో 21,853 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరు కాగా, 17,327 (79.28 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 20,870 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 9,960 (47.72 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణాధికారి (సీవోఈ) జయప్రదబాయి, జాయింట్ సెక్రెటరీ వై శ్రీనివాస్, సీజీజీ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు ప్రారంభం

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చేనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహిస్తారు. ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో పరీక్షలు జరుగుతాయి. గురువారం నుంచి పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఫీజు చెల్లింపునకు తుది గడువు వచ్చేనెల రెండో తేదీ వరకు ఉన్నది. గురువారం నుంచి రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. దరఖాస్తు చేసేందుకు తుది గడువు వచ్చేనెల రెండో తేదీ వరకు ఉన్నది. రీకౌంటింగ్ కోసం ప్రతి పేపర్‌కూ రూ.100, రీవెరిఫికేషన్ కోసం ప్రతి పేపర్‌కూ రూ.600 చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు హ్రీజు:7/ఎఙవ.ఎక్రన్ర.ప్రశీజ.ఙఅ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. మార్కుల మెమోలను బుధవారం సాయంత్రం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. షార్ట్ మెమోలను కాలేజీ లాగిన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ వెబ్‌సైట్ నుంచి కలర్ ప్రింట్‌ఔట్ తీసుకోవాలని కోరారు.

ఫస్టియర్‌లో రంగారెడ్డి, సెకండియర్‌లో ములుగు అగ్రస్థానం

ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో రంగారెడ్డి, ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లాలు అగ్రస్థానంలో నిలిచాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో రంగారెడ్డి నుంచి 71,297 మంది పరీక్షలు రాయగా, 51,121 (71.7 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 37,576 మంది అబ్బాయిలు పరీక్షలు రాస్తే, 25,242 (67.18 శాతం) మంది పాసయ్యారు. 33,721 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 25,879 (76.74 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 71.58 శాతం ఉత్తీర్ణత సాధించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెండో స్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 64,828 మంది పరీక్షలు రాయగా, 46,407 (71.58 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 70.01 శాతంతో ములుగు జిల్లా మూడో స్థానంలో ఉన్నది. ఈ జిల్లా నుంచి 1,717 మంది పరీక్షలు రాస్తే, 1,202 (70.01 శాతం) మంది పాసయ్యారు. 34.81 శాతం ఉత్తీర్ణతతో కామారెడ్డి జిల్లా అట్టడుగున నిలిచింది. ఈ జిల్లా నుంచి 7,658 మంది పరీక్షలకు హాజరుకాగా, 2,666 (34.81 శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 72.96 శాతం ఉత్తీర్ణతతో నారాయణపేట జిల్లా అగ్రస్థానంలో, 39.9 శాతం ఉత్తీర్ణత సాధించి సూర్యాపేట జిల్లా చివరిస్థానంలో నిలిచాయి.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 1,695 మంది పరీక్షలు రాస్తే, 1,406 (82.95 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 928 మంది అబ్బాయిలు పరీక్షలు రాయగా, 729 (78.56 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. 767 మంది అమ్మాయిలు పరీక్షలకు హాజరుకాగా, 677 (88.27 శాతం) మంది పాసయ్యారు. 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెండో స్థానంలో ఉన్నది. ఈ జిల్లా నుంచి 58,933 మంది పరీక్షలకు హాజరైతే, 46,742 (79.31 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఈ జిల్లా నుంచి 64,759 మంది పరీక్షలు రాస్తే, 50,273 (77.63 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 44.29 శాతం ఉత్తీర్ణత సాధించి కామారెడ్డి జిల్లా అట్టడుగున నిలిచింది. ఈ జిల్లా నుంచి 7,234 మంది పరీక్షలు రాస్తే, 3,204 (44.29 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విభాగంలో 80.44 శాతం ఉత్తీర్ణతతో నారాయణపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నది. 52.48 శాతం ఉత్తీర్ణతతో నిజామాబాద్ జిల్లా అట్టడుగున నిలిచింది.

జెండర్ వారీగా ఇంటర్ ఫలితాలు

ఫస్టియర్	హాజరు	ఉత్తీర్ణత	శాతం
అమ్మాయిలు	2,41,68	1,65,190	68.35
అబ్బాయిలు	2,37,04	1,22,071	51.50
మొత్తం	4,78,723	2,87,261	59.9
సెకండియర్			
అమ్మాయిలు	2,47,358	1,79,412	72.53
అబ్బాయిలు	2,54,92	1,43,020	56.10
మొత్తం	5,02,280	3,22,432	64.31

ఇంటర్ ఫలితాల వివరాలు

	హాజరు	ఉత్తీర్ణత	శాతం	ఫెయిల్
ప్రథమ	4,78,723	2,87,261	60.01	1,91,462
ద్వితీయ	5,02,280	3,22,432	64.19	1,79,848
మొత్తం	9,81,003	6,09,693	62.1	3,71,310

గ్రేడ్ల వారీగా వివరాలు

గ్రేడ్	ఫస్టియర్	సెకండియర్
ఏ	1,86,025	1,94,311
బీ	68,985	78,003
సీ	23,968	25,900
డీ	8,283	8,020

ఇంటర్ జనరల్ విభాగం ఫలితాలు (శాతంలో...)

సంవత్సరం	ఫస్టియర్			సెకండియర్		
	హాజరు	ఉత్తీర్ణత	శాతం	హాజరు	ఉత్తీర్ణత	శాతం
2024	4,30,413	2,62,829	61.06	4,01,445	2,78,856	69.46
2023	4,33,082	2,72,208	62.85	3,80,920	2,56,241	67.27
2022	4,14,380	2,68,763	64.85	3,92,258	2,69,431	68.68
2021	2,09,911	4,09,911	100	4,07,684	4,07,684	100
2020	4,31,358	2,63,464	61.08	3,74,492	2,60,806	69.64

కోర్సుల వారీగా ఇంటర్ ఫలితాలు

కోర్సు	ఫస్టియర్			సెకండియర్		
	హాజరు	ఉత్తీర్ణత	శాతం	హాజరు	ఉత్తీర్ణత	శాతం
ఎంపీసీ	2,19,782	1,50,597	68.52	2,17,829	1,60,865	73.85
బైపీసీ	93,363	62,875	67.34	1,04,180	70,338	67.52
సీఈసీ	92,682	38,676	41.73	1,06,915	47,904	44.81
హెచ్ఈసీ	9,859	3,113	31.57	9,699	4,220	43.51
ఎంఈసీ	14,296	7,221	50.51	16,533	9,909	59.93



జిల్లాల వారీగా ఇంటర్ ఫలితాలు (జనరల్ విభాగం)

జిల్లా	ఫస్టియర్ శాతం	జిల్లా	సెకండియర్ శాతం
1. రంగారెడ్డి	71.7	1. ములుగు	82.95
2. మేడ్చల్	71.58	2. మేడ్చల్	79.31
3. ములుగు	70.01	3. రంగారెడ్డి	77.63
4. ఖమ్మం	63.84	4. కరీంనగర్	74.39
5. కరీంనగర్	63.41	5. ఖమ్మం	74.2
6. హన్మకొండ	62.41	6. హన్మకొండ	73.23
7. హైదరాబాద్-1	62.14	7. కొమరంభీం	72.06
8. కొమరంభీం	61.55	8. జయశంకర్	69.89
9. ఆదిలాబాద్	61.05	9. భద్రాద్రి కొత్తగూడెం	69.73
10. హైదరాబాద్-2	59.06	10. నల్లగొండ	68.45
11. జయశంకర్	58.61	11. హైదరాబాద్-1	67.12
12. హైదరాబాద్-3	58.52	12. నిర్మల్	66.17
13. సిరిసిల్ల	57.79	13. ఆదిలాబాద్	65.75
14. నల్లగొండ	57.2	14. హైదరాబాద్-3	65.59
15. భద్రాద్రి కొత్తగూడెం	56.39	15. సంగారెడ్డి	65.57
16. నిర్మల్	56.05	16. రాజన్న సిరిసిల్ల	65.5
17. మహబూబాబాద్	55.72	17. మహబూబాబాద్	65.14
18. సంగారెడ్డి	55.29	18. జనగామ	64.99
19. జనగామ	55.18	19. హైదరాబాద్-2	64.85
20. మహబూబ్‌నగర్	53.94	20. వనపర్తి	64.75
21. జోగులాంబ గద్వాల	53.48	21. జగిత్యాల	64.29
22. వికారాబాద్	53.11	22. మహబూబ్‌నగర్	64.21
23. వనపర్తి	52.78	23. జోగులాంబ గద్వాల	62.82
24. వరంగల్	51.69	24. సూర్యాపేట	62.74
25. జగిత్యాల	51.69	25. యాదాద్రి భువనగిరి	62.64
26. యాదాద్రి భువనగిరి	51.04	26. వరంగల్	62.27
27. నిజామాబాద్	49.95	27. వికారాబాద్	61.42
28. సూర్యాపేట	49.42	28. సిద్ధిపేట	61.08
29. సిద్ధిపేట	48.77	29. నిజామాబాద్	59.59
30. మెదక్	47.18	30. మంచిర్యాల	59.53
31. పెద్దపల్లి	46.31	31. పెద్దపల్లి	59.32
32. మంచిర్యాల	46.29	32. నాగర్‌కర్నూల్	59.06
33. నాగర్‌కర్నూల్	45.57	33. మెదక్	57.49
34. నారాయణపేట	44.3	34. నారాయణపేట	53.81
35. కామారెడ్డి	34.81	35. కామారెడ్డి	44.29

మనస్తాపానికి గురై..

- **ఇద్దరు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్య**

నవతెలంగాణ-ముదిగొండ

ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణులు కాలేకపోయామని మనస్తాపానికి గురై ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రానికి చెందిన వాకదాని వైశాలి(17) బుధవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ గజ్జెల నరేష్ తెలిపారు. వైశాలి ఖమ్మంలోని ఓ ప్రయివేట్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఫస్ట్ ఇయర్ పూర్తి చేసింది. గణితం తప్పడంతో ఆత్మహత్య చేసుకుంది.

వైశాలి తండ్రి యుగంధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.మంచిర్యాల జిల్లా నస్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దొరగారిపల్లెకు చెందిన గటిక తేజస్విని(18) ఇంటర్ మొదటి సంవత్సరంలో ఫెయిల్ కావటంతో ఉరేసుకుంది.



దేవుండ్లపై కాదు.. కుటుంబ సభ్యులపై ఒట్టేయ్

- కాంగ్రెస్ హామీలన్నీ బోగస్‌వే.. బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

"ఓట్ల కోసం దేవుడి మీద ఒట్టు వేయడం కాదు.. మీ కుటుంబ సభ్యులపై ఒట్టు వేసి నిజం చెప్పు రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ హామీలన్నీ బోగస్ హామీలే.. ఇవాళ కాంగ్రెస్ అన్ని వర్గాల్లో నమ్మకాన్ని కోల్పోయింది" అని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణ విమర్శించారు. మహబూబ్‌నగర్‌లోని తన స్వగృహంలో బుధవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అధికారం కోసం హామీలు ఇవ్వడం.. మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.

ముఖ్యమంత్రిగా ఉన్నా రేవంత్‌రెడ్డి ఆరుసార్లు పాలమూరు జిల్లాకు వచ్చారంటే కాంగ్రెస్‌కు ఓటమి భయం మొదలైందన్నారు. రేవంత్ రెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పకుండా.. తనపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, ఆయన తిట్టడమే కాకుండా.. ఆయన చెంచాలతో నీతి వాక్యాలు పలికిస్తున్నారని అన్నారు. ఓట్ల కోసం దేవుళ్ల మీద ఒట్లు వేస్తారా.. ఇదెక్కడి నీచ రాజకీయం అంటూ ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం మోడీని కించపరిచేలా మాట్లాడినా అభివృద్ధి లక్ష్యంగా నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. బీజేపీకి పాలమూరు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ రాజకీయం చేస్తుందన్నారు. ఒక మహిళా నేత గురించి మాట్లాడే ముందు ఎలా మాట్లాడాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలన్నారు. కేసీఆర్ అడుగుజాడల్లో రేవంత్ నడుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 సీట్లు గెలిచేది లేదు.. వాకిటి శ్రీహరి మంత్రి అయ్యేదిలేదని అన్నారు. పాలమూరు అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చే సత్తా తనకు మాత్రమే ఉందని, దేశం కోసం మోడీని.. పాలమూరు కోసం అరుణను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బురుజు రాజేందర్ రెడ్డి, పాండురంగారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, వేణుగోపాల్, యాదయ్య, రాజేందర్ ఉన్నారు.

ఓడిస్తారనే కాంగ్రెస్ ప్రమాణాలు

నాలుగు నెలల పాలనలో ముతా రాజకీయాలు.. తిట్లు

- నామినేషన్ గడువు ముగుస్తున్నా అభ్యర్థిని ప్రకటించలేని స్థితి
- నామను గెలిపిస్తే నెత్తినున్న కాంగ్రెస్ కండ్లు దిగుతాయి
- మోడీకి భయపడే మంత్రివర్గంలో మైనార్టీకి నో చాన్స్ : బీఆర్ఎస్ అభ్యర్థి నామ నామినేషన్ సభలో మాజీ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆరు గ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్‌ను లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తుక్కు తుక్కుగా ఓడిస్తారనే భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవునిపై ప్రమాణాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నామినేషన్ల గడువు గురువారంతో ముగుస్తున్నా అభ్యర్థిని ప్రకటించలేని స్థితిలో ఆ పార్టీ ఉందని ఎద్దేవా చేశారు. నాలుగు నెలల పాలనలో ముతా రాజకీయాలు.. తిట్లు తప్ప మరేవీ లేవన్నారు. రేవంత్‌రెడ్డి.. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేయాలన్నారు. బీఆర్ఎస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి నామ నాగేశ్వరరావు నామినేషన్ సందర్భంగా బుధవారం స్థానిక సీక్వెల్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ముఖ్యనాయకుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఖమ్మం ప్రజలు తాగు, సాగునీటి కోసం అల్లాడుతుంటే వీరు మాత్రం టిక్కెట్ల కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారన్నారు. జిల్లాలో నీటి ఎద్దడి రావద్దనే తమ పాలనలో సీతారామ ప్రాజెక్టుకు నిధులు కేటాయించామన్నారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందనుకుంటే ఈ జిల్లాలో ముగ్గురికే నౌకరీ వచ్చిందన్నారు. నెత్తికెక్కిన కాంగ్రెస్ కండ్లు దిగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలని పిలుపునిచ్చారు.

'బస్సు' తప్ప మిగతావన్నీ తుస్సే..!

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ విస్మరించింది.. ఒక్క ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప మిగతావన్నీ తుస్సే అని హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామన్న పింఛన్ ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు రూ.2,500 ఇస్తా అన్నారు.. ఆ మేరకు ఒక్కో మహిళకు కాంగ్రెస్ రూ.10వేల బాకీ పడిందని తెలిపారు.

రేవంత్ వచ్చాక రాష్ట్రంలో లక్ష పెండ్లిళ్లు అయ్యాయి. ఆ వధువులందరికీ లక్ష తులాల బంగారం ఈ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడగడపకు వెళ్లండి.. ప్రజలు మిమ్మల్ని ఆదరిస్తారన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరన్నారు. మోడీకి భయపడే రేవంత్ తన క్యాబినెట్‌లో మైనార్టీలకు అవకాశం ఇవ్వలేదని గమనించాలన్నారు. లంబాడీలు సైతం నిర్లక్ష్యానికి గురయ్యారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ టిక్కెట్ కూడా మాదిగలకు కేటాయించ లేదన్నారు. తనను తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా చెప్పుకునే రేవంత్ ఎప్పటికైనా బీజేపీలోకి వెళ్లే అవకాశం ఉందని ఆరోపించారు. ప్రజాపాలన అన్న సీఎం ఒక్కరోజు ప్రజలను కలిసి ఆ తర్వాత గేట్లు మూయించారని చెప్పారు.

బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమైతే కవిత జైల్లో ఉండేది కాదు
మాజీ మంత్రి పువ్వాడ, వద్దిరాజు, నామ

పథకాలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపుతోందని మరో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలనే కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బీఆర్ఎస్ బీజేపీకి ఎప్పుడూ బీ టీమ్‌గా లేదు.. అలా ఉంటే కవిత జైల్లో ఉండేవారు కాదన్నారు. అందరం కలిసి మే 13 వరకు కష్టపడాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, జెడ్పీ చైర్మెన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'పిరమైన' ప్రధాని మోడీ

ఎన్డీఏ కూటమికి 200, ఇండియా కూటమికి 150 సీట్లు కూడా దాటవు

- బీజేపీని ఓడించే దమ్ము లేకే కేరళ నుంచి రాహుల్ పోటీ
- 'మల్కాజిగిరి' బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు వలస పక్షులు : రోడ్డు షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మోడీ అధికారంలోకి వచ్చాక అన్ని ధరలూ పెరిగాయి.. అందుకే ఆయన్ను ప్రజలందరూ ప్రియమైన ప్రధాని కాదు.. పిరమైన ప్రధాని అని అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్ తరఫున 'మల్కాజిగిరి' పార్లమెంట్ బరిలో నిలిచిన ఎంపీ అభ్యర్థులిద్దరూ వలస పక్షులే అని, వారికి ఓట్లేస్తే గెలిచిన తర్వాత కనబడరని ఈటల రాజేందర్, పట్నం సునితా మహేందర్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఆలోచించి ఓటేయాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ సమీపంలో జరిగిన రోడ్డు షోలో కేటీఆర్ మాట్లాడారు. బీజేపీని అడ్డుకునే దమ్ము ఒక్క బీఆర్ఎస్‌కే మాత్రమే ఉందని, 2014, 2019లోనూ తామే అడ్డుకున్నామని గుర్తు చేశారు. గడిచిన పదేండ్లలో తెలంగాణ, హైదరాబాద్‌కు బీజేపీ ఏమీ చేయలేదన్నారు. తమ ప్రభుత్వం గడిచిన పదేండ్లలో 36 ఫ్లైఓవర్లు కడితే, ఉప్పల్, అంబర్‌పేట రెండు ఫ్లైఓవర్లను కూడా కట్ట చేతకాని బీజేపీకి ఓట్లు అడిగేందుకు సిగ్గు ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక సిలిండర్ ధర రూ.1100 అయిందని, లీటర్ రూ.70 ఉన్న పెట్రోల్ రూ.110 అయిందని, అన్ని ధరలూ పెరిగాయన్నారు. మోడీ 400 సీట్లు వస్తాయని బిల్డప్ ఇస్తున్నారని, పోటీ చేసేదే 420 సీట్లలో అన్నారు. ఎన్డీఏ కూటమికి 200, ఇండియా కూటమికి 150 సీట్లు కూడా దాటవని జోస్యం చెప్పారు. దొంగలను శ్రీరాముడు గెలిపించమనడు అన్నారు. తాము ఓట్ల కోసం మతాన్ని వాడుకోలేదని, మైనార్టీలు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని కోరారు. మోడీ అక్షింతలు పంపిస్తే.. కేసీఆర్ దేశం మొత్తం తినడానికి బియ్యం పంపించారన్నారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌కు 10 పార్లమెంట్ స్థానాలు ఇస్తే.. వాళ్లే మనల్ని బతిమిలాడే పరిస్థితి వస్తుందని, మళ్లీ రాష్ట్రంలో కేసీఆరే రాజకీయాలను శాసించే పరిస్థితి వస్తుందని చెప్పారు.

మోడీకి మేలు చేసేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులు

బడే భాయ్ మోడీకి మేలు చేసేందుకు చోటే భాయ్ రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరితోపాటు చాలా చోట్ల డమ్మీ అభ్యర్థులను బరిలో దింపారని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ చౌకిదార్ చోర్ హై అంటే.. రేవంత్ రెడ్డి మోడీ హమారా బడే భాయ్ అంటారని వ్యాఖ్యానించారు. బీజేపీని ఓడించే దమ్ములేని కాంగ్రెస్‌కు ఓటు వేసి వృథా చేయొద్దన్నారు. కొందరు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటి అని ప్రచారం చేస్తున్నారని, నిజంగా ఒక్కటైతే కేసీఆర్ కూతురు జైల్లో ఉండేదా..? అని ప్రశ్నించారు. బీజేపీని ఓడించే దమ్ము లేకనే రాహుల్ గాంధీ కేరళ నుంచి పోటీ చేస్తున్నారని విమర్శించారు.

మరోసారి కాంగ్రెస్‌కు ఓటేస్తే సీఎం రేవంత్‌రెడ్డి మొత్తం పథకాలను ఆపేస్తారని, కాంగ్రెస్ చెప్పిన అన్ని పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి రేవంత్‌రెడ్డికి ఎంతో ఇచ్చిందని, పీసీసీ, సీఎం పదవులు రావడానికి మల్కాజిగిరి ప్రజలే కారణం అని, అలాంటి ప్రజలకు రేవంత్‌రెడ్డి ఏమీ చేయలేదన్నారు. కేసీఆర్‌ది పదేండ్ల అభివృద్ధి పాలన అయితే.. రేవంత్‌రెడ్డిది 100 రోజుల అబద్ధాల పాలన అని విమర్శించారు.


నవచిత్రం

ఆద్యంతం సరికొత్త థ్రిల్ ఇచ్చే శబరి


వరలక్ష్మి శరత్‌కుమార్

వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'శబరి' మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానున్న సందర్భంగా వరలక్ష్మీ శరత్ కుమార్ మీడియాతో ముచ్చటించారు.

- 'క్రాక్'కు సంతకం చేయడానికి ముందు 'శబరి' కథ విన్నా. నాకు బాగా నచ్చింది. కథపై నమ్మకంతో ఈ సినిమా చేస్తానని చెప్పాను. టిపికల్ రెగ్యులర్ నెగిటివ్ షేడ్ రోల్ కాకుండా కొత్త పాత్ర చేశా. ఆర్టిస్టుగా నేను ఈ పాత్ర చేయగలనని దర్శక, నిర్మాతలు నమ్మారు. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేయడానికి వాళ్లు ముందుకు వచ్చారు. అందుకు వాళ్లను మెచ్చుకోవాలి. ఖర్చు విషయంలో నిర్మాత రాజీ పడకుండా సినిమా తీశారు. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది.
- హిట్టూ ఫ్లాపులను ఎవరూ జడ్జ్ చేయలేరు. 'హను మాన్' చిన్న సినిమా అనుకున్నారు. పెద్ద హిట్ అయ్యింది. 'నాంది', 'కోట బొమ్మాళీ పీఎస్' సినిమాలు అంత మంచి విజయాలు సాధిస్తాయని ఊహించలేదు. మేం ఒక డిఫరెంట్ సినిమా చేశాం. స్క్రీన్ ప్లే డ్రివెన్ సినిమా 'శబరి'. ప్రేక్షకులకు కొత్త థ్రిల్ ఇస్తుంది. డిఫరెంట్ యాక్షన్ ఉంటుంది. నేచురల్ ఫైట్ సీక్వెన్సులు ఉంటాయి.
- నా తొలి సినిమా 'పోడా పోడి'లో మదర్ రోల్ చేశా. 'పందెం కోడి 2'లో చేశా. నేను ఓ యాక్టర్. నచ్చిన క్యారెక్టర్ వచ్చినప్పుడు చేస్తాను. ఇమేజ్ వంటివి పట్టించుకోను. సినిమాలో ప్రేక్షకులకు ఏం చూపిస్తే అది యాక్సెప్ట్ చేస్తారు.
- ఇందులో ఓ సాధారణ అమ్మాయి. భర్తతో సమస్యల కారణంగా, అతని నుంచి వేరుపడి కుమార్తెను ఒంటరిగా పెంచుతుంది. ఆమెకు ఏమైంది? అనేది కథ. సెటిల్డ్ పెర్ఫార్మన్స్ చేసే అవకాశం లభించింది. కుమార్తెను కాపాడుకునేటప్పుడు తల్లికి వచ్చే కోపం వేరు, సాధారణంగా వచ్చే కోపం వేరు. డిఫరెంట్ యాంగర్ చూపించే అవకాశం వచ్చింది. మదర్ అండ్ డాటర్ కనెక్షన్ మూవీలో హైలైట్ అవుతుంది. కూతుర్ని కాపాడుకోవడం కోసం తల్లి ఏం చేసిందనేది కథ.
- 'కూర్మ నాయకి' సినిమా విడుదలకు సిద్ధమైంది. తమిళంలో ధనుష్ గారి సినిమాతో పాటు మరో సినిమా చేస్తున్నా. కన్నడలో సుదీప్ గారి 'మ్యాక్స్' చేశా. మరో రెండు మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.


అల్లు అర్జున్

మే 1న టైటిల్ సాంగ్ రిలీజ్

'పుష్ప ది రైజ్'తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా అలరించిన అల్లుఅర్జున్, సుకుమార్ ద్వయం 'పుష్ప -2 ది రూల్'తో సరి కొత్త రికార్డులను సృష్టించేందుకు రెడీ అవుతున్నారు. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి మొదటి లిరికల్ 'పుష్ప పుష్ప.. పుష్పరాజ్..' వీడియో సాంగ్‌ను మే 1న ఉదయం 11:07 నిమిషాలకు విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించింది చిత్రబృందం. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.

పాలిక్ శ్రీను దర్శకత్వంలో నయా సినిమా షురూ..



"ఐ.ఐ.టి.కృష్ణమూర్తి' ఫేమ్ పృథ్వీ హీరోగా, రూపాలి, అంబిక హీరోయిన్లుగా రచిత్ శివ, ఆర్.ఆర్.క్రియేషన్స్ అండ్ పాలిక్ స్టుడియోస్ పతాకాలపై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెం.3 చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని దుర్గం రాజేష్, రావుల రమేష్, టి.ఎస్.రాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి స్టోరీ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం పాలిక్ శ్రీను. నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ హీరో, హీరోయిన్లపై క్లాప్ కొట్టి టీమ్‌ను అభినందించారు.

ఈ సందర్భంగా సీనియర్ నటి ఆమని మాట్లాడుతూ,'ఈ చిత్రంలో నేను ఓ ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నా. లవ్ అండ్ సెంటిమెంట్ ఎమోషనల్ కామెడీ మూవీ. ఇది గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న చిత్రం' అని తెలిపారు. 'ఈ చిత్రాన్ని పెద్ద ఎత్తున్న నిర్మించడానికి రావుల రమేష్, టి.ఎస్.రాజులతో కలిసి ముందుకు వచ్చాం. హీరో పృథ్వీని తెలంగాణ నుంచి, హీరోయిన్లను బాలీవుడ్ నుంచి, మళయాలం నుంచి అనిరుధ్‌ని విలన్‌గా... ఇలా అన్ని ప్రాంతాల నుంచి ఆర్టిస్టులను తీసుకుని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం' అని నిర్మాత దుర్గం రాజేష్ చెప్పారు.

నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ,' ఇటీవలే కాలకేయ ప్రభాకర్‌తో కలిసి 'రౌద్రరూపాయ నమః' చిత్రాన్ని విడుదల చేశాం. ఆ చిత్రానికి మంచి పేరు వచ్చింది. ఈ చిత్రానికి ఎక్కువ థియేటర్లు లభిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. 'నా మిత్రుడు ఎస్.ఆర్.పి. కథతో ఈ సినిమా చేస్తున్నాం. పాటలు బాగా వచ్చాయి. వచ్చే నెల 25 నుంచి సెట్స్ మీదకు వెళతుంది. ఐదు షెడ్యూల్స్‌లో సినిమాని పూర్తి చేసి దీపావళికి సినిమాని విడుదల చేస్తున్నాం' అని దర్శకుడు పాలిక్ చెప్పారు.



ఐపీఎల్‌లో నేడు
హైదరాబాద్ X బెంగళూర్
వేదిక : ఉప్పల్, రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

ఆటలు

పంత్ ఫటాఫట్

- రిషబ్, అక్షర్ అర్థ సెంచరీలు
- టైటాన్స్‌పై క్యాపిటల్స్ గెలుపు

ఢిల్లీ 224/4, గుజరాత్ 220/8



నవతెలంగాణ-న్యూఢిల్లీ



గుజరాత్ టైటాన్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఉత్కంఠ విజయం సాధించింది. 225 పరుగుల భారీ ఛేదనలో గుజరాత్ టైటాన్స్ 4 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఛేదనలో సాయి సుదర్శన్ (65, 39 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు), డెవిడ్ మిల్లర్ (55, 23 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) అర్థ సెంచరీలతో రాణించినా గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 220 పరుగులే చేసింది. అంతకుముందు, రిషబ్ పంత్ (88 నాటౌట్, 43 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సులు), అక్షర్ పటేల్ (66, 43 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులు), ట్రిస్టన్ స్టబ్స్ (26 నాటౌట్, 7 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) కదం తొక్కటంతో ఢిల్లీ క్యాపిటల్స్ 224/4 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. రిషబ్ పంత్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఢిల్లీకి ఇది నాల్గో విజయం కాగా, గుజరాత్‌కు నాల్గో పరాజయం.

పంత్, అక్షర్ జోరు : టాస్ నెగ్గిన గుజరాత్ టైటాన్స్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. సందీప్ వారియర్‌ను తుది జట్టులోకి తీసుకున్న గుజరాత్ టైటాన్స్ పవర్‌ప్లేలోనే ఆతిథ్య ఢిల్లీ క్యాపిటల్స్‌కు గట్టి షాక్ ఇచ్చింది. ఓపెనర్లు పృథ్వీ షా (11), జేక్ ఫ్రేసర్ (23, 14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) సహా నం.4 బ్యాటర్ షాయ్ హోప్ (5)ను సందీప్ వారియర్ సాగనంపాడు. జేక్ రెండు సిక్సర్లు, ఫోర్లతో మెరిసినా.. సందీప్ వారియర్ జోరుతో పవర్‌ప్లేలో టైటాన్స్ పైచేయి సాధించింది. 6 ఓవర్ల అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 44/3తో నిలిచింది. కష్టాల్లో కూరుకున్న క్యాపిటల్స్‌ను కెప్టెన్ రిషబ్ పంత్ (88 నాటౌట్)తో కలిసి అక్షర్ పటేల్ (66) ఆదుకున్నాడు.

ఈ జోడీ నాల్గో వికెట్‌కు 68 బంతుల్లో 113 పరుగులు జోడించి భారీ స్కోరుకు బాటలు వేశారు. అక్షర్ పటేల్ దూకుడుగా ఆడగా.. ఆరంభంలో పంత్ నెమ్మదిగా ఆడాడు. ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 37 బంతుల్లో అక్షర్ పటేల్ అర్ధ సెంచరీ సాధించగా.. రిషబ్ పంత్ నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 34 బంతుల్లో ఆ ఘనత అందుకున్నాడు. అర్ధ సెంచరీ అనంతరం వరుస సిక్సర్లు బాదిన అక్షర్ పటేల్ మరో భారీ షాట్‌కు ప్రయత్నించి వికెట్ చేజార్చుకున్నాడు. ఆఖర్లో పంత్‌తో జతకట్టిన ట్రిస్టన్ స్టబ్స్ (26 నాటౌట్) అదరగొట్టాడు. మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో స్టబ్స్ విజృంభించగా.. ఆఖరు ఓవర్లో మోహిత్ శర్మపై రిషబ్ పంత్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఆఖరు మూడు బంతులను హ్యాట్రిక్ సిక్సర్లుగా స్టాండ్స్‌లోకి పంపించిన పంత్ ఆ ఓవర్లో నాలుగు సిక్సర్లు, ఓ ఫోర్ సహా 31 పరుగులు పిండుకున్నాడు. ఈ జోడీ 18 బంతుల్లోనే 67 పరుగులు పిండుకుంది. డెత్ ఓవర్లలో స్టబ్స్, పంత్ ఊచకోతతో చివరి ఐదు ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ 97 పరుగులు సాధించింది.

మెగా సమరం

సన్‌రైజర్స్‌తో ఆర్సీబీ ఢీ నేడు



హైదరాబాద్ : ఐపీఎల్ 17లో మరో భారీ స్కోర్ల మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. భీకర ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో నేడు రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ తలపడనుంది. ఈ రెండు జట్లు తలపడిన గత మ్యాచ్‌లో ఐపీఎల్‌లో ఆల్‌టైమ్ స్కోరు రికార్డు బద్దలైంది. ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్లు విధ్వంసక ఫామ్‌లో ఉండటం.. బెంగళూర్ బౌలర్ల నైరాశ్యంతో నేడు ఉప్పల్‌లో పరుగుల వరద ఖాయంగా కనిపిస్తోంది. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి, షాబాజ్ అహ్మద్, ఎడెన్ మార్క్రామ్, అబ్దుల్ సమద్ మంచి ఫామ్‌లో ఉన్నారు. పవర్‌ప్లేలో ఆకాశమే హద్దుగా చెలరేగుతున్న సన్‌రైజర్స్ నేడూ అదే వ్యూహంతో బరిలోకి దిగుతోంది. కెప్టెన్ పాట్ కమిన్స్, నటరాజన్, భువనేశ్వర్ బంతితో మెరుగైన ప్రదర్శనపై కన్నేశారు. మరోవైపు విరాట్ కోహ్లి, డుప్లెసిస్, దినేశ్ కార్తీక్ మినహా ఆర్సీబీ శిబిరంలో ఎవరూ నిలకడగా రాణించటం లేదు. విదేశీ క్రికెటర్లు బెంగళూర్‌కు గుదిబండగా మారారు. మియాబాయ్ మహ్మద్ సిరాజ్ సొంతగడ్డపై బెంగళూర్‌కు మెరుగైన ప్రదర్శన చేస్తాడేమో చూడాలి. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ పోరు నేడు.

పొట్టి కప్పు ప్రచారకర్త ఉసెన్ బోల్ట్



దుబాయ్ : ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ అంబాసిడర్‌గా దిగ్గజ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ వ్యవహరించనున్నారు. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఓ ప్రకటనలో తెలిపింది. ఎనిమిది ఒలింపిక్ పతకాలు నెగ్గిన ఆల్‌టైమ్ దిగ్గజం బోల్ట్.. కరీబియన్, యుఎస్ఏలో ప్రపంచకప్ మ్యాచులకు హాజరవటం సహా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. 'కరీబియన్ జీవనంలో క్రికెట్ అంతర్భాగం. క్రికెట్‌కు ఎప్పుడూ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. క్రికెట్, ప్రపంచకప్ గ్లోబల్ ప్రచారకర్తగా వ్యవహరించటం గొప్పగా ఉంది' అని బోల్ట్ అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్


కొటాక్ మహీంద్రాకు భారీ షాక్

- క్రెడిట్ కార్డుల జారీ నిలిపివేత
- ఆన్‌లైన్‌లో సేవింగ్ ఖాతాలపై ఆంక్షలు
- ఆర్‌బీఐ ఆదేశాలు
- ఐటీ నిర్వహణలో లోపాలపై చర్యలు



న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని కొటాక్ మహీంద్రా బ్యాంక్‌కు రిజర్వ్ బ్యాంక్ భారీ షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డుల జారీని తక్షణం నిలిపి వేయాలని బుధవారం ఆదేశించింది. అదే విధంగా ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ పద్దతుల్లో కొత్త ఖాతాదారులను చేర్చుకోవడానికి వీలు లేదని స్పష్టం చేసింది. కొటక్ మహీంద్రా బ్యాంక్ ఐటీ రిస్క్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్‌లో లోపాలను గుర్తించడంతో ఆర్‌బిఐ చర్యల తీసుకుంది. ఆర్థిక సంవత్సరం 2022-23లో ఐటి ఆడిట్‌లో గుర్తించిన లోపాల ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఆయా లోపాలు, సమస్యలను పరిష్కరించడంలో బ్యాంక్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది.బ్యాంక్ ఐటీ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, ప్యాచ్ అండ్ ఛేంజ్ మేనేజ్‌మెంట్, యూజర్ యాక్సెస్ మేనేజ్‌మెంట్, వెండర్ రిస్క్ మేనేజ్‌మెంట్, డేటా సెక్యూరిటీ, డేటా లీక్‌లను ప్రివెన్షన్ ఎత్తుగడలు లోపభూయిష్టంగా ఉన్నాయని కేంద్ర బ్యాంక్ తెలిపింది. ముఖ్యంగా ఐటీ రిస్క్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గవర్నెన్స్ విషయంలో రెండు సంవత్సరాలుగా మార్గదర్శకాలు పాటించ లేదని గుర్తించినట్టు పేర్కొంది. ఇకపై బ్యాంకు ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ ఛానెల్స్ ద్వారా కొత్త ఖాతాదారులను చేర్చుకోవడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డులను జారీ చేయడం నిలిపివేయాలని ఆదేశించినట్లు పేర్కొంది. కాగా.. ప్రస్తుతం ఉన్న క్రెడిట్ కార్డు వినియోగదారులతో పాటు ఇతర వినియోగదారులకు గతంలో మాదిరిగానే సేవలు అందించవచ్చని తెలిపింది. ఆర్‌బీఐ నుంచి ముందస్తు అనుమతితో కొటాక్ మహీంద్రా బ్యాంక్‌లో సమగ్ర ఆడిట్ నిర్వహించాల్సి ఉంటుంది. దాన్ని రిజర్వ్ బ్యాంక్ సమీక్షించి, ఆ బ్యాంకు చేపట్టిన చర్యలపై సంతృప్తి చెందితే ఆంక్షల ఎత్తివేతపై నిర్ణయం తీసుకుంటుంది. 2020లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌పైనా ఆర్‌బీఐ ఈతరహా ఆంక్షలనే విధించింది. క్రెడిట్ కార్డుల జారీని నిలిపివేసింది. 2021 ఆగస్టులో ఆంక్షలు ఎత్తి వేసింది.

ఇండస్ యాప్‌స్టోర్‌లో వాయిస్ సెర్చ్ ఫీచర్



బెంగళూరు : ఫోన్‌పేకు చెందిన ఇండస్ యాప్‌స్టోర్ ఇంగ్లీష్‌తో పాటు 10 భారతీయ భాషలలో వాయిస్ సెర్చ్ ఫీచర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ వినూత్న ఫీచర్‌తో వినియోగదారులు తమకు నచ్చిన భాషలో వాయిస్ సెర్చ్ చేసి యాప్‌లను వెతికేందుకు వీలు కల్పిస్తుందని పేర్కొంది. వాయిస్ సెర్చ్ టెక్నాలజీ అనేది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌ల సహకారంతో పని చేస్తుందని ఇండస్ యాప్‌స్టోర్ సహ వ్యవస్థాపకుడు, సిపిఒ ఆకాష్ డోంగ్రే పేర్కొన్నారు.

'మెట్రో' శబ్ద కాలుష్యం తగ్గించాలని పిల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెట్రో రైలు మార్గాల్లో మలుపుల వద్ద శబ్ద కాలుష్యం విపరీతంగా ఉందంటూ అందిన లేఖను హైకోర్టు పిల్‌గా తీసుకుంది. దీన్ని తగ్గించేందుకు తీసుకున్న చర్యలు వివరించాలని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్(హెచ్‌ఎంఆర్‌ఎల్)ను ఆదేశించింది. ఆరు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హైదరాబాద్ సీపీ, హెచ్‌ఎంఆర్‌ఎల్‌కు నోటీసులు జారీ చేసింది. శబ్దకాలుష్య సమస్యపై డాక్టర్ హనుమా: అనే వ్యక్తి రాసిన లేఖను పిల్‌గా తీసుకున్న చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటితో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది.సికింద్రాబాద్ బోయిగూడ మెట్రో పిల్లర్ నంబర్ బీ1006 మలుపు వద్ద రైలు ప్రయాణించే సమయంలో పెద్ద ఎత్తున శబ్దం వస్తోందనీ, దీని వల్ల వినికిడి సమస్య తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు, అడ్రినలిన్, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయని పిటిషనర్ వివరించారు. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన కోర్టు విచారణను వాయిదా వేసింది.

దాసోజు ఫిర్యాదుపై 26లోగా ఉత్తర్వులు

- మంత్రి సురేఖ కేసులో హైకోర్టుకు తెలిపిన ఈసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుపై అసత్య ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై ఈసీ చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ కుమార్ చేసిన ఫిర్యాదుపై హైకోర్టు విచారణను ముగించింది. ఈ ఫిర్యాదుపై ఈ నెల 26లోగా తగిన నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం హైకోర్టుకు నివేదించింది. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేటీఆర్‌పై ఫోన్ ట్యాపింగ్ కేసుతో సంబంధం ఉందంటూ అనుచిత విమర్శలు చేశారనీ, దీనిపై ఈసీకి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోలేదని దాసోజు దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యాన్ని చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే. జస్టిస్ జె అనిల్ కుమార్లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈసీ వివరణ తర్వాత పిటిషన్‌పై హైకోర్టు విచారణను ముగించింది.

జస్టిస్ రామలింగేశ్వరరావుకు నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవల మతి చెందిన ఉమ్మడి హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ ఎ రామలింగేశ్వరరావుకు బుధవారం హైకోర్టు నివాళులర్పించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అధ్యక్షతన ఫస్ట్ కోర్టు హాల్‌లో జడ్జీలు, లాయర్లు, న్యాయాధికారులు సమావేశమై రెండు నిముషాల పాటు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. రామలింగేశ్వరరావు న్యాయవ్యవస్థకు అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు జడ్జీలు కొనియడారు.

నేడు జేఈఈ మెయిన్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో ఎన్‌ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో ప్రవేశం, ఐఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక కోసం నిర్వహించే జేఈఈ మెయిన్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గురువారం విడుదల చేయనుంది. ఈనెల నాలుగు నుంచి 12 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్ రెండో విడత రాతపరీక్షలకు 12.57 లక్షల మంది హాజరయ్యారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జేఈఈ మెయిన్ మొదటి రాతపరీక్షలను నిర్వహించారు. 12,21,624 మంది దరఖాస్తు చేయగా, 11,70,048 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 23 మంది వంద ఎన్టీఏ స్కోర్‌ను సాధించారు. వారిలో పది మంది తెలుగు విద్యార్థులే ఉండడం గమనార్హం. ఇందులో తెలంగాణ విద్యార్థులు ఏడుగురు, ఏపీ విద్యార్థులు ముగ్గురు ఉన్నారు.

కాంగ్రెస్ చేరిక కమిటీ ఏర్పాటు

- నేడు, రేపు చేరికలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏఐసీసీ ఆదేశాలమేరకు టీపీసీసీ చేరికల కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి, మహేష్ కుమార్‌గౌడ్,సీనియర్ నేత కోదండరెడ్డి సభ్యులు ఉన్నారు.భావ సారూప్యత, సిద్ధాంతం పట్ల నమ్మకం, అవగాహన ఉన్న నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని అధిష్టానం నిర్ణయించింది.గురు, శుక్రవారాల్లో గాంధీభవన్ లో వివిధ పార్టీల నుంచి చేరికలుంటాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

మోడీ విద్వేష విషంపై ప్రపంచం ఏమంటోంది?

అంతర్జాతీయ మీడియా కథనాలు



న్యూఢిల్లీ : మతాన్ని పార్టీ ప్రయోజనాలకు వాడుకోవడం, ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం ఎన్నికల కోడ్‌కు విరుద్ధం. అయితే, కొద్దిరోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిందిదే! రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన బహిరంగంగానే విద్వేష వ్యాఖ్యలు చేశారు. ముస్లింలకు వ్యతిరేకంగా మెజార్టీ హిందువులను రెచ్చగొట్టారు. ఈ వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి పలువురు తీసుకెళ్లినా వీసమంత ఫలితం లేదు. మీడియా ప్రతినిధులు ప్రశ్నించినా పెదవి విప్పడానికి ఎన్నికల సంఘం నిరాకరించింది. నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళిని అమలు చేయాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న వైఖరి ఇది! మరోవైపు రాజస్థాన్‌లో ఏం జరిగిందో... మోడీ ఏం మాట్లాడారో ప్రపంచం చెబుతోంది. అంతర్జాతీయ మీడియా ఒక్క మాటలో 'మోడీ విషం చిమ్మారు' అని ఘోషిస్తోంది. మోడీ ప్రసంగాన్ని, దానికి దారి తీసిన పరిణామాలను కథలు, కథలుగా ప్రచురిస్తోంది.

పాత విద్వేషం : అల్ జజీర

'ఎన్నికల ప్రచారంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాత ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టడానికి మొగ్గుచూపారు. ఇది ఆయన ప్రచార వ్యూహంలో వచ్చిన మార్పును సూచిస్తోంది' అని అల్ జజీర పేర్కొంది. ' భారత ఎన్నికల కోడ్ ప్రకారం పార్టీలు, రాజకీయ నాయకులు మత, కులపరమైన విభేదాలను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదు. అయితే, ఎన్నికల అధికారులు, ప్రభుత్వ నిఘా సంస్థలు ప్రధాని ప్రసంగాన్ని పట్టించుకోలేదు. ఈ సంస్థలు చాలా నిదానంగా పనిచేస్తాయన్న ఫిర్యాదులు చాలా కాలంగా ఉన్నాయి. అధికార పక్షంపై వచ్చే ఫిర్యాదుల విషయంలో మరింత నెమ్మదిగా వీటి పని ఉంటుంది.' అని కూడా ఆ సంస్థ పేర్కొంది. . దేశంలో ఉన్న ముస్లింలను బయటి వ్యక్తులుగా, చొరబాటుదారులుగా బిజెపి ప్రచారం చేస్తున్న తీరును వివరించింది. బిజెపితో పాటు దాని భాగస్వామ్య పక్షాలు చాలా కాలంగా భారతీయ ముస్లింలు ఎక్కువ మంది పిల్లలను కంటారంటూ ప్రచారం చేస్తున్నారని, భవిష్యత్తులో హిందువుల కంటే ముస్లిం జనాభా పెరిగిపోతుందని చెబుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపింది. నిజానికి భారత దేశంలో ముస్లింల సంతానోత్పత్తి రేటు ఇతరుల కన్నా వేగంగా పడిపోతున్న తీరును, ప్రభుత్వ డేటా ప్రకారమే మూడు దశాబ్దాల కాలంలో సగానికన్నా పడిపోయిన అంశాన్ని ఆ సంస్థ వివరించింది.

ఇస్లామోఫోబియాతో హింస : సిఎన్ఎన్

గత దశాబ్దకాలంలో మోడీ, బిజెపి రెచ్చగొడుతున్న ఇస్లామోఫోబియా అతి పెద్ద లౌకిక ప్రజాస్వామ్య దేశంలో ఘోరమైన మత ఘర్షణలకు దారి తీసిందని సిఎన్ఎన్ పేర్కొంది. 'హిందూ జాతీయవాద విధానాలతో దేశాన్ని మత విభజన దిశగా బిజెపి నడిపిస్తోంది. వాక్చాతుర్యంతో చాలా కాలంగా ఈ పనిని చేస్తోంది.' అని వివరించింది.

స్వాతంత్ర్య స్ఫూర్తికి భిన్నంగా : వాషింగ్టన్ పోస్టు

లౌకిక, బహుళ సాంస్కృతిక, ప్రజాస్వామిక దేశాన్ని తీర్చి దిద్దాలన్న స్వాతంత్ర్య స్ఫూర్తికి భిన్నంగా భారత దేశ గుర్తింపును హిందూ దేశంగా మార్చడానికి మోడీ పార్టీ పనిచేస్తోందని వాషింగ్టన్ పోస్టు ప్రచురించింది. స్వాతంత్ర్యం అనంతరం మొదటి, రెండవ తరం నాయకులు కూడా సెక్యులరిజాన్నే కోరుకున్నారని, బిజెపి దానికి భిన్నంగా మతతత్వాన్ని బలంగా ముందుకు తీసుకువచ్చిందని పేర్కొంది. మోడీ పాలనలో ముస్లింలపై జరుగుతున్న దాడులను వివరించింది.

ప్రపంచ వేదికలపై ఈ భాష మాట్లాడలేదు : న్యూయార్క్ టైమ్స్

ముస్లింలను ఉద్దేశించి మోడీ చేసిన వ్యాఖ్యల పట్ల న్యూయార్క్ టైమ్స్ విస్మయం ప్రకటించింది. పలు ప్రపంచస్థాయి వేదికల్లో మోడీ చేసిన ప్రసంగాలను గుర్తు చేసుకున్న ఆ పత్రిక 'ఆ వేదికలపై మోడీ ఇలా మాట్లాడలేదు, ఇటువంటి భాషను వాడలేదు. రాజస్థాన్‌లో ఆయన చేసిన ప్రసంగం ప్రపంచంలో ఆయనకు ఉన్న ఇమేజికి భిన్నమైనది' అని పేర్కొంది.

మే 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చేనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు ఇవి జరుగుతాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమవు తుందని తెలిపారు. ఈ ఫీజు చెల్లింపునకు తుది గడువు వచ్చేనెల రెండో తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సర పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతా య ని పేర్కొన్నారు. ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకూ ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. జూన్ మూడు నుంచి ఏడో తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహి స్తామని వివరించారు. అదేనెల పదో తేదీన ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలుంటాయని తెలిపారు. జూన్ 11న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పర్యావరణ విద్య పరీక్ష, అదేనెల 12న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నైతికత, మానవ విలువలు పరీక్షను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైంటేబుల్

తేదీ	మొదటి సంవత్సరం ఉదయం 9 నుంచి 12 వరకు	ద్వితీయ సంవత్సరం మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు
24.05.2024 (శుక్రవారం)	సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1	సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2
25.05.2024 (శనివారం)	ఇంగ్లీష్ పేపర్-1	ఇంగ్లీష్ పేపర్-2
27.05.2024 (సోమవారం)	మ్యాథమెటిక్స్ పేపర్-1ఎ బాటనీ పేపర్-1 పొలిటికల్ సైన్స్ పేపర్-1	మ్యాథమెటిక్స్ పేపర్-2ఎ బాటనీ పేపర్-2 పొలిటికల్ సైన్స్ పేపర్-2
28.05.2024 (మంగళవారం)	మ్యాథమెటిక్స్ పేపర్-1బి జువాలజీ పేపర్-1 హిస్టరీ పేపర్-1	మ్యాథమెటిక్స్ పేపర్-2బి జువాలజీ పేపర్-2 హిస్టరీ పేపర్-2
29.05.2024 (బుధవారం)	ఫిజిక్స్ పేపర్-1 ఎకనామిక్స్ పేపర్-1	ఫిజిక్స్ పేపర్-2 ఎకనామిక్స్ పేపర్-2
30.05.2024 (గురువారం)	కెమిస్ట్రీ పేపర్-1 కామర్స్ పేపర్-1	కెమిస్ట్రీ పేపర్-2 కామర్స్ పేపర్-2
31.05.2024 (శుక్రవారం)	పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1 బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్-1 (బైపీసీ విద్యార్థులకు మాత్రమే)	పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2 బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్-2 (బైపీసీ విద్యార్థులకు మాత్రమే)
01.06.2024 (శనివారం)	మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1 జాగ్రఫీ పేపర్-1	మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2 జాగ్రఫీ పేపర్-2

కాళేశ్వరం విచారణ షురూ..!

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



కాళేశ్వరం విచారణ మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు హైకోర్టు నియమించిన రిటైర్డ్ జస్టిస్ పినాకిని చంద్రఘోష్ బుధవారం హైదరాబాద్ చేరుకున్నారు. ఉన్నతాధికారులు ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ జనరల్ బి అనిల్‌కుమార్, ఇతర అధికారులు జస్టిస్ ఘోష్‌ను బూర్గుల రామకృష్ణారావు భవన్(బీఆర్‌ఆర్‌కే భవన్)లోని ఆయన కార్యాలయానికి తీసుకొచ్చారు. సీట్లో కూర్చొపెట్టారు. ఈ సందర్భంగా కొద్దిసేపు స్పెషల్ సెక్రెటరీ, ఈఎన్సీ జనరల్ జస్టిస్ ఘోష్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు, దానికి సంబంధించిన వివరాలు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పగుళ్లు, సీపేజీలు తదితర అంశాలపై ఘోష్‌కు వివరించారు. విజిలెన్స్‌తోపాటు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) అధ్యయనానికి సంబంధించిన నివేదికలు సైతం ఇచ్చినట్టు సమాచారం. ఇదంతా పరిశీలించిన ఘోష్, మరిన్ని వివరాలు కావాలని అడిగినట్టు తెలిసింది. గురువారం ఉదయం మరోసారి ఉన్నతాధికారులు, ప్రాజెక్టులో పనిచేసిన సిబ్బందితో ఉదయం 10 గంటలకు భేటీ కావాలని ఘోష్ నిర్ణయించారు. సమగ్ర సమీక్ష అనంతరం మధ్యాహ్నం నుంచి విచారణ చేపట్టే అవకాశం ఉందని తెలిసింది. నిజానికి జస్టిస్ ఘోష్ ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై విచారణ ప్రారంభించాల్సి ఉంది. అయితే దాదాపు నెల రోజులు ఆలస్యమైంది. జులై చివరాఖరు వరకు విచారణ సమయాన్ని పెంచే పరిస్థితి ఉన్నట్టు సమాచారం. విచారణ కమిషన్ నివేదికను జూన్ 30లోగా ఇవ్వాలని ప్రభుత్వం చెప్పిన సంగతి తెలిసిందే. ఈమేరకు రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసింది. జీవో సైతం జారీ చేసింది. ఈమేరకు గురువారం నుంచి జస్టిస్ ఘోష్ విచారణ అంకాన్ని ప్రారంభించనున్నారు. ప్రాజెక్టు విచారణలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంపుహౌజ్‌లు స్వయంగా ఆయన పరిశీలించనున్నారు. ఆయన వెంట సాగునీటి శాఖ ఇంజినీర్లు ఉంటారు. ఆయన అడిగే ప్రశ్నలు, సందేహాలను వారు నివృత్తి చేయాల్సి ఉంటుంది. నేరుగా విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ అధికారులతోనూ మాట్లాడే అధికారం జస్టిస్ ఘోష్‌కు ఉంది. అలాగే లేఖలు రాయడం ద్వారా సమాచారం తెప్పించుకోనున్నారు. అవసరమైన వారిని తన కార్యాలయానికి పిలిచి విచారణ చేసే అవకాశమూ ఉంది. విచారణ సందర్భంగా విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ విచారించిన వారందరిని జస్టిస్ ఘోష్ సైతం పిలిచే అవకాశం ఉంది. అందరి దగ్గరా స్టేట్‌మెంట్లు తీసుకోనున్నారు. అలాగే మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు, మాజీ సాగునీటి శాఖ మంత్రి టి.హరీశ్‌రావు ప్రాజెక్టుకు సంబంధించిన ఆయా అంశాలపై స్టేట్‌మెంట్ రికార్డు చేసే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ అధికారవర్గాల సమాచారం. అలాగే ఆయా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు సైతం సమయం ఇవ్వనున్నారు. ఫిర్యాదులు సైతం తీసుకోనున్నట్టు తెలిసింది. జ్యుడీషియల్ అధికారాలు కలిగిన ఘోష్ విచారణను వీలైనంత త్వరగా ముగించాలనే తలంపుతో ఉన్నట్టు తెలిసింది.

మరింత పెరగనున్న రాజకీయ వేడి

ప్రస్తుతం రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ వేడి భారీగా పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను ఎన్నికల్లో ఎజెండా చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును కాంగ్రెస్ టార్గెట్ చేస్తున్న విషయం విదితమే. కాళేశ్వరం విచారణ సరిగ్గా ఎన్నికల సమయంలో ప్రారంభం కావడంతో బీఆర్‌ఎస్ పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారైంది. ఒకవైపు కల్లకుంట్ల కవిత జైల్లో ఉండటం, జనంలో బీఆర్‌ఎస్ గ్రాఫ్ దారుణంగా పడిపోయిందనే ప్రచారం నేపథ్యంలో గులాబీ నేతలకు కంటిమీద కునుక లేకపోవడం గమనార్హం. ఆరోపణలు, విమర్శలతో అధికార పార్టీ కాంగ్రెస్‌పై బీఆర్‌ఎస్ దాడికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ, బీజేపీతో బీఆర్‌ఎస్‌కు అంతర్లీనంగా ఏదో ఉందనే ప్రచారమూ జరుగుతున్నది. కాళేశ్వరం విచారణ అంకం గురువారం నుంచి ప్రారంభం కానుండటంతో బీఆర్‌ఎస్‌కు రాజకీయంగా చిక్కులను తెచ్చిపెట్టే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

బీఆర్‌ఎస్‌కు ఒక్కసీటూ రాదు : ఎంపీ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ మోకాళ్ల యాత్ర చేసినా బీఆర్‌ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ నొక్కి చెప్పారు. బీఆర్‌ఎస్‌ను ఓఎల్‌ఎక్స్‌లో పెట్టినా కొనేవారెవ్వరూ లేరని ఎద్దేవా చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాము రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నామని కాంగ్రెస్ విమర్శలు చేస్తోందనీ, అలాంటప్పుడు ప్రతి ప్రచార సభలోనూ రూ.2 లక్షల రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్టు వేయడాన్ని ఏమనాలని ప్రశ్నించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు బీఆర్‌ఎస్ బలహీన అభ్యర్థులను పెట్టిందంటూ రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రచారాన్ని కొట్టిపడేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కూడా రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అభ్యర్థిగా చెప్పుకోలేని దయనీయ పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మజ్లిస్‌ను పెంచిపోషించిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. సీఏఏ చట్టం ముస్లింలకు వ్యతిరేకమని తప్పుడు ప్రచారాలు చేయడాన్ని ఖండించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు మతపరమైన రిజర్వేషన్లకు వత్తాసు పలికారని విమర్శించారు. రోహింగ్యాలకు పాతబస్తీలో నివాసాలను కల్పించిన మజ్లిస్ వారికి ఆధార్‌కార్డులను ఇప్పించిందని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసం రాజకీయాలు చేసే వారిని ఓడించాలని మోడీ చెబితే రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. బీసీ జాబితాలో ముస్లిం లకు రిజర్వేషన్ కల్పించాలనీ, మతం మారిన తర్వాత ఎస్సీ రిజర్వేషన్ వర్తింపజేయాలని కాంగ్రెస్ కోరటం దుర్మార్గమన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా మైనారిటీలపై ఎలాంటి వివక్ష లేకుండా పథకాలు పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. సికింద్రాబాద్‌లో కచ్చితంగా కిషన్‌రెడ్డినే గెలుస్తారని చెప్పారు.

పలు జిల్లాలకు వడగాల్పుల హెచ్చరిక

- క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఉక్కపోత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఎండతీవ్రతతో పాటు వడగాల్పుల సమస్యా తీవ్రమవుతున్నది. రానున్న నాలుగైదు రోజుల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, కొమ్రం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వడగాల్పుల వీచే ప్రమాదముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. బుధవారం నాడు నల్లగొండ జిల్లా వేములపల్లిలో అత్యధికంగా 44.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.

గురుకులాల ప్రభంజనం

- ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులు
- కార్పొరేట్ కాలేజీల కంటే మెరుగైన ఫలితాలు
- ప్రభుత్వరంగ కాలేజీల్లో 74.11 శాతం ఉత్తీర్ణత
- ప్రయివేటు కళాశాలల్లో 65.24 శాతం పాస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ వార్షిక ఫలితాల్లో గురుకుల విద్యాలయాల సొసైటీలు సత్తాచాటాయి. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల కంటే మెరుగైన ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించాయి. తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు (టీఎస్‌ఆర్జేసీ) అన్నింటి కంటే ఉత్తమ ఫలితాలు సాధించి అగ్రస్థానంలో నిలిచాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 92.53 శాతం ఉత్తీర్ణతను టీఎస్‌ఆర్జేసీ కాలేజీలు నమోదు చేశాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మైనార్టీ గురుకులాలు 83.65 శాతం, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు 83.23 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. బీసీ గురుకుల విద్యాలయాలు 82.87 శాతం, గిరిజన గురుకులాలు 81.52 శాతం ఉత్తీర్ణత సాధించాయి. కేజీబీవీలు 77.42 శాతం, కేంద్ర ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 76.62 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 49.13 శాతం, ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో 46 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గురుకులాలు కలిపి ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీలు 74.11 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో 65.24 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

యాజమాన్యాల వారీగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత వివరాలు

యాజమాన్యం	హాజరు	ఉత్తీర్ణత	శాతం
ప్రభుత్వ	77,022	37,842	49.13
ఎయిడెడ్	7,043	3,209	45.56
ప్రయివేటు	3,44,724	2,24,911	65.24
ఎస్సీ గురుకులాలు	14,802	12,320	83.23
గిరిజన గురుకులాలు	7,810	6,367	81.52
బీసీ గురుకులాలు	8,541	7,078	82.87
మైనార్టీ గురుకులాలు	8,436	7,057	83.65
టీఎస్‌ఆర్జేసీ	2,544	2,354	92.53
మోడల్ స్కూల్స్	19,827	12,377	62.42
కేజీబీవీ	11,281	8,734	77.42
కేంద్ర ప్రభుత్వ కాలేజీలు	154	118	76.62

నేడు అమిత్‌షా..30న ప్రధాని రాక

- 3,4 తేదీల్లోనూ రాష్ట్రంలో మోడీ పర్యటనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణపై బీజేపీ మరింత ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో బీజేపీ ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గురువారం ఇక్కడికి రానున్నారు. మెదక్ పార్లమెంట్ స్థానంలోని సిద్దిపేటలో నిర్వహించే విశాల జనసభలో ఆయన పాల్గొంటారు. ఈ నెల 30, మే 3, 4 తేదీల్లో ప్రధాని మోడీ సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. 30న బీజేపీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా మోడీ ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సుల్తాన్‌పూర్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్న విశాల జనసభలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. అదేరోజు సాయంత్రం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ ఉద్యోగులతో ఆయన భేటీఅయ్యే అవకాశముంది. ఈ పర్యటన అనంతరం మే నెల 3, 4తేదీల్లో కూడా మోడీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. 3న వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఒక సభ, భువనగిరి, నల్లగొండ ఎంపీ సెగ్మెంట్లను కలుపుతూ నిర్వహించబోయే మరో సభలో ఆయన పాల్గొంటారు. నాలుగో తేదీన మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని నారాయణపేటలో, చేవెళ్ల ఎంపీ నియోజకవర్గంలోని వికారాబాద్ సభలో మోడీ పాల్గొని ప్రసంగిస్తారు. కాగా, ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు పలుమార్లు ప్రధాని తెలంగాణలో పర్యటించిన విషయం తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత ఆయన తెలంగాణలో పర్యటించడం ఇదే తొలిసారి. గురువారం కరీంనగర్‌లో బండిసంజయ్, నాగర్‌కర్నూల్‌లో భరత్ ప్రసాద్ నామినేషన్ల కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేందర్ పటేల్ పాల్గొననున్నారు.

ఇంటర్‌లోనూ 'ఆన్‌లైన్' ప్రవేశాలు!

- కార్పొరేట్ కాలేజీల ముందస్తు ప్రవేశాలకు చెక్
- టెన్త్ విద్యార్థులకు గ్రేడ్‌లతో ఇబ్బందులు :విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ తరహాలో ఇంటర్‌లోనూ ఆన్‌లైన్ ప్రవేశాల ప్రక్రియను చేపడతామని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పారు. బుధవారం ఇంటర్ ఫలితాల విడుదల సందర్భంగా ఆయన తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ ఇంటర్ ఆన్‌లైన్ ప్రవేశాలు చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని అన్నారు. అయితే పదో తరగతి విద్యార్థులకు మార్కులకు బదులుగా గ్రేడ్ పాయింట్ యావరేజ్ (జీపీఏ) వస్తుందనీ, దాని ఆధారంగా సీట్లు కేటాయించడం అంత సులువు కాదని చెప్పారు. ఎక్కువ మంది విద్యార్థులు ఒకే గ్రేడ్ తెచ్చుకుంటారని వివరించారు. దాన్ని ఎలా అధిగమించాలన్న దానిపై సమాలోచన చేస్తున్నామని అన్నారు. ఆన్‌లైన్ ప్రవేశాలు చేపడితే ప్రయివేటు, కార్పొరేట్ కాలేజీలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టే అవకాశముండబోదని చెప్పారు. ఆన్‌లైన్ ప్రవేశాలను కార్పొరేట్ కాలేజీలే అడ్డుకుంటున్నాయన్న ప్రశ్నకు అలాంటి సమస్య ఏమీ లేదని ఆయన సమాధానమిచ్చారు. ఆ కాలేజీలు అడ్డుకుంటే తాము ప్రయత్నం ఎందుకు మొదలు పెడతామని అన్నారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

కార్పొరేట్ కాలేజీలపై జరిమానా

వేసవి సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహించిన కార్పొరేట్ కాలేజీల్లో తనిఖీలు చేసి జరిమానా విధించామని బుర్రా వెంకటేశం అన్నారు. అయితే ఇంటర్ బోర్డు చట్టంలో ఆ కాలేజీలపై జరిమానా విధించడం, అవసరమైతే గుర్తింపు రద్దు చేయడం వరకే తమకు అధికారం ఉందన్నారు. అందుకే చట్టంలో మార్పులు తెస్తామని చెప్పారు. నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తీసుకునేలా, యాజమాన్యాలను అరెస్టు చేసేలా చట్టంలో మార్పులు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు.